సంపుటి 1, సంచిక 18

న్యూ ఇండియా సమాచార్

మార్చి 16-31, 2021

ఉచిత పంపిణీ కోసం

ప్రపంచ క్రీడా ప్రాంగణంలో మన బొమ్మలు

ప్రపంచ బొమ్మల మార్కెట్లో తమ ధీటైన సత్తా చాటుకోగలిగే అపారమైన సామర్థ్యం మన బొమ్మల పరిశ్రమకు ఉంది. మన దేశంలో వివిధ ప్రాంతాలలో వైవిధ్యంతో కూడిన ఎన్నో బొమ్మలు తయారవుతున్నాయి. ప్రభుత్వం చేపడుతోన్న అనేక కార్యక్రమాల వల్ల బొమ్మల తయారీలో భారత్ అతిపెద్ద దేశంగా నిలవబోతుంది.

స్వావలంబన భారత్‌కు విజ్ఞాన శాస్త్రం, నూతనావిష్కరణలు ఎంతో కీలకం

ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ 'మన్ కీ బాత్'లో ఆత్మనిర్భర్ భారత్‌ను మరింత ముందుకు తీసుకెళ్లడంపై దృష్టి సారించారు. నూతనావిష్కరణలను, నీటి సంరక్షణను చేపట్టాలని ప్రజలకు మోడీ పిలుపునిచ్చారు. మోడీ 'మన్ కీ బాత్' ప్రసంగంలో ముఖ్యాంశాలు:

నీరు అమృతం : మాఘ మాసం నదులు, చెరువులు, ఇతర నీటి వనరులతో ముడిపడి ఉన్న నెల. భారత్‌లో ఏదో ఒక మూలలో నీటి సంబంధిత పర్వదినం లేని రోజు అంటూ ఉండదు. మనకు నీరే జీవితం, నీరే విశ్వాసం, నీరే ప్రగతి ధార కూడా. ఈ ఏడాది హరిద్వార్‌లో కుంభ మేళ జరుగుతుంది. మన చుట్టూ ఉన్న నీటి వనరులను కాపాడుకునేందుకు, శుభ్రపరిచేందుకు 100 రోజుల ప్రచార కార్యక్రమాన్ని మేము వెంటనే ప్రారంభించగలమా? అని ఆలోచించాం. ఈ ఆలోచనతోనే జల శక్తి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో 'వాన నీటిని వడిసి పట్టుకుందాం' అనే పేరుతో జల శక్తి అభియాన్‌ను చేపడుతున్నాం.

సంత్ రవిదాస్ జయంతి: మాఘ పూర్ణిమ రోజున సంత్ రవిదాస్ జయంతి. ఇప్పటికీ రవిదాస్ బోధించిన సిద్ధాంతాలు, విజ్ఞానం మనకి మార్గనిర్దేశం చేస్తున్నాయి.

సి.వి రామన్‌ను స్మరించుకోవడం: జాతీయ విజ్ఞాన శాస్త్ర దినోత్సవాన్ని(ఫిబ్రవరి 28ని) 'రామన్ ఎఫెక్ట్' కనుగొన్న, భౌతిక శాస్త్రంలో అపారమైన సేవలందించిన శాస్త్రవేత్త డాక్టర్ సి.వి రామన్‌కు అంకితం చేస్తున్నాం. దీని ద్వారా ప్రపంచంలో ఉన్న ఇతర శాస్త్రవేత్తల గురించి తెలుసుకున్న మాదిరిగా, భారతీయ శాస్త్రవేత్తల గురించి కూడా మనం తెలుసుకోవాల్సి ఉంది.

వినూత్న ఆవిష్కరణలు: 'ఆత్మనిర్భర్ భారత్'కు విజ్ఞాన శాస్త్రం ఎన్నో సహాయ సహకారాలను అందిస్తోంది. 'ప్రయోగశాల నుంచి క్షేత్రస్థాయికి(ల్యాబ్ టూ ల్యాండ్)' అనే దిశగా మనం పయనించాల్సి ఉంది. వరి, గోధుమలలో విటమిన్–డీ పుష్కలంగా ఉండేలా హైదరాబాద్‌కు చెందిన చింతాల వెంకట రెడ్డి వినూత్న ఆవిష్కరణను రూపొందించారు. దీనికి జెనీవాలోని ప్రపంచ మేధోసంపత్తి హక్కుల సంస్థ నుంచి పేటెంట్ హక్కులను కూడా చింతాల వెంకట రెడ్డి ఈ నెలలోనే పొందారు. అదేవిధంగా గుజరాత్‌లోని పఠాన్ జిల్లాకు చెందిన కామ్‌రాజ్ భాయ్ చౌదరి కూడా మునగకాయకు చెందిన నాణ్యమైన విత్తనాలను అభివృద్ధి చేశారు.

స్వావలంబన భారత్ : స్వావలంబన భారత్ అనేది జాతి స్ఫూర్తి. మేడిన్ ఇండియా యుద్ధ విమానం తేజస్‌ను, మేడిన్ ఇండియా యుద్ధ ట్యాంకులను, మేడిన్ ఇండియా క్షిపణులను, అభివృద్ధి చెందిన, ధనిక దేశాల మెట్రో రైళ్లలో మేడిన్ ఇండియా బోగీలను చూసినప్పుడు, మేడిన్ ఇండియా కరోనా వ్యాక్సిన్లు డజనుకు పైగా ఇతర దేశాలకు చేరుకున్నప్పుడు మనం గర్వంతో తలెత్తుతున్నాం. ఇదే హోదాని మనం చేనేత రంగానికి, చేతికళల ఉత్పత్తులకు, ఎలక్ట్రానిక్ ఉపకరణాలకు, మొబైళ్లకు, ఇతర రంగాలకు విస్తరించాల్సి ఉంది. స్వావలంబన భారత్ అనే మంత్రం ఇప్పుడు దేశంలోని గ్రామీణ ప్రాంతాలకు కూడా చేరుకుంటోంది.

పరీక్షా యోధులు : కరోనా వైరస్ సమయంలో, నేను కొంత సమయాన్ని తీసుకుని పరీక్షా యోధుల పుస్తకంలో(ఎగ్జామ్ వారియర్ బుక్‌లో) మరికొన్ని కొత్త అంశాలను జోడించాను. నరేంద్ర మోడీ యాప్‌లో కూడా ఈ కొత్త చిట్కాలను అందజేస్తున్నాం. ఇవి మీలో ఉన్న పరీక్షా యోధుని మరింత ప్రజ్వలింప జేసేందుకు సాయం చేస్తాయి.

కరోనా వైరస్ విషయంలో అలసత్వం వీడాలి : ఆర్థిక సంవత్సరానికి మార్చి నెల చివరిది. మన దేశంలో వాణిజ్య వ్యాపార కార్యాల అభివృద్ధి అవడంతో ఆర్థిక అభివృద్ధి కూడా పెరుగుతోంది. కరోనా వైరస్ విషయంలో అసలు అలసత్వం ఉండకూడదు.

క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయడం ద్వారా మన్ కీ బాత్‌ను వినొచ్చు.

సంపాదకుడు
జైదీప్ భట్నాగర్,
ప్రిన్సిపల్ డైరెక్టర్ జనరల్, పిఐబి,
న్యూఢిల్లీ

కన్సల్టింగ్ ఎడిటర్లు
వినోద్ కుమార్
సంతోష్ కుమార్

డిజైనర్
రవీంద్ర కుమార్ శర్మ

ప్రచురణ, ముద్రణ
సత్యేంద్ర ప్రకాష్, ప్రిన్సిపల్ డైరెక్టర్ జనరల్, బిఓసి
బ్యూరో ఆఫ్ ఔట్ రీచ్ &
కమ్యూనికేషన్ తరఫున

ముద్రణ ప్రదేశం
ఇన్ఫినిటీ అడ్వర్టైజింగ్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్,
ఎఫ్‌బీడీ–వన్ కార్పొరేట్ పార్క్, 10వ ఫ్లోర్,
న్యూఢిల్లీ–ఫరిదాబాద్ బోర్డర్, ఎన్‌హెచ్–1,
ఫరిదాబాద్–121003.

ప్రచురించిన వారు
బ్యూరో ఆఫ్ ఔట్ రీచ్ &
కమ్యూనికేషన్, రెండో అంతస్తు,
సూచనా భవన్, న్యూఢిల్లీ –110003

NEW INDIA SAMACHAR

ఆర్ఎన్ఐ దరఖాస్తు నంబర్ :
DELTEL/2020/78829
response-nis@pib.gov.in

న్యూ ఇండియా
సమాచార్

సంపుటి 1, సంచిక 18 మార్చి 16–31, 2021

లోపలి పేజీల్లో

1	సంపాదకీయం	Pg. 02
2	మెయిల్ బాక్స్	Pg. 03
3	సంక్షిప్త వార్తలు	Pg. 04-05
4	వ్యక్తిత్వం	Pg. 06
5	అంతర్జాతీయ సంతోష దినోత్సవం	Pg. 07
6	ఓటీటీ, సోషల్ మీడియా మార్గదర్శకాలు	Pg. 08-09
7	పతాక శీర్షిక	Pg. 10-25
8	నీతి ఆయోగ్	Pg. 26
9	మంత్రివర్గ మండలి నిర్ణయాలు	Pg. 27
10	పీఎంజీకేవైకి ఏడాది	Pg. 28-29
11	బడ్జెట్ అమలు	Pg. 30-31
12	అంతర్జాతీయ అటవీ, నీటి దినోత్సవం	Pg. 32-33
13	విద్య	Pg. 34-35
14	సార్వత్రిక టీకా కార్యక్రమం	Pg. 36-37
15	కరోనాపై యుద్ధం	Pg.38
16	ఐఐటీ ఖరగ్‌పూర్, విశ్వ-భారతిలో పీఎం	Pg. 39
17	సానుకూల దృక్పథం	Pg. 40

సంపాదకీయం

సాదర నమస్కారం,

బొమ్మలు పిల్లలకి అపరిమితమైన ఆనందాన్ని, ఉత్సాహాన్ని అందిస్తాయి. అంతేకాక వారి మనస్సులలో చెరగని ముద్ర వేస్తాయి. బొమ్మలతో పిల్లలు నిక్షిప్తం చేసుకునే జ్ఞాపకాలు వారికి జీవితమంతా ప్రేరణగా నిలుస్తాయి. భారత్ స్థానిక బొమ్మలకు ఎంతో ప్రసిద్ధి గాంచింది. కానీ భారతీయ మార్కెట్లోకి వచ్చిన విదేశీ బొమ్మలు ఈ పేరును చెదరగొట్టాయి. ప్రపంచంలో భారత్ అతిపెద్ద బొమ్మల వినియోగదారిగా ఉన్నప్పటికీ, అంతర్జాతీయ బొమ్మల మార్కెట్లో మన దేశ వాటా మాత్రం కేవలం 0.5 శాతానికే పరిమితమైంది. ఇలాంటి ఈ సమయంలో, కేంద్ర ప్రభుత్వం బొమ్మల పరిశ్రమకు మళ్లీ జీవం పోసేందుకు పలు రకాల చర్యలు చేపడుతోంది.

బొమ్మల సాయంతో, భారతీయ సంస్కృతిని, నాగరికతను పిల్లలకు పరిచయం చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. అదేవిధంగా బొమ్మల పరిశ్రమలో విశ్వాసాన్ని నెలకొల్పి, రసాయన రహిత బొమ్మలను పిల్లలకు అందించాలని కృషి చేస్తోంది. ఈ నిర్ణయాలు కేవలం భారతీయ ఆర్థిక వ్యవస్థకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించడమే కాకుండా, హానికరమైన బొమ్మల నుంచి పిల్లల్ని కాపాడనున్నాయి. బొమ్మల పరిశ్రమను స్వావలంబన దిశగా మార్చే ప్రభుత్వ కార్యాచరణ ప్రణాళికను ఆధారంగా చేసుకుని న్యూ ఇండియా సమాచార్ ప్రస్తుత సంచికలో పతాక శీర్షికగా అందిస్తున్నాం.

బొమ్మల పరిశ్రమతో పాటు, ఈ సంచికలో కరోనా తర్వాత పాఠశాలలకు వెళ్లే పిల్లలపై కూడా ప్రత్యేక నివేదికను అందజేస్తున్నాం. కోట్ల మంది ముఖాలపై చిరునవ్వులు వికసించేలా ప్రభుత్వం తీసుకుంటోన్న పలు అభివృద్ధి పథకాలను కూడా ఈ సంచికలో వివరించాం. 'ఆత్మనిర్భర్ భారత్' జాతి స్ఫూర్తిగా మారేందుకు ఇది ఒక నాంది అని చాటిచెబుతున్నాం.

మీ అమూల్యమైన అభిప్రాయాలను, సూచనలను ఇంతే ఆప్యాయత, ఇదే నమ్మకంతో మాకు నిరంతరం తెలియజేస్తూ ఉండండి..

అడ్రస్ : బ్యూరో ఆఫ్ ఔట్ రీచ్ అండ్ కమ్యూనికేషన్,
సెకండ్ ఫ్లోర్, సూచనా భవన్, న్యూఢిల్లీ – 110003
e-mail : response-nis@pib.gov.in

(జైదీప్ భట్నాగర్)

మెయిల్ బాక్స్

న్యూ ఇండియా సమాచార్ లాంటి ఉపయుక్తమైన పత్రికను ప్రచురిస్తున్నందుకు అభినందనలు. ఫిబ్రవరి నెలకు చెందిన ఆన్‌లైన్ సంచికను చదివి ఎంతగానో ఆనందించాను. ఖచ్చితమైన సమాచారాన్ని, చాలా సరళ భాషలో అందిస్తున్నారు. ఈ పత్రిక పాత సంచికలు నేను ఎక్కడ పొందగలనో తెలియజేయగలరు. ఈ పత్రిక ఆంగ్ల, హిందీ భాషలకు సంబంధించిన సంచికలను నా మెయిల్ ఐడీకి క్రమం తప్పకుండా పంపగలరని మనవి.

జాగృతి పాండే
ఎంకామ్, ఎల్ఎల్‌బీ, ఏసీఎస్
లక్నో
csjagritipandey@gmail.com

ఈ పత్రికలో సమాచారం అందించడానికి మీరు చేసిన కృషిని చూసి నాకు చాలా సంతోషం వేసింది. ఫోటోగ్రాఫ్‌లతో ఆకట్టుకునే విధానం, క్రమబద్ధంగా ఉన్న అక్షరాల కూర్పు, ఫోటోలు వంటివి ఈ పత్రిక చివరి పేజీ వరకు చదివేలా ప్రతి ఒక్క పాఠకుడికి ఆసక్తిని కలిగిస్తాయి.
ధన్యవాదాలు

రుతురాజ్ మోహంతి
కంప్యూటర్ సైన్స్, ఇంజనీరింగ్ విభాగం
ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఢిల్లీ
ruturaj.mohanty.mcs18@cse.iitd.ac.in;

నూతన భారతావనిని నిర్మించేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకుంటోన్న కార్యక్రమాలకు నిలువటద్దంలా ఈ పత్రిక ఉంది. ఈ అద్భుతమైన పత్రికను తీసుకొస్తోన్నందుకు ముందు మీరందరూ నా శుభాకాంక్షలను స్వీకరించాలి. ఫిబ్రవరి 16–28, 2021కు సంబంధించిన ఆన్‌లైన్ సంచికను నేను చదివాను. అచ్చువేసిన ఈ పత్రిక వార్షిక చందాను నేను తీసుకోవాలని అనుకుంటున్నాను. మీరు తీసుకునే ప్రతి ఒక్క నిర్ణయానికి నా అభినందనలు. కృతజ్ఞతలు

అభయ్ కాంత్ ఝా
ఈమెయిల్ ఐడీ : avypur@gmail.com

న్యూ ఇండియా సమాచార్ వంటి వాటి ద్వారా వార్త విశేషాలను, విధానాలను మాకు ఎప్పటికప్పుడు అందజేస్తున్నందుకు కృతజ్ఞతలు. మీ ప్రయాణంలో నన్ను భాగం చేసినందుకు కృతజ్ఞతలు. ఆదర్శప్రాయమైన అంకితభావంతో, సహనంతో గత కొన్నేళ్ల నుంచి ప్రధాన మంత్రి, ఆయన మంత్రి మండలిలోని సభ్యులు అద్భుతమైన పనిని నిర్వహిస్తున్నారు. ప్రభుత్వం తీసుకున్న ఆర్టికల్–370, పెద్ద నోట్ల రద్దు, జీఎస్టీ వంటి చర్యలు వారి అంకితభావాన్ని ప్రతిబింబిస్తున్నాయి.

కృతజ్ఞతలు
సత్య ప్రకాశ్ పట్నాయక్
పంచగోచియా, మరాదా
మయూర్భంజ్
pattnayaksp80@gmail.com

డిజిటల్ క్యాలెండర్

కేంద్ర ప్రభుత్వానికి చెందిన పలు పథకాలు, కార్యక్రమాలు, ప్రచురణలకు సంబంధించిన సమాచారంతో డిజిటల్ క్యాలెండర్ను, డైరీని అందిస్తున్నాం. అలాగే ఈ క్యాలెండర్లోనే అధికారిక సెలవులు, పలు ముఖ్యమైన తేదీలు ఉన్నాయి.

గూగుల్ ప్లే స్టోర్, ఐఓఎస్ నుంచి డిజిటల్ క్యాలెండర్‌ను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

Google Play Store link
https://play.google.com/store/apps/details?id=in.gov.calendar

iOS link
https://apps.apple.com/in/app/goi-calendar/id1546365594

https://goicalendar.gov.in/

భారత్‌లో ప్రపంచంలోనే అతిపెద్ద క్రికెట్ మైదానం



రాష్ట్రపతి రామ నాథ్ కోవింద్ ప్రపంచంలోనే అతిపెద్ద క్రికెట్ మైదానాన్ని, గుజరాతులోని అహ్మదాబాదులో ఫిబ్రవరి 24,2021న ప్రారంభించారు. హరిత భవంతుల ధ్రువీకరణలో గోల్డ్ రేటింగ్‌ను పొందిన ఈ మైదానం, పర్యావరణహితమైన అభివృద్ధికి ఒక ఉదాహరణగా నిలుస్తోంది. అంతక్రితం మోటేరా మైదానంగా పిలిచే ఈ మైదానానికి నరేంద్ర మోడీ క్రికెట్ స్టేడియంగా నామకరణం చేశారు. 1.32 లక్షల మంది ప్రేక్షకులు హాయిగా కూర్చుని ఈ మైదానంలో మ్యాచ్ చూడొచ్చు. అత్యంత అధునాతన సౌకర్యాలతో ఈ మైదానాన్ని అభివృద్ధి చేశారు. 63 ఎకరాల్లో ఎలాంటి స్తంభాల సహాయం లేకుండా రూ.800 కోట్ల ఖర్చుతో ఈ మైదానం నిర్మించారు. ఈ మైదానంలో ఎల్ఈడీ లైట్లను కూడా అమర్చారు. ఈ లైట్లు కేవలం పిచ్‌పై క్రీడాకారులు కనిపించేలానే కాక, 40 శాతం నుంచి 50 శాతం వరకు విద్యుత్తును ఆదా చేస్తాయి. సర్దార్ వల్లాభాయ్ పటేల్ క్రీడా కాంప్లెక్స్‌లో భాగంగా ప్రపంచంలో అతిపెద్ద ఈ క్రికెట్ మైదానం ఉంది. సర్దార్ పటేల్ క్రీడా కాంప్లెక్స్‌లో భాగంగా కనీసం 20 మైదానాలను అభివృద్ధి చేస్తున్నారు. అంతర్జాతీయ స్థాయిలో దేశానికి గుర్తింపు తెచ్చిన క్రీడాకారుల పేర్లను ఈ మైదానాలకు పెడుతున్నారు. ఈ 233 ఎకరాల ప్రతిష్ఠాత్మక క్రీడా ఎంక్లేవ్, దేశంలోనే అతిపెద్ద క్రీడా ఎంక్లేవ్‌గా నిలవనుంది.

యోగ దినోత్సవం కోసం శిక్షణా కార్యక్రమం

2015 నుంచి ప్రపంచవ్యాప్తంగా ప్రతేడాది జూన్ 21న అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని జరుపుకుంటున్నాం. భారతదేశంలో, ఇతర దేశాల్లో యోగ సాధనను ప్రతి ఒక్కరూ అందిపుచ్చుకునేలా, క్రమం తప్పకుండా సాధన చేసేలా ఆయుష్ మంత్రిత్వ శాఖ పలు రకాల కార్యక్రమాలను చేపడుతోంది. వాటిల్లో ఒకటి, సామాన్య యోగ విధాన క్రమం (సివైపి). శారీరక, మానసిక, ఆధ్యాత్మిక ఆరోగ్యాన్ని మెరుగుపర్చుకునేందుకు, యోగ నిపుణులు ఈ విధాన క్రమాన్ని తయారు చేశారు. యోగ సాధనను మరింత విస్తరించి, ప్రోత్సహించేందుకు సీవైపీ సమావేశాలను ఆన్ లైన్ ద్వారా ఆంగ్ల, హిందీ భాషలలో కూడా ఆయుష్ మంత్రిత్వ శాఖ చేపడుతోంది. ఫిబ్రవరి 2021 నుంచి ప్రారంభమైన ఈ కార్యక్రమాలు, ప్రతి నెలా ఒకటో తారీఖు ఉదయం 7 గంటలకు నిర్వహిస్తారు. జూన్ 2021 వరకు ఈ ఆన్‌లైన్ సమావేశాలు కొనసాగుతాయి.

సరళీకృతమయిన జియో స్పేషియల్ డేటా మార్గదర్శకాలు

జియో స్పేషియల్ డేటా మార్గదర్శకాలను కేంద్ర ప్రభుత్వం సరళీకృతం చేసింది. భూ ఉపరితలంపై ఉన్న వస్తువులను, లక్షణాలను సూచిస్తూ వివరించే డేటాకు ఈ మార్గదర్శకాలు ఉపయోగపడి, భారతీయ సంస్థలకు మరింత ప్రోత్సాహం ఇవ్వనున్నాయి. జియో స్పేషియల్ డేటా పై ఇక ఎట్టి నియంత్రణా వుండబోదు. మ్యాప్‌లు లాంటి జియో స్పేషియల్ డేటా సేవలకు, డేటా ఉత్పత్తికి, కొనుగోళ్లకు ముందస్తుగా ఎలాంటి లైసెన్సులు, భద్రతాపరమైన ఆమోదాలు పొందాల్సినవసరం ఉండదు. ఈ కొత్త మార్గదర్శకాల ద్వారా భారతీయ అంతరిక్ష పరిశోధన సంస్థ లాంటి దేశీయ సంస్థలు ప్రభుత్వ నిధులను ఉపయోగించి తేలికగా జియో స్పేషియల్ డేటా పొందవచ్చు. కానీ ఎన్‌ఫోర్స్‌మెంట్ సంస్థలు సేకరించిన భౌగోళిక సమాచారాన్ని మాత్రం ఇవి పొందలేవు. ఎలాంటి ఆంక్షలు లేకుండా ఈ డేటాను శాస్త్రీయ పరిశోధనలకు, ఆర్థిక, అభివృద్ధి అవసరాలకు వాడొచ్చు. ఈ నిర్ణయం మన దేశాన్నిలక్ష కోట్ల రూ. జియో స్పేషియల్ డేటా ఆర్థిక వ్యవస్థగా నిలిపేందుకు ఉపయోగపడుతుంది.

పునరుద్ధరణ బాటలో భారత ఆర్థిక వ్యవస్థ : పుంజుకుంటోన్న జీడీపీ

Interview | Cover Story

"We are cautiously optimistic with our long-term approach"

From *Jaan Hai to Jahan Hai to Jaan Bhi Aur Jahan Bhi*, India has come a long way from not only saving lives but also bringing the economy on track. The country with 137 Crore population is not only faring better in terms of dealing with COVID-19 pandemic onslaught but also its impact on the economy. The upturn in the economy is visible by various indicators which has been made possible due to proper planning, better execution and a decisive leadership. In an exclusive conversation,Chief Economic Advisor Dr K V Subramanian spoke to Consulting Editors of New India Samachar Vinod Kumar and Santosh Kumar on various issues including future roadmap of the economy. Excerpts:

Q India's preparation to check COVID-19 pandemic not only saved lives but also gave a new impetus to the economy. How did the Government's plan work effectively, which is taking the country towards a new hope?

A When cases of COVID-19 started increasing in other countries around March, we studied the pattern of Spanish Flu pandemic that struck around 102 years ago. The one thing that came out of it that countries where lockdown was properly implemented with lesser mortality rate, the economic recovery was much better. The inference came out from this that we have to chalk out a long term strategy. The Government's priority was to save lives first and then to take care of the GDP. The Prime Minister said it correctly, *'Jaan Hai to Jahan Hai'*. After people followed his words and the nation was recovering fast, the slogan of *'Jaan*

New India Samachar | 27

2020–21 మూడో త్రైమాసికంలో భారత ఆర్థిక వ్యవస్థ 0.4 శాతానికి పెరిగింది. కరోనావైరస్ మహమ్మారితో, దేశవ్యాప్తంగా లాక్‌డౌన్‌లు విధించడంతో తొలి త్రైమాసికంలో దేశ ఆర్థిక వృద్ధి రేటు 23.9 శాతానికి పడిపోయిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత రెండవ అంటే జూలై–సెప్టెంబర్ త్రైమాసికంలో కూడా జీడీపీ రేటు 7.5 శాతం క్షీణతను నమోదుచేసింది. వరుసగా రెండు త్రైమాసికాల్లో స్థూల దేశీయోత్పత్తి(జీడీపీ) పడిపోవడం సంక్షోభంగా పరిగణించారు. కానీ తాజాగా ప్రధాన ఆర్థిక కార్యదర్శి కే.వి సుబ్రమణియన్ న్యూ ఇండియా సమాచార్(డిసెంబర్ 16–31 సంచిక)కి ఇచ్చిన ఇంటర్వ్యూలో మూడో త్రైమాసికం నుంచి మన ఆర్థిక వ్యవస్థ కోలుకుని, పాజిటివ్‌గా నమోదవుతుందని చెప్పారు. సుబ్రమణియన్ చెప్పిన విధంగానే మూడో త్రైమాసిక డేటాలో జీడీపీ 0.4 శాతం వృద్ధి సాధించింది. వ్యవసాయంలో 3.9 శాతం పెరుగుదలను, తయారీలో 1.6 శాతం, నిర్మాణ రంగంలో 6.2 శాతం వృద్ధిని సాధించినట్టు డేటా పేర్కొంది.

ఈఎస్ఐసీ లబ్ధిదారులకు ఇప్పుడు సమీపంలోనే వైద్య సేవలు

ఈఎస్ఐసీ లబ్ధిదారులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోంది. లబ్ధిదారులకు 10 కి.మీల పరిధిలో ఈఎస్ఐసీ ఆసుపత్రి లేదా చికిత్సాలయం లేకుంటే సమీపంలోని ఈఎస్ఐసీ పానెల్ లో వున్న ఆసుపత్రిలో వైద్య సేవలు పొందేలా అవకాశం కల్పిస్తోంది. ఈఎస్ఐసీ లబ్ధిదారులు పెరుగుతున్న నేపథ్యంలో, ప్రభుత్వం ఈ వెసులుబాటును తీసుకొచ్చింది. అదేవిధంగా కొత్త ప్రాంతాలకు కూడా ఈఎస్ఐసీ పథకాన్ని విస్తరిస్తోంది. ఈ వైద్య సేవలు పొందేందుకు లబ్ధిదారులు ఈఎస్ఐసీ చికిత్సాలయం నుంచి ఎలాంటి రిఫరల్‌ను పొందాల్సినవసరం లేదు. దగ్గర్లోని ఈఎస్ఐసీ పానల్ ఆసుపత్రుల్లో వైద్యం పొందేందుకు ప్రభుత్వం జారీ చేసిన గుర్తింపు కార్డుతో పాటు ఈఎస్ఐ ఈ–పెహ్‌చాన్ కార్డు, హెల్త్ పాస్‌బుక్‌ను తీసుకెళ్లాల్సి ఉంటుంది. నగదురహిత వైద్య కన్సల్టేషన్‌తో నేరుగా ఓపీడీ సేవలను పొందవచ్చు.



వన్య ప్రాణుల రక్షణ కారిడార్‌తో దేశంలోనే తొలి జాతీయ రహదారి

ఎత్తయిన వన్య ప్రాణుల రక్షణ కారిడార్‌తో దేశంలోనే తొలి జాతీయ రహదారిని అందుబాటులోకి తెస్తున్నారు. ఢిల్లీ–సహారన్‌పూర్–డెహ్రాడూన్ ఆర్థిక కారిడార్‌ను నిర్మిస్తున్నారు. వన్యప్రాణుల రక్షణ కోసం 12 కి.మీ పొడవైన ఎత్తయిన కారిడార్ కలిగి ఉన్న మొదటి జాతీయ రహదారి ఇదే కావడం విశేషం. రూ.13,000 కోట్ల ఈ జాతీయ రహదారి ప్రాజెక్టు ఢిల్లీ–డెహ్రాడూన్‌కు మధ్య ప్రయాణ దూరాన్ని 235 కి.మీల నుంచి 210 కి.మీలకు తగ్గిస్తుంది. అదేవిధంగా ప్రయాణ వ్యవధిని కూడా 6.5 గంటల నుంచి 2.5 గంటలకు కుదిస్తుంది. గంటకు 100 కి.మీ కనీస వేగంతో ప్రయాణించేలా ఈ కారిడార్‌ను అభివృద్ధి చేశారు. ప్రజల కోసం ప్రతి 25 నుంచి 30 కి.మీల దూరంలో దారి పక్కన పలు సౌకర్యాలను అందుబాటులో ఉంచుతున్నారు. ఈ జాతీయ రహదారి మొత్తం పొడవును నాలుగు సెక్షన్లుగా విభజించారు. బాఘ్‌పత్, సహారన్‌పూర్ వంటి పలు నగరాలను కలుపుతూ ఈ జాతీయ రహదారి వెళ్తోంది. ఈ జాతీయ రహదారి సెక్షన్ 4 అటవీ మార్గం గుండా ఉంది. దీని కోసమే ఎత్తయిన వన్య ప్రాణ కారిడార్‌ను నిర్మిస్తున్నారు. మార్చి 2021 కి ఈ ప్రాజెక్టు పూర్తవుతుంది. ■

నాదస్వర విద్వాంసుడు

ఉస్తాద్ బిస్మిల్లా ఖాన్

ఉస్తాద్ బిస్మిల్లా ఖాన్ నాదస్వరం వాయిస్తే చాలు, అక్కడున్న ప్రేక్షకులంతా మంత్రముగ్ధులయ్యేవారు. ఈ వాయిద్యంపై ఆయనకున్న ప్రేమను చాటేందుకు నాదస్వరాన్ని తన బేగంగా(భార్యగా) పిలుచుకునేవారు. ఇప్పటికీ కూడా నాదస్వరం అంటే చాలు బిస్మిల్లా ఖాన్ పేరే గుర్తుకు వస్తుంది. నాదస్వరానికి పర్యాయపదంగా బిస్మిల్లా ఖాన్ మారిపోయారు.

జననం: మార్చి 21, 1916 **మరణం:** ఆగస్ట్ 21, 2006

నాదస్వరం పదం ఉస్తాద్ బిస్మిల్లా ఖాన్ పేరును గుర్తుకు తెస్తుంది. నాదస్వరం పేరు ప్రఖ్యాతలనూ, ఈ మేర ప్రాచుర్యం సంపాదించడానికి కారణం బిస్మిల్లా ఖాన్‌నే. వారు భారతీయ శాస్త్రీయ సంగీత స్రవంతిలోకి ఈ వాయిద్యాన్ని ఒక ఎత్తైన స్థానానికి తీసుకెళ్లారు. అంతకుముందు వరకు సాంప్రదాయ వేడుకలు, ఉత్సవాలకే పరిమితమైన నాదస్వరాన్ని, ప్రపంచ ప్రేక్షకుల ముందుకు తీసుకెళ్లారు బిస్మిల్లా ఖాన్. ప్రపంచవ్యాప్తంగా ఈయనకు అభిమానులు ఉన్నప్పటికీ, ఆయన మాత్రం బనారస్(వారణాసి)లో ఉండేందుకు మాత్రమే ఇష్టం చూపేవారు. బిస్మిల్లా ఖాన్ 1916 మార్చి 21న బిహారులోని డుమ్రాన్ జిల్లాలో సంప్రదాయ ముస్లిం సంగీత విద్వాంసుల కుటుంబంలో జన్మించారు. పైగంబర్ బక్ష్ ఖాన్, మిట్టన్‌ల రెండవ కొడుకు. డుమ్రాన్‌లోని మహారాజ కేశవ్ ప్రసాద్ సింగ్ వద్ద ఆయన తండ్రి సంగీత విద్వాంసుడిగా పనిచేసేవారు. ఆ తర్వాత బిస్మిల్లా ఖాన్‌కు ఆరేళ్లు ఉన్నప్పుడు ఆయన కుటుంబమంతా ఉత్తరప్రదేశ్‌లోని వారణాసిలో ఉంటోన్న తన మావయ్య అలి భక్ష్ ఇంటికి తరలి వెళ్లింది. అలి భక్ష్ విశ్వనాథ్ గుడిలో నాదస్వరం కళాకారుడిగా పనిచేసేవారు. ఖాన్ నాదస్వరంపై చూపుతోన్న ప్రేమను గమనించిన భక్ష్, ఆయనను ప్రతి రోజూ తనతో తీసుకెళ్లి ఈ వాయిద్యం నేర్పించడం ప్రారంభించారు.

ఖాన్ ప్రతి రోజూ సాధన చేస్తూ.. తక్కువ సమయంలోనే విద్వాంసుడిగా మారారు. తన వాయిద్యాన్ని ప్రతి రోజూ మెరుగుపరుస్తూ బిస్మిల్లా ఖాన్ కొత్త రాగాలను కనుగొన్నారు. నాదస్వరం ప్రాముఖ్యతను విశ్వవ్యాప్తంగా చాటిచెప్పేందుకు కృషిచేశారు.

ఖాన్‌కు వారణాసి అంటే అమితమైన ఇష్టం ఉండేది. తన జీవితమంతా ఆ ప్రాంతంలోనే జీవించారు. కాశీ వంటి నగరం ఇంకోటి ఉండదని ఎప్పుడూ చెబుతూ ఉండేవారు. తనకు కావాల్సింది ప్రతీది ఇక్కడ దొరుకుతుందని, స్నానమాచరించడానికి గంగా నది, నమాజ్ కోసం మసీదు, సంగీత సాధనకు బాలాజి ఆలయం అని చెప్పేవారు. ఈ నాదస్వరం విద్వాంసుడు మత సామరస్యతకు సరియైన ఉదాహరణ, గంగా జమున తెహజీబ్ అనే సంస్కృతిని వారణాసి వ్యాప్తంగా ప్రాచుర్యం తెచ్చారు. ఆయన సాధించిన విజయాలన్నింటినీ అల్లాకు, సరస్వతి మాతకు, విశ్వనాథ్ స్వామికి అంకితమిచ్చేవారు. అలా అన్ని మతాలు ఒకటేనని చాటిచెప్పేవారు.

బిస్మిల్లా ఖాన్ నాదస్వరం వాయిద్యానికి మంత్రముగ్ధులైన చాలా మంది ఆయనను విదేశాలలో స్థిరపడేందుకు అన్ని రకాల వసతులు కల్పిస్తామని ఆహ్వానాలు పంపారు. కానీ బిస్మిల్లా ఖాన్ ఎప్పుడూ వారణాసిని, తన ఇంటిని విడిచిపెట్టి వెళ్లడానికి ఇష్టపడలేదు. వారణాసికి ధీటుగా దాని ప్రతిరూపాలు నిర్మిస్తామని అక్కడ అన్నీ సౌకర్యాలూ సృష్టిస్తాం విదేశాలకు వచ్చేయడంటూ చాలా మంది నుంచి పిలుపులు వచ్చాయి. కానీ అవన్నీ నిజమైనవి కావుగా అని బిస్మిల్లా ఖాన్ చెప్పేవారు. ''వారణాసిలో ఉన్న గంగా నది పరవళ్లు ఇక్కడకు తేగలరా?, భగవంతుడు బాలాజి కోసం నేను వాయించే నాదస్వరం, నా సొంతిల్లు మరెక్కడా దొరకవు''అని చెప్పేవారు.

1937లో కోల్‌కతాలో జరిగిన ఆల్ ఇండియా మ్యూజిక్ సదస్సులో ఆయన వాయించిన కచేరి, బిస్మిల్లా ఖాన్ జీవన గమనాన్నే పూర్తిగా మార్చేసింది. అప్పటి నుంచి బిస్మిల్లా ఖాన్ మళ్లీ వెనక్కి తిరిగి చూసుకోలేదు. 1947లో భారత్ స్వాతంత్ర్యం సంపాదించుకున్న సమయంలో ఎర్రకోటపై నాదస్వరం వాయించే అవకాశాన్ని బిస్మిల్లా ఖాన్ పొందారు.

2006లో ఆయన స్వర్గస్తులైనప్పుడు, ఆయనతో పాటు ఆయన నాదస్వరాన్ని కూడా ఖననం చేశారు. దేశంలో నాలుగు అత్యున్నత పురస్కారాలు పద్మశ్రీ(1961), పద్మ భూషణ్(1968), పద్మ విభూషణ్(1980), భారతరత్న(2001) అందుకున్న వ్యక్తిగా బిస్మిల్లా ఖాన్ నిలిచారు. ■

అంతర్జాతీయ సంతోష దినోత్సవం
మార్చి 20, 2021

కోట్ల మంది ముఖాల్లో చిరునవ్వుల కోసం

ఇతివృత్తం
నిశ్శబ్దంగా ఉండండి
తెలివిగా ఉండండి
దయను చూపండి

మీ ముఖంపై ఎల్లప్పుడూ చిరునవ్వు చిందిస్తూ ఉంటే మీ జీవితం ఎంత హాయిగా సాగిపోతుందో.. ఎలాంటి ఉపద్రవాన్నయినా అలవోకుగా నెట్టుకొచ్చేందుకు చిరునవ్వే మార్గం. అంతర్జాతీయ సంతోష దినోత్సవం కూడా ఈ విషయాన్నే గుర్తిస్తుంది. మనం సంతోషాన్ని సంబరం చేసుకునేందుకు కేవలం ఒక్క రోజంటే సరిపోదు. జీవితంలో ప్రతి సందర్భం సంతోషంతో, ఆనందంతో నిండి ఉండాలి. పేదరికాన్ని పారదోలి, సమ్మిళిత అభివృద్ధి సాధించేందుకు, ఈ రోజు సమ్మిళిత, సమానత, సమతుల్య ఆర్థిక వృద్ధి ప్రాధాన్యతలను తెలియజేస్తుంది. ఆనందమే మహాభాగ్యమని చాటిచెబుతోంది.

జల్ జీవన్ మిషన్

జల్ జీవన్ మిషన్ కింద కేవలం 17 నెలల్లో 3.53 కోట్ల మంది గ్రామీణ ప్రాంత ఇండ్లకు మంచినీటి పంపు కనెక్షన్లు ఇచ్చారు.

పీఎం ఉజ్వల

పొగ లేని వంటింటిని మహిళలకు అందించేందుకు 8.3 కోట్ల మందికి ఉచితంగా గ్యాస్ కనెక్షన్‌ను అందించారు.

పీఎం జీవన్ జ్యోతి బీమా యోజన

ఏడాదికి కేవలం రూ.330 కట్టడం ద్వారా రూ.2 లక్షల వరకు జీవిత బీమాను పొందేలా ప్రభుత్వం ఈ పథకాన్ని తీసుకొచ్చింది. ఇప్పటి వరకు 9.88 కోట్ల మంది ప్రజలు ఈ పథకంలో నమోదు చేసుకున్నారు.

జన్ ఔషధి

పేద ప్రజల జీవితాలను మెరుగుపర్చేందుకు 700 జిల్లాలో 6,600 పీఎం జన్ ఔషధి కేంద్రాల ద్వారా చౌకగా, నాణ్యమైన ఔషధాలను అందిస్తున్నారు.

ఉజాలా

విద్యుత్‌ను ఆదా చేసి, పర్యావరణాన్ని కాపాడేందుకు ప్రభుత్వం 36.71 కోట్ల ఎల్ఈడీ లైట్లను పంపిణీ చేసింది. దీంతో వార్షికంగా రూ.18 వేల కోట్ల వరకు ఆదా చేయొచ్చు.

ఆయుష్మాన్ భారత్

ఆరోగ్యకరమైన జీవితం కోసం 50 కోట్లకి పైగా ప్రజలకు రూ.5 లక్షల వరకు ఉచిత చికిత్సను అందుబాటులోకి తెచ్చారు. ఇప్పటికే 1.63 కోట్ల మంది ఈ పథకం ద్వారా లబ్ధి పొందారు.

పీఎం ఆవాస్

సొంతింటి కల ఇప్పుడు ప్రతి ఒక్కరికీ సాధ్యమవుతోంది. పీఎం ఆవాస్ యోజన కింద ఇప్పటి వరకు 1.68 కోట్ల మంది ప్రజలు సొంతింటి కలను సాకారం చేసుకున్నారు.

పీఎం కిసాన్

పీఎం–కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా 11.64 కోట్ల కుటుంబాలు లబ్ధి పొందాయి. ఇప్పటి వరకు రైతులకు రూ.1.13 లక్షల కోట్లను బదిలీ చేశారు.

ఉడాన్

ఉడాన్ పథకం ద్వారా చౌక విమాన ప్రయాణం ఇప్పుడు అందుబాటులోకి వచ్చింది. 53 లక్షల మందికి పైగా ప్రజలకు కేవలం రూ.2,500తోనే విమానంలో ప్రయాణం చేసే సౌకర్యం లభించింది.

పీఎం స్వానిధి

కరోనా సమయంలో, వీధి వర్తకులకు సాయంగా నిలిచేందుకు 2.76 కోట్లకి పైగా వీధి వర్తకులకు రూ.2.071 కోట్ల వరకు విలువైన రుణాలను జారీ చేశారు.

సోషల్ మీడియాకు కొత్త నిబంధనలు

కంటెంట్‌కు ఓటీటీ బాధ్యత వహించాలి

డిజిటల్ ఇండియా కార్యక్రమం ఇప్పుడు సామాన్య ప్రజలకు కూడా సాధికారికత కల్పిస్తోంది. మొబైల్ ఫోన్లు, ఇంటర్నెట్ బాగా పెరగడంతో, సోషల్ మీడియా వేదికలు కూడా భారత్‌లో తమ కార్యకలాపాలను విపరీతంగా విస్తరిస్తున్నాయి. సోషల్ మీడియా మాధ్యమాలను, వార్తా పోర్టల్స్‌ను, ఓవర్–ది–టాప్(ఓటీటీ) వేదికలను నియంత్రించాలని ఎప్పటి నుంచో పెద్ద ఎత్తున డిమాండ్లు వెల్లువెత్తుతున్నాయి. ఈ డిమాండ్లకు అనుగుణంగా పనిచేసిన ప్రభుత్వం సరికొత్త మార్గదర్శకాలను విడుదల చేసింది.

భారత్‌లో పలు రకాల సోషల్ మీడియా వేదికలు అందుబాటులో ఉన్నాయి. అవన్ని మన దేశ ప్రజల వాడుకలో ఉన్నాయి. సామాన్య ప్రజల జీవితాల్లో సోషల్ మీడియా వేదికలు ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నాయి. భారత్‌లో సోషల్ మీడియా వేదికలు పెరిగిపోవడంతో, ప్రజలు తమ సృజనాత్మకతను ఈ వేదికలపైనే ప్రదర్శిస్తున్నారు. తమకు కావాల్సిన వాటి కోసం సోషల్ మీడియా వేదికగా గొంతెత్తి చాటుతున్నారు. తమ అభిప్రాయాలను నిర్భయంగా పంచుకుంటున్నారు. సోషల్ మీడియా వేదికగా ప్రభుత్వాన్ని, ప్రభుత్వ విధానాలను ప్రశ్నించడంలో కూడా ప్రజలు వెనుకాడటం లేదు. ప్రతి ఒక్క భారతీయుడి విమర్శలను, భిన్న అభిప్రాయాలను ప్రభుత్వం గౌరవిస్తోంది. అయితే డిజిటల్ మీడియాలో పారదర్శకత లోపిస్తోందని, జవాబుదారీతనం ఉండటం లేదని, వినియోగదారుల హక్కులకు భంగం వాటిల్లుతుందని ఎంతో కాలంగా ఆందోళనలు వెల్లువెత్తుతున్నాయి. విస్తరిస్తోన్న సోషల్ మీడియా వల్ల ఒక వర్గం ప్రజలు తమ సాధికారికతను పెంచుకుంటుంటే, మరోవర్గం ప్రజలు ఆందోళనలను వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల కాలంలో సోషల్ మీడియాలో ఆందోళనకర పరిణామాలు బాగా పెరిగినట్లు చెబుతున్నారు.

53 కోట్ల మంది ప్రజలు భారత్‌లో వాట్సాప్ వాడుతున్నారు.

1.75 కోట్ల మంది ట్విటర్ వినియోగదారులు

44.8 కోట్ల మంది యూట్యూబ్ వినియోగదారులు భారత్‌లో ఉన్నారు

41 కోట్ల మంది ప్రజలు భారత్‌లో ఫేస్‌బుక్‌ను వాడుతున్నారు

21 కోట్ల మంది భారత్‌లో ఇన్‌స్టాగ్రామ్ వాడేవారు

సోషల్ మీడియా కొత్త మార్గదర్శకాలివే:

- సమాచార సాంకేతిక పరిజ్ఞాన(మధ్యవర్తిత్వ మార్గదర్శకాలు, డిజిటల్ మీడియా నైతిక ప్రవర్తనల కోడ్) నిబంధనలు, 2021ను ప్రభుత్వం ధ్రువీకరించింది.
- సోషల్ మీడియాను వాడే సామాన్య ప్రజలకు కూడా ఈ కొత్త నిబంధనలు సాధికారికత కల్పిస్తాయి.
- కొత్త నిబంధనల కింద బాధితుల నుంచి వచ్చే ఫిర్యాదులను స్వీకరించి, పరిష్కరించేందుకు ఫిర్యాదుల పరిష్కార విధానాన్ని(గ్రీవెన్స్ రిడ్రెస్సల్ మెకానిజం) సోషల్ మీడియా వేదికలు ఏర్పాటు చేయాలి.
- ఇలాంటి ఫిర్యాదుల కోసం ఒక సమస్యల పరిష్కార అధికారిని(గ్రీవెన్స్ ఆఫీసర్‌ని) నియమించాలి. ఆ అధికారి పేరును, కాంటాక్ట్ వివరాలను అందరికీ తెలియజేయాలి.
- వినియోగదారుల నుంచి ఎలాంటి ఫిర్యాదులను స్వీకరించారు, వాటి కోసం ఎలాంటి చర్యలను తీసుకున్నారో తెలియజేస్తూ నెలవారీ నివేదికను సోషల్ మీడియా వేదికలు క్రమం తప్పకుండా ప్రచురించాలి. అదేవిధంగా తొలగించిన సమాచారాన్ని కూడా తెలియజేయాలి.
- భారత సమగ్రతకు, సార్వభౌమాధికారానికి భంగం వాటిల్లేలా ఎలాంటి సమాచారం ఉన్నా ఆ మెసేజ్‌ను సృష్టించిన తొలి వ్యక్తి ఎవరో సోషల్ మీడియా వేదికలు గుర్తించాలి. ఇలాంటి నేరాలకు పాల్పడితే కనీసం ఐదేళ్ల జైలు శిక్షను కూడా అమలు చేయనున్నారు.
- అభ్యంతరకర కంటెంట్ గురించి ఫిర్యాదు అందిన 24 గంటల్లోగా ఈ ప్లాట్‌ఫామ్ నుంచి ఆ సమాచారాన్ని తొలగించాలి.

డిజిటల్ ఇండియా, ఓటీటీ వేదికల కోసం కొత్తగా వచ్చిన అంశాలేమిటి?

- ఓటీటీ వేదికల కోసం కూడా ప్రభుత్వం కొత్త నిబంధనలను తీసుకొస్తోంది.
- ఇప్పటి వరకు ఓటీటీ వేదికలపై ఎలాంటి ఆంక్షలు లేవు.
- కేబుల్ టెలివిజన్ నెట్వర్క్‌ల నియంత్రణ చట్టం కింద ప్రోగ్రామ్ కోడ్, ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాకు సంబంధించిన పత్రికా శైలి నిబంధనలను డిజిటల్ మీడియాపై వార్తలు ప్రచురించే సంస్థలు పాటించాలి.
- ఆన్‌లైన్ వార్తలు, ఓటీటీ వేదికలు, డిజిటల్ మీడియాల కోసం నీతి నియమావళిని సూచించింది.
- ఓటీటీ వేదికలు తమ కంటెంటును వయసు ఆధారితంగా ఐదు రకాలుగా స్వతహాగా గుర్తించాలి. వాటిని యూ(యునివర్సల్), యూ/ఏ7 ప్లస్, యూ/ఏ13 ప్లస్, యూ/ఏ 16 ప్లస్, ఏ(పెద్దలుగా) వర్గీకరించాలి. యూ/ఏ13 ప్లస్ లేదా అంతకుమించిన కంటెంట్‌కు తల్లిదండ్రుల చేతిలో నియంత్రణ ఉండేలా నిబంధనలు పెట్టాలి.
- వివిధ స్థాయిల్లో స్వీయ నియంత్రణతో ఈ నిబంధనల కింద మూడంచెల ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను ఏర్పాటు చేయాలని ఓటీటీ వేదికలకు ప్రభుత్వం నిర్దేశించింది.
- సుప్రీంకోర్టుకు , హైకోర్టుకు పదవీ విరమణ చేసిన న్యాయమూర్తి లేదా స్వతంత్ర ప్రముఖ వ్యక్తి నేతృత్వంలో ప్రచురణ సంస్థలు ఒకటి లేదా అంతకంటే ఎక్కువ స్వీయ నియంత్రణ సంస్థలను కలిగి ఉండాలి.
- వీటన్నింటినీ పరిశీలించేందుకు సమాచార, ప్రసారాల మంత్రిత్వ శాఖ ఒక విధానాన్ని ఏర్పాటు చేస్తోంది.

కొత్త నిబంధనలు ఎందుకు, ఎలా వచ్చాయి?

- 2018లో సుప్రీంకోర్టు ఒక రిట్ పిటిషన్‌ను సుమోటా స్వీకరించిన సమయంలో కీలక వ్యాఖ్యలు చేసింది. పిల్లలను తప్పుదోవ పట్టిస్తోన్న అశ్లీలతను తొలగించేందుకు, అత్యాచారం, సామూహిక అత్యాచార ఫోటోలను, వీడియోలను ఓటీటీ వేదికల్లో, ఇతర ఏ అప్లికేషన్లలో ప్రచురణ కాకుండా నిరోధించేలా ప్రభుత్వం అవసరమైన మార్గదర్శకాలను తీసుకురావాలని సుప్రీంకోర్టుకు సూచించింది. నియంత్రణ వ్యవస్థల్ని ఏర్పాటు చేయాలని ఆదేశించింది.
- కొత్త నిబంధనలు తీసుకొచ్చే ప్రక్రియకు ఎంత సమయం పడుతుందో తెలియజేయాలని 2019లో సుప్రీంకోర్టు ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖను ఆదేశించింది.
- సోషల్ మీడియా వేదికలపై వచ్చే అశ్లీలత, వాటి వల్ల పిల్లలపై, సమాజంపై పడే ప్రభావం గురించి పూర్తిగా అధ్యయనం చేస్తూ 2020లో రాజ్య సభ తాత్కాలిక కమిటీ ఒక నివేదికను విడుదల చేసింది. ఇలాంటి అశ్లీలత సమాచారాన్ని వ్యాప్తి చేస్తోన్న తొలి వ్యక్తి ఎవరో కనుగొని చర్యలు తీసుకోవాల్సినవసరం ఉందని వ్యక్తం చేసింది.
- ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ(మైటీ) డ్రాఫ్ట్ నిబంధనలను రూపొందించింది. వాటి కోసం డిసెంబర్ 2018లో ప్రజల నుంచి సలహాలను, సూచనలను కూడా ఆహ్వానించింది. దీని కింద 171 సలహాలు, సూచనలు రాగా, 80 వ్యతిరేక అభిప్రాయాలు వచ్చాయి. ఈ సూచనలను, అభిప్రాయాలను పూర్తిగా విశ్లేషించిన తర్వాత, మంత్రిత్వ శాఖ అంతర్గత సమావేశంలో ఈ నిబంధనలను ఖరారు చేసింది.



నకిలీ వార్తలు, కలత పెట్టించే పరిణామాలు సోషల్ మీడియా వేదికలపై బాగా ప్రచురితమవుతున్నాయి. సోషల్ మీడియాలో అసభ్యకర పదాలు పెరిగాయి. మార్ఫ్‌డ్ ఫోటోలు, కంటెంట్లు గత కొన్నేళ్లుగా బాగా చక్కర్లు కొడుతున్నాయి. ఇవి కేవలం వ్యక్తుల గౌరవానికి భంగం కలిగించడమే కాకుండా.. అనైతికం కూడా. ఈ వేదికల ద్వారా మతపరమైన మనోభావాలను దెబ్బతీసేలా, అభ్యంతరకమైన భాషను వాడుతూ కంటెంట్లను పెడుతున్నారు. ఇటీవల ఇవి బాగా పెరిగాయి. సోషల్ మీడియాలో వ్యాప్తి చెందుతోన్న అభ్యంతరకర విషయాల గురించి పలు ప్రాంతాల్లో జరిగే పౌర సమాజ చర్చల్లో, న్యాయ తీర్పుల్లో, పలు కమిటీల్లో, పార్లమెంట్‌లో తరుచూ చర్చకు వస్తూనే ఉన్నాయి.

ఫిబ్రవరి 15, 2021న ప్రభుత్వం ఫేస్‌బుక్, ట్విటర్, నెట్‌ఫ్లిక్స్, అమెజాన్ ప్రైమ్, హాట్‌స్టార్ వంటి ఓటీటీ వేదికల కోసం ప్రభుత్వం సరికొత్త మార్గదర్శకాలను, నిబంధనలను విడుదల చేసింది. డిజిటల్ ఇండియా, ఓటీటీలు స్వతహాగా నియంత్రణ విధానాలను, సంస్థలోనే అభివృద్ధి చేసుకోవాల్సి ఉందని ప్రభుత్వ మార్గదర్శకాలు సూచిస్తున్నాయి. ఫిర్యాదుల పరిష్కార విధానాన్ని అమలు చేయాలని పేర్కొంటున్నాయి. అయితే ఈ నిబంధనలు పాత్రికేయ, సృజనాత్మకత స్వేచ్ఛకు ఎటువంటి ఆటంకం కలిగించడం లేదు. సృజనాత్మకతకు అడ్డుపడుతూ నెలకొనే అపార్థాలను తొలగించి, ప్రజల ఆందోళనలను, సమస్యలను ఈ కొత్త నిబంధనలు పరిష్కరించనున్నాయి. ■

ప్రపంచ మార్కెట్ల కోసం స్థానిక బొమ్మలు

బొమ్మలు పిల్లలు ఆడుకోవడానికి, నేర్చుకోవడానికి రెండు విధాలా ఒకేసారి సాయం చేస్తాయి. పిల్లల మనస్సులో ఇవి చెరగని ముద్ర వేస్తాయి. పిల్లల మానసిక, జ్ఞాన సామర్థ్యాన్ని పెంచేందుకు బొమ్మలదే అగ్రస్థానం. భారతీయ వారసత్వ, సాంస్కృతిక అంశాలు పిల్లలు తెలుసుకునేందుకు కూడా బొమ్మలు అతి ముఖ్యమైన మాధ్యమంగా ఉంటున్నాయి. ఆర్థిక పరంగా తీసుకుంటే, బొమ్మలు ఉద్యోగావకాశాల కల్పనలో కూడా ముందంజలో ఉన్నాయి. వినూత్నమైన, అధునాతన బొమ్మలు ప్రపంచవ్యాప్తంగా చక్కర్లు కొడుతోన్న ఈ సమయంలో, రూ. 7 లక్షల కోట్ల ప్రపంచ బొమ్మల మార్కెట్లో భారతీయ వాటా కేవలం 0.5 శాతానికే పరిమితమైంది. ఈ వాటాను మరింత పెంచాలని, 2024 నాటికి బొమ్మల ఎగుమతులను రూ.2,800 కోట్లకు చేర్చాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. అదేవిధంగా బొమ్మల పరిశ్రమలో ఉద్యోగావకాశాలను పెంచాలని ప్రయత్నిస్తోంది. స్వావలంబనాయుతమయిన బొమ్మల పరిశ్రమ కోసం భారత్ ఇప్పుడు అన్ని వైపుల నుంచి సిద్ధమవుతోంది.



‘‘బొమ్మలు తయారు చేయడమంటే నాకు చాలా ఇష్టం. బొమ్మలు తయారు చేయడం నేను రాజస్తాన్, కోల్‌కతాలలో నేర్చుకున్నాను. మా బొమ్మలకి మంచి పేరు వస్తోంది. స్థానికంగా తయారు చేసే బొమ్మల విషయంలో ప్రజల అవగాహన చాలా వేగంగా మారింది. ఇప్పుడు స్థానిక బొమ్మలకు మంచి స్పందన వస్తోంది” అని జార్ఖాండ్లోని రాంచికి చెందిన శోభ కుమారి చెప్పారు. బొమ్మలు తయారు చేసే తన అభిరుచిని ఆదాయం సంపాదించే మార్గంగా మలుచుకున్నట్టు చెప్పారు. సలీనా కచ్చప్, ప్రతిభా తోపే వంటి వాళ్లకు బొమ్మల తయారీ నైపుణ్యాలను నేర్పినట్టు చెప్పారు. నేడు ఈ గ్రూప్ తమ బొమ్మలను అమెరికా, నెదర్లాండ్స్ దేశాలకు ఎగుమతి చేస్తున్నారు. భారతీయ బొమ్మలకు అంతర్జాతీయ గుర్తింపును తెస్తున్నారు.



ఆంధ్రప్రదేశ్ విశాఖపట్నంలోని ఏటికొప్పాకలో దేశీయ చెక్క బొమ్మలను సి.వి రాజు తయారు చేస్తున్నారు. ఏటికొప్పాకలో బొమ్మల తయారీ సాంప్రదాయం కొన్ని వందల సంవత్సరాల నుంచే కొనసాగుతోంది. ఒకప్పుడు ఏటికొప్పాక బొమ్మలు ప్రపంచవ్యాప్తంగా బాగా ప్రాచుర్యం సంపాదించాయి. ఏటికొప్పాక బొమ్మల ప్రత్యేకత వాటిని చెక్కలతో తయారు చేయడం, లక్కతో రంగులు వేయడం. ఈ బొమ్మలకు ఎలాంటి పదునైన అంచులుండవు. అంచులను గుండ్రంగా చక్కదం వల్ల ఇవి పిల్లలకు ఎలాంటి హాని కలిగించవు. ఈ బొమ్మలలో ఎలాంటి రసాయనాలను వాడరు. అంతరించి పోతున్న ఈ కళను కాపాడేందుకు రాజు తన గ్రామంలోని ఇతర కళాకారులతో కలిసి ఏటికొప్పాక బొమ్మల కోసం ఉద్యమాన్ని ప్రారంభించారు. ఏటికొప్పాక బొమ్మలు కోల్పోయిన ప్రాభవాన్ని రాజు తిరిగి నిలబెట్టారు. జియోగ్రాఫికల్ ఇండికేషన్ (జీ ఐ) రిజిస్ట్రీ నుంచి ఈ సాంప్రదాయ బొమ్మలకు జీ.ఐ ట్యాగ్ కూడా వచ్చింది. రాజు కేవలం కనుమరుగవుతోన్న ఈ సాంప్రదాయాన్ని కాపాడటమే కాకుండా, 150కి పైగా కుటుంబాలకు జీవనోపాధి కల్పించారు.

“ స్వావలంబన భారత్ కోసం ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఇచ్చిన పిలుపు మేరకు, మేము స్థానికంగా బొమ్మలు తయారు చేయాలని నిర్ణయించాం. ఇన్ని రోజులు బొమ్మలను దిగుమతి చేసుకునేవాళ్లం. లాక్‌డౌన్ సమయంలో సుదీర్ఘ పరిశోధన చేసిన మేము, గుజరాత్ రాజ్‌కోట్‌లో బొమ్మల తయారీని ప్రారంభించాం. దిగుమతులను తగ్గించి, బొమ్మల రంగంలో భారత్‌ను స్వావలంబన దిశగా తయారు చేయడమే మా లక్ష్యం”అని అదితి టాయ్స్ ప్రైవేట్ లిమిటెడ్ జనరల్ మేనేజర్ హిమాన్షు వోరా చెప్పారు. ఈ బొమ్మల తయారీ కంపెనీ 100 శాతం మేడిన్ ఇండియా బొమ్మల తయారీ చేపట్టాలని లక్ష్యంగా పెట్టుకుంది. దిగుమతి చేసుకునే బొమ్మలకు గట్టి పోటీ ఇస్తూ 160 రకాల బొమ్మలను ఈ కంపెనీ రూపొందిస్తోంది. మార్కెట్లోకి వచ్చే సరికొత్త టెక్నాలజీని వాడుతూ తాము 100 శాతం భారతీయ ఉత్పత్తులను తయారు చేస్తున్నట్టు వోరా చెప్పారు. ‘భారతీయ డిమాండ్‌ను పూర్తిగా అందుకోవాలన్నదే మా లక్ష్యం. దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గిస్తాం. విద్యాపరమైన ఆటలను(ఎడ్యుకేషనల్ గేమ్స్) తయారు చేయడానికి మేము ఎక్కువగా పనిచేస్తున్నాం. లాక్‌డౌన్ తర్వాత మూడు నెలల్లోనే బొమ్మల తయారీ కోసం అన్ని రకాల సౌకర్యాలను కల్పించుకున్నాం. మేమందరం కలిసి బొమ్మల తయారీలో కీలకమైన మార్పులను తెస్తున్నాం” అని వోరా తెలిపారు. రూ.1.15 కోట్ల అప్పు తీసుకున్న ఈ కంపెనీ కరోనా సంక్షోభాన్ని అవకాశంగా మలుచుకున్నట్టు పేర్కొంది. కంపెనీ మూడో ప్లాంట్ నిర్వహణలోకి వచ్చిందని, రిమోట్‌తో నియంత్రించే కార్ల నుంచి డాక్టర్ పరికరాల వరకు అన్ని రకాల బొమ్మలను తయారు చేస్తున్నట్టు చెప్పింది. దిగుమతి చేసుకున్న బొమ్మలతో పోలిస్తే తమ బొమ్మల ధరలు చాలా చౌకగా మార్కెట్‌లో దొరుకుతున్నట్టు వోరా తెలిపారు.



ఇవి కేవలం కథలు మాత్రమే కాదు, భారత్‌లో మారుతోన్న బొమ్మల రంగాన్ని ప్రతిబింబిస్తున్నాయి. ఢిల్లీలోని జండేవాలన్‌లో ఉన్న ప్రముఖ బొమ్మల మార్కెట్‌కు వెళ్లిన అభినవ్ బెనర్జీ అనే వ్యక్తి, ఈ మార్పును గమనించారు. అంతకుముందు ఎప్పుడు ఈ మార్కెట్‌కు వెళ్లినా కేవలం దిగుమతి చేసిన బొమ్మలే ఉండేవని, కానీ తాజాగా ఈ ప్రాంతానికి వెళ్తే పెద్ద మొత్తంలో మేడిన్ ఇండియా బొమ్మలు కనిపించాయని చెప్పారు. కేవలం బొమ్మల తయారీదారులు మాత్రమే కాక, కొనుగోలుదారులు కూడా మేడిన్ ఇండియా బొమ్మలకు ప్రాధాన్యత ఇస్తున్నారని అభినవ్ బెనర్జీ చెప్పారు. క్షేత్ర స్థాయిలో వస్తోన్న మార్పుకు ఇది ప్రతీకగా నిలుస్తున్నట్టు తెలిపారు. ఈ మార్పుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ 2020లోనే విత్తనాలు నాటారని అన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రతి నెలలో నిర్వహించే రేడియో కార్యక్రమం ‘మన్ కీ బాత్’ కార్యక్రమం సందర్భంగా 2020 ఆగస్ట్‌లో ‘వోకల్ ఫర్ లోకల్’ బొమ్మలకు పిలుపునిచ్చారు. ‘‘ప్రపంచ బొమ్మల మార్కెట్ విలువ రూ.7 లక్షల కోట్లకు పైగా ఉందంటే మీరు ఆశ్చర్యపోతారు. కానీ ఇంత పెద్ద బొమ్మల మార్కెట్లో భారత్ వాటా చాలా పరిమితంగా ఉంది. ఎంతో వారసత్వం, సాంప్రదాయం, వైవిధ్యం, యువ జనాభా ఉన్న మన దేశం ఇప్పుడు దీని గురించి ఒకసారి ఆలోచించాలి. అంత పెద్ద ప్రపంచ బొమ్మల మార్కెట్లో మన వాటా కేవలం చాలా పరిమితంగా ఉండటం మీకు మంచిగా అనిపిస్తోందా? లేదు కదా, ఇది విన్న తర్వాత నాకు కూడా అలానే అనిపించింది” అని ప్రధాన మంత్రి అన్నారు. భారతీయ బొమ్మల మార్కెట్‌పై ప్రజలు దృష్టిసారించాలని పిలుపునిచ్చారు. భారతీయ మార్కెట్లు పూర్తిగా విదేశీ బొమ్మలతో నిండిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. మన సాంప్రదాయాలు, స్థానిక బొమ్మలు కనుమరుగవుతున్నట్టు విచారణ వ్యకం చేశారు. ప్రపంచం మొత్తం కరోనా వైరస్ మహమ్మారితో పోరాడుతోన్న ఈ సమయంలో, భారత్ ఈ సంక్షోభాన్ని అవకాశంగా ఎలా మలుచుకోవాలో ప్రయత్నించింది. ఈ సందర్భంగానే చేతివృత్తులు, స్థానిక బొమ్మలు వెలుగులోకి వచ్చాయి. తమ ప్రతిభా, ధైర్యసాహసాలతో బొమ్మల మార్కెట్‌కు ఏలేందుకు భారత్ అన్ని వైపుల నుంచి సిద్ధమవుతోంది.

‘వోకల్ ఫర్ లోకల్’ అనే మంత్రం స్థానిక బొమ్మల విషయంలో అమ్మకందారులకు, కొనుగోలుదారులకున్న అభిప్రాయాన్ని పూర్తిగా మార్చేసింది. సాంప్రదాయ బొమ్మలకు మళ్లీ డిమాండ్ పెరగడం మొదలైంది. కలప, వెదురు, బెట్టు గింజ, మట్టి, తాబేళ్ల గుండ్ల నుంచి తయారు చేసే సాంప్రదాయ బొమ్మలకు డిమాండ్ పెరుగుతోంది. ఈ మార్పులు చేతివృత్తుల కళలపై మాత్రమే ప్రభావం చూపడం కాకుండా.. బొమ్మల పరిశ్రమలో కూడా సమూల మార్పులు తెస్తున్నాయి. భారతదేశంలో చేతితోనే మంచి మంచి బొమ్మలను తయారు చేసే కళాకారులు ఉన్నారు. గుజరాత్‌లోని రాజ్‌కోట్‌లో, కర్నాటక రామనగర్‌లోని చెన్నపట్నలో, ఆంధ్రప్రదేశ్ కృష్ణా జిల్లాలో కొండపల్లిలో, తమిళనాడులోని తంజావూర్‌లో, అస్సాంలోని ధుబ్రిలో, ఉత్తరప్రదేశ్‌లోని వారణాసిలలో బొమ్మల క్లస్టర్లను అభివృద్ధి చేస్తున్నారు.

బొమ్మల తయారీ పరిశ్రమలో స్వావలంబన సాధించేందుకు భారత్‌కున్న నిబద్ధత, ప్రభుత్వం తీసుకుంటోన్న కార్యకలాపాలలో ప్రతిబింబిస్తోంది. ఈ పరిశ్రమను విస్తరించేందుకు, మళ్లీ పునరుద్ధరించేందుకు మొత్తంగా 15 మంది మంత్రులు, పలు విభాగాలు కలిసి పనిచేస్తున్నాయి. భారత్ బొమ్మల పరిశ్రమను స్వావలంబనగా తయారు చేసేందుకు ఇది కేవలం ప్రారంభం మాత్రమే. అంతకుముందు కేంద్ర ప్రభుత్వాలు ఈ దిశగా ఏమైనా నిర్ణయాలు తీసుకున్నాయా? వాటి వల్ల వచ్చిన ఫలితమేమిటి? కొత్త ప్రారంభానికి కారణమేమిటి? అంటే ఇన్ని రోజులు మూలన పడ్డ బొమ్మల పరిశ్రమనే మనకు కనిపిస్తోంది.

మన ప్రాచీన నాగరికతలే నేటి నైపుణ్యాలకు పునాదులు

ఏ దేశ బొమ్మలైనా, ఆ దేశ సాంస్కృతిని, జీవన విధానాలను ప్రతిబింబిస్తాయి. భారతీయ బొమ్మలలో కూడా హరప్పన్ నాగరికతను



స్వావలంబన భారత్‌తో పాటు, భారతీయ బొమ్మల కోసం వోకల్ ఫర్ లోకల్‌ను చేపట్టాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పిలుపునిచ్చారు.

స్వావలంబన సాధించేందుకు లక్ష్మి ఛంద్, విజయ్ మెహ్రాకు బొమ్మలు సాయం

ఢిల్లీకి చెందిన లక్ష్మి ఛంద్ బొమ్మల తయారీ చేస్తోన్న తన తల్లిదండ్రుల ప్రయత్నాలను మరింత ముందుకు తీసుకెళ్తున్నారు. ఢిల్లీలో రఘుబీర్ నగర్‌లోని జేజే కాలనీకి చెందిన 55 ఏళ్ల వ్యక్తి టక్–టక్‌గా ప్రాచుర్యం పొందిన చేతితో తయారు చేసిన కార్లను అమ్మేవారు. 'మా తల్లిదండ్రులు గత 43 ఏళ్ల నుంచి ఈ బొమ్మలను తయారు చేస్తున్నారు. నా చిన్నప్పటి నుంచి నేను వారికి సాయం చేస్తున్నా. ప్రభుత్వం ఇప్పుడు తీసుకున్న నిర్ణయం, మాలాంటి చేతివృత్తుల కళాకారులకు కచ్చితంగా సాయం చేస్తుంది' అని లక్ష్మి చెప్పారు. ఈ బొమ్మలు చాలా సాధారణంగా ఉండటమే కాకుండా.. పిల్లలకు ఆకర్షణీయంగా కూడా ఉంటున్నాయి. టక్–టక్ బొమ్మలను తయారు చేయడం అంత తేలికేమీ కాదు. ఈ బొమ్మను తయారు చేయడం పూర్తి కావాలంటే కనీసం 40 మంది చేతులు మారాల్సి ఉంటుంది. ప్రస్తుతం వర్చ్యువల్ మాధ్యమం ద్వారా ప్రపంచానికి ఈ కళాకారుల నైపుణ్యాలను పరిచయం చేస్తున్నారు.

సంకల్పం ఎక్కడ ఉంటే, మార్గం అక్కడ ఉంటుంది. దీన్ని రుజువు చేసేందుకే హిమాచల్ ప్రదేశ్ కాంగ్డా చెందిన విజయ్ మెహ్రా కనుమరుగవుతోన్న బొమ్మల తయారీ కళకు మళ్లీ జీవం పోస్తున్నారు. వెదురు నుంచి బొమ్మలను తయారు చేయడం ద్వారా మెహ్రా కేవలం స్వావలంబన సాధించడమే కాకుండా.. ఇతరులకు ఉద్యోగావకాశాలు కల్పించడానికి కూడా సాయపడుతున్నారు. 'వెదురు చాలా తేలికగా దొరుకుతుంది. ఈ బొమ్మల ద్వారా మంచి ఆదాయం కూడా వస్తుంది. ఇప్పటి వరకు 150 మందికి పైగా నేను శిక్షణ ఇచ్చా' అని మెహ్రా తెలిపారు.

మనం చూడొచ్చు. ఆ కాలం తవ్వకాల్లోనే బొమ్మలు బయటపడ్డట్టు ఆనవాళ్లున్నాయి.

పిల్లల్ని, వారి ఆనందాన్ని బొమ్మల నుంచి దూరంగా ఉంచలేం. ఈ కారణంతోనే ప్రతి ఒక్కరి ఇంట్లో బొమ్మలనేవి ప్రాచీన కాలం నుంచి ముఖ్యమైన వస్తువుగా ఉంటున్నాయి. పేదలైనా లేదా ధనికులైనా, వారి పిల్లల జీవితంలో బొమ్మలు తప్పనిసరి. ఖరీదైనవైనా, చౌకైన బొమ్మలైనా తల్లిదండ్రులు వారి సామర్థ్యాలకు అనుగుణంగా పిల్లలకు బొమ్మలను కొనిస్తూ వారిని అలరిస్తూ ఉన్నారు. భారత దేశంలో, బొమ్మలు మన జీవితాల్లో, సాంప్రదాయంలో భాగంగా ఉంటున్నాయి. నేటికి కూడా పిల్లలకు బొమ్మలు కొనకుండా ఇండ్లలో ఎలాంటి పండుగలు, వేడుకలు జరుగవు. దక్షిణ భారత దేశంలో, దసరా సందర్భంగా 'బొమ్మల కొలువు' ఎంతో అట్టహాసంగా జరుగుతుంది. వివిధ రకాల ఇతివృత్తాలకు అనుగుణంగా బొమ్మలను తయారు చేస్తారు. గ్రామీణ ప్రాంత కళాకారులు చెక్క, మట్టి నుంచి బొమ్మలను తీర్చిదిద్ది ప్రదర్శిస్తారు. ఈ బొమ్మలను వివిధ రకాల ప్రకాశవంతమైన రంగులతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతారు.

భారతీయ బొమ్మలకు 5,000 సంవత్సరాలకు పైగా చరిత్ర ఉంది. అయినప్పటికీ, ప్రపంచ మార్కెట్లో భారతీయ బొమ్మల వాటా చాలా పరిమితంగా ఉంది.

ప్రపంచంలో జీఐ ట్యాగ్స్‌తో 12 సాంప్రదాయ బొమ్మల క్లస్టర్లు ఉన్న ఏకైక దేశం భారత్ అని భారతీయ బొమ్మల అసోసియేషన్ టెక్నికల్ కమిటీ కన్వీనర్ మను గుప్తా తెలిపారు. వాటితో పాటు 20 సాంప్రదాయ బొమ్మల క్లస్టర్లున్నాయి. భారతీయ బొమ్మలకు 5,000కు పైగా చరిత్ర ఉంది. బొమ్మల తయారీదారులను అధికారికంగా తీసుకురావడంలో ఇది ముఖ్యమైనదిగా ఉందని గుప్తా అన్నారు.

భిన్నత్వంలో ఏకత్వమే భారత దేశం. బొమ్మలు కూడా ఇదే

పిల్లల ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవడం

2009–10లో సైన్స్, పర్యావరణ కేంద్రం నిర్వహించిన అధ్యయనంలో పెద్ద బ్రాండ్లలోని బొమ్మల్లో థాలేట్స్(phthalates) ఉన్నట్లు గుర్తించింది. ఈ థాలేట్స్ మనుషులకు హానికరమని పేర్కొంది. ఈ థాలేట్స్ ఎక్కువగా దిగుమతి చేసుకునే బొమ్మల్లో ఉంటున్నట్లు తెలిపింది.

ఈ నివేదిక ప్రకారం, ప్లాస్టిక్ బొమ్మలు మెత్తగా, పిల్లలు నోట్లు పెట్టుకుని నమిలేందుకు వీలుగా ఉండేందుకు థాలేట్స్‌ను బొమ్మల తయారీదారులు వాడుతున్నట్లు గుర్తించింది. ఈ రసాయనం మరింత హానికరమని, ముఖ్యంగా మూడేళ్ల కంటే తక్కువ వయసున్న పిల్లల ఆరోగ్యానికి ముప్పని చెప్పింది.

అమెరికా, యూకేలు థాలేట్స్ వాడకాన్ని రద్దు చేశాయి. థాలేట్స్ వాడిన బొమ్మల వల్ల పిల్లలకు అలర్జీ, ఆస్తమా, పునరుత్పత్తి రుగ్మతలు వస్తున్నాయి.

2007లో అమెరికాకు చెందిన మాటెల్ బొమ్మల సంస్థ, బొమ్మల తయారీలో పేయింట్‌ను ఎక్కువగా వాడినందున్న ఎనిమిది లక్షలకు పైగా బొమ్మలను వెనక్కి తీసుకుంది. ఇవి పిల్లలకు హానికరమని పేర్కొంది.

ఇలాంటి సంఘటనల గురించి మీడియా రిపోర్టులు కూడా చాలానే వెలుగులోకి వస్తున్నాయి. కేవలం ప్రభుత్వాలు తీసుకునే చర్యలు మాత్రమే సరిపోవని, అవగాహనలు అవసరమని వాదనలు వినిపిస్తున్నాయి.

ఈ బొమ్మల వల్ల పిల్లల శరీరం దెబ్బతింటుందని, వారికి ప్రమాదకరంగా మారుతున్నాయని అధ్యయనం గుర్తించింది. కేవలం 33 శాతం బొమ్మలు మాత్రమే పరీక్షలలో నెగ్గినట్టు చెప్పింది.

2019లో క్వాలిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా(క్యూసీఐ) దేశ రాజధాని పరిసర ప్రాంతాల (ఎన్‌సీఆర్) మార్కెట్లలో అందుబాటులో ఉన్న 121 రకాల బొమ్మలను పరీక్షించింది.

ఈ తనిఖీలలో చాలా రకాల బొమ్మలు భద్రతా ప్రమాణాలను అందుకోవడంలో విఫలమైనట్టు వెల్లడైంది. అంతేకాక వీటిల్లో థాలేట్స్, భారీ లోహాలు అధికంగా ఉన్నట్టు తేలింది.

41.3 %
నమూనాలు రసాయన లక్షణాల పరీక్షలలో విఫలమయ్యాయి

3.3 %
నమూనాల్లో థాలేట్స్ స్థాయి అధికంగా ఉంది.

12.4 %
నమూనాలు రసాయన, థాలేట్స్ పరీక్షల్లో విఫలం

7.4 %
నమూనాలు మంటలు వ్యాప్తి చెందే పరీక్షల్లో విఫలమయ్యాయి

2.5%
నమూనాలు రసాయన, మంటల వ్యాప్తి చెందే పరీక్షలలో విఫలం

ఈ బొమ్మల్లో ఉండే రసాయనాలను, భౌతిక భద్రతా ప్రమాణాలను క్యూసీఐ పరీక్షించింది. అంతేకాక బలమైన లోహాలు ఏ మేర ఉన్నాయో తనిఖీ చేసింది.

క్యూసీఐ పరీక్షల ఫలితాల్లో చాలా బొమ్మలలో హానికరమైన రసాయనాలు ఉన్నట్టు గుర్తించింది.

సంస్కృతిని ప్రతిబింబిస్తున్నాయి. ఉత్తరం నుంచి దక్షిణం, ఈశాన్యం వరకు బొమ్మలన్నీ తమ తమ స్థానిక సాంప్రదాయాలకు అనుగుణంగా ఉంటున్నాయి.

కళాకారుల్లో సరికొత్త ఆశలు

భారతీయ బొమ్మలు గొప్ప సాంస్కృతికతను కలిగి ఉన్నాయి. కానీ ఈ బొమ్మలకు సరియైన వేదిక లేదు. భారతీయ బొమ్మలకు అవసరమైన వేదికను అందించేందుకు, కేంద్ర ప్రభుత్వం పలు రకాల చర్యలను తీసుకుంటోంది. సాంప్రదాయ బొమ్మలకు, సాంకేతికతను, నూతనావిష్కరణలను జత చేస్తోంది. దీని కోసం నెల రోజుల పాటు టాయ్‌కాథన్‌ను నిర్వహించింది. అదేవిధంగా దేశంలో తొలి బొమ్మల ప్రదర్శన(టాయ్ ఫెయిర్)ను కూడా ఫిబ్రవరిలో చేపట్టింది. కాన్పూర్ నుంచి రాజస్తాన్ వరకున్న బొమ్మల తయారీ కళాకారులకు ఈ ప్రదర్శన సరికొత్త ఆశను అందించింది. ఇలాంటి కార్యకలాపాలు దేశవ్యాప్తంగా

ప్రపంచ బొమ్మల మార్కెట్‌లో భారత్ సత్తా

85%

ప్రపంచవ్యాప్తంగా ఎగుమతి అవుతోన్న బొమ్మలలో చైనా వాటా. ఈ జాబితాలో యూరోపియన్ యూనియన్ రెండో స్థానంలో ఉంది.

₹7 లక్షల కోట్లు

ప్రపంచ బొమ్మల పరిశ్రమ విలువ. 2025 నాటికి ఈ పరిశ్రమ విలువ రూ.9.5 లక్షల కోట్లకు పెరుగుతుందని అంచనా.

0.5%

ప్రపంచ బొమ్మల మార్కెట్లో భారతీయ వాటా. కేవలం రూ.45 కోట్లతో ఈ శాతానికి పరిమితమైంది.

ప్రతీ సంవత్సరం భారత్‌లో రూ.3,500 కోట్ల నుంచి రూ.4,500 కోట్ల వరకు విలువైన బొమ్మలు అమ్ముడవుతున్నాయి. ఈ అమ్మకాల్లో భారత్‌లో తయారవుతోన్న బొమ్మల వాటా కేవలం 15 శాతంగానే ఉంది. మిగిలిన బొమ్మలు ఇతర దేశాల నుంచి దిగుమతి అవుతున్నాయి.

లెగో, మాటెల్ బ్రాండ్లు ప్రపంచవ్యాప్తంగా అతిపెద్ద బొమ్మల బ్రాండ్లుగా ఉన్నాయి. టాప్‌లో ఉన్న పలు బొమ్మల బ్రాండ్ల పరిశ్రమలు చైనాలోనే ఉన్నాయి.

ప్రపంచ బొమ్మల మార్కెట్ ఐదు శాతం వరకు పెరుగుతుందని అంచనాలున్నాయి. అదేవిధంగా భారత మార్కెట్ కూడా 10–15 శాతం పెరుగుతుందని తెలుస్తోంది. ఈ పెరుగుదల అంచనాలతో, భారత్ బొమ్మల పరిశ్రమలో తన వాటాను పెంచుకోవాలనుకుంటోంది.

ప్రపంచ బొమ్మల మార్కెట్‌లో భారత్ వాటాను పెంచాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. 2024 నాటికి ఈ మార్కెట్‌ను రూ.2,800 కోట్లకు చేర్చాలని ప్రయత్నిస్తోంది.

ఉన్న స్థానిక తయారీదారులను ప్రోత్సహిస్తాయని రాజస్తాన్‌కు చెందిన రాజేంద్ర కుమ్హార్ చెప్పారు. ''స్వావలంబన భారత్, వోకల్ ఫర్ లోకల్ కార్యక్రమాల కింద, సాంప్రదాయ బొమ్మల తయారీదారులు లబ్ధి చెందుతారు. భారత్‌కు ఇది ఎంతో ముఖ్యం. మన సాంప్రదాయ బొమ్మలు మన సంస్కృతిని, సాంప్రదాయాలను కాపాడటానికి సాయం చేస్తాయి. విదేశీ బొమ్మల నుంచి మన దేశాన్ని ఇవి రక్షిస్తాయి'' అని కుమ్హార్ చెప్పారు. ఈ టాయ్ ప్రదర్శన మధ్య ప్రదేశ్ ఇండోర్‌కు చెందిన బొమ్మల తయారీదారి జితేంద్రకు కూడా సరికొత్త ఉత్సాహాన్ని అందించింది. రీసైకిల్ చేసిన తోలును బొమ్మల తయారీకి వాడుతున్నారు జితేంద్ర. ఈ టాయ్ ఫెయిర్ తమ లాంటి కళాకారులకు తమ ప్రతిభను ప్రదర్శించేందుకు ఒక గొప్ప వేదికగా నిలిచిందని జితేంద్ర పేర్కొన్నారు. స్థానిక బొమ్మలను ప్రధాన మార్కెట్లోకి తీసుకెళ్లడానికి ఇది ఒక సమర్థవంతమైన మార్గంగా ఉందని చెప్పారు.

ఆరోగ్యకరమైన పిల్లల కోసం స్థానిక బొమ్మలు

బొమ్మలే పిల్లలకు తొలి స్నేహితులు. ఇవి కేవలం పిల్లల్ని అలరించడమే





ఉత్తరప్రదేశ్

సాంప్రదాయ బొమ్మలకు వారణాసి పెట్టింది పేరు. అంతర్జాతీయ నిబంధనలకు అనుగుణంగా బొమ్మలను తయారు చేసేందుకు గ్రేటర్ నోయిడా, సహారన్‌పూర్ సిద్ధమయ్యాయి.

వారణాసి | గ్రేటర్ నోయిడా | సహారన్‌పూర్

మధ్యప్రదేశ్

ఇండోర్‌లో 1000 ఎకరాల భూమిని గుర్తించారు. భోపాల్‌కు దగ్గర్లో ఉండటం వల్ల బుద్ని ప్రజలు కూడా లబ్ధి పొందనున్నారు.

ఇండోర్ | భోపాల్ | బుద్ని

ఆంధ్ర ప్రదేశ్

ఏటికొప్పాక, కొండపల్లి ప్రాంతాలు చెక్క బొమ్మలకు ప్రసిద్ధి. ఇవి గ్రామీణ భారతాన్ని ప్రతిబింబిస్తున్నాయి.

ఏటికొప్పాక | కొండపల్లి | కడప

గుజరాత్

తన వ్యాపారాలతో ప్రఖ్యాతి గాంచిన గుజరాత్ ప్రాంతం, బొమ్మల తయారీ కేంద్రంగా మారబోతుంది.

పఠాన్ | సాగర్పూర్



బిహార్

సిక్కి గడ్డితో తయారు చేసిన బొమ్మలకు ఇక్కడ ప్రత్యేకమైన గుర్తింపు ఉంది.

దర్భంగా | సిక్కి

తెలంగాణ

400 ఏళ్ల పురాతన సాంప్రదాయాన్ని కలిగి ఉన్న, జంతు, పక్షి బొమ్మలను మృదువైన చెక్కలతో నిర్మల్‌లో తయారు చేస్తున్నారు.

నిర్మల్

లడఖ్

కేంద్ర పాలిత ప్రాంతంలో బొమ్మల క్లస్టర్లతో, ప్రభుత్వం స్థానిక బొమ్మలకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తేవాలని సిద్ధమైంది.

లడఖ్

పుదుచ్చేరి

పర్యావరణ హితమైన బొమ్మలతో పుదుచ్చేరి, ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందేందుకు సిద్ధమైంది.

పుదుచ్చేరి

హిమాచల్ ప్రదేశ్

ప్రముఖ పర్యాటక గమ్యస్థానం, హిమాచల్ ప్రదేశ్ బొమ్మలు ప్రపంచవ్యాప్తంగా పేరును సంపాదించుకుంటున్నాయి.

షిమ్లా



త్రిపుర

త్రిపుర ప్రత్యేకత వెదురుతో బొమ్మలను తయారు చేయడం.

అగర్తల

రాజస్తాన్

లక్కతో చేసిన బొమ్మలు, తోలు బొమ్మలు రాజస్థాన్ నుంచి ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యం సంపాదించాయి. వాటి ఉత్పత్తిని పెంచేందుకు ప్రస్తుతం దృష్టి పెట్టారు.

చిత్తోర్గఢ్ | ఉదయ్‌పూర్ | కత్పుట్లి నగర్



నాగాలాండ్

సాంస్కృతిక పరంగా ఎంతో గొప్ప ప్రాంతమైన నాగాలాండ్, బొమ్మల తయారీలో తనకంటూ ఒక కథను లిఖిస్తోంది.

నాగాలాండ్

జార్ఖండ్

జార్ఖండ్‌లో తయారు చేసే చెక్కతో, బంకమట్టితో చేసిన బొమ్మలు ఇప్పుడు ప్రపంచ గుర్తింపును పొందేందుకు సిద్ధమయ్యాయి.

ధన్బాద్

కర్నాటక

చెన్నపట్న దేశంలోనే తొలి బొమ్మల క్లస్టర్. ఇక్కడి బొమ్మలు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందాయి.

చెన్నపట్న | కిన్నాల్

కేరళ

వ్యాపార రాజధానిగా ఉన్న కేరళలోని ఎర్నాకుళం ఇప్పుడు బొమ్మల ఉత్పత్తి కేంద్రంగా పేరు పొందనుంది.

ఎర్నాకుళం



ఒడిశా

మయూర్‌భంజ్ అనే ప్రాంతం ఇత్తడి, లోహానికి చెందిన హస్తకళలకు ప్రసిద్ధి చెందింది. ఇది ఇప్పుడు బొమ్మల హబ్‌గా అభివృద్ధి అవుతోంది.

మయూర్‌భంజ్

సిక్కిం

మృదువైన బొమ్మలను తయారు చేయడంలో 60 ఏళ్లకి పైగా సాంప్రదాయం కలిగి ఉన్న సిక్కిం, ఇప్పుడు ప్రపంచ దృష్టిని ఆకర్షించడానికి సిద్ధమైంది.

మహారాష్ట్ర

సవంత్వాది

ఈ ప్రాంతం నుంచి చెక్కతో తయారు చేసిన బొమ్మలు బాగా ప్రాచుర్యం సంపాదించాయి. బొమ్మల క్లస్టర్‌తో ఇప్పుడు కొత్త ఉద్యోగావకాశాలు కూడా వస్తాయి.

అస్సాం

అస్సాం టెడ్డీ బేర్‌ల ఉత్పత్తికి కేంద్రమనే చెప్పొచ్చు. ఇది ఇప్పుడు బొమ్మల క్లస్టర్‌తో కొత్త గుర్తింపును పొందుతోంది.

తమిళనాడు

తంజావూర్

తంజావూర్ బొమ్మలు, డ్యాన్సింగ్ బొమ్మలుగా బాగా పేరుపొందాయి. పిల్లలలో, పెద్దలలో కూడా ఈ బొమ్మలు బాగా ప్రాచుర్యం సంపాదించాయి.

ప్రభుత్వ కార్యక్రమాలు

- వాణిజ్య మంత్రిత్వ శాఖ, పరిశ్రమ, అంతర్గత వాణిజ్య ప్రోత్సాహకాల విభాగం డేటా ప్రకారం, భారత్‌లో 400 కుటీర, చిన్న, మధ్య తరహా సంస్థలు(ఎంఎస్ఎంఈలు) బొమ్మల తయారీలో పాల్గొంటున్నాయి. వీటిలో 75 శాతం కుటీర సంస్థలు కాగా, 22 శాతం చిన్న, మధ్య తరహా సంస్థలు. మిగిలిన 3 శాతమే పెద్ద యూనిట్లుగా ఉన్నాయి.

- బొమ్మల పరిశ్రమలో రెండు వైపుల నుంచి ప్రభుత్వం తన కార్యకలాపాలను చేపడుతోంది. ఒకటి, స్థానిక బొమ్మల తయారీ పరిశ్రమను మెరుగుపర్చడం, రెండు భారతీయ మార్కెట్‌లో విదేశీ బొమ్మలతో పోటీ పడేలా అవసరమైన మార్కెట్‌ను కల్పించడం. జనవరి–ఫిబ్రవరి కాలంలో, టాయ్‌కాథన్‌ను భారత్‌లో మొదటిసారి నిర్వహించారు. ఆ తర్వాత ఫిబ్రవరి 27 నుంచి మార్చి 4 వరకు దేశంలో తొలిసారి బొమ్మల ప్రదర్శన(టాయ్ ఫెయిర్)ను నిర్వహించారు.

- పిల్లల ఆరోగ్యానికి బొమ్మలు హానికరం కాదంటూ బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్(బీఐఎస్) నుంచి కంపెనీలు ధ్రువీకరణ పత్రాన్ని పొందాల్సి ఉంది. భారత్‌లో తయారయ్యే చేతివృత్తులు, జీఐ టాయ్‌లకు ఈ ధ్రువీకరణ నుంచి మినహాయింపు ఉంది.

- విదేశీ బొమ్మలపై విధించే దిగుమతి సుంకాన్ని కూడా పెంచింది. ఈ నిర్ణయం వల్ల స్థానికంగా తయారయ్యే బొమ్మలను కాపాడవచ్చు.

కాకుండా, వారికి జీవిత పాఠాలను కూడా నేర్పుతాయి. ఇది అందరికీ తెలిసిందే. విదేశాల నుంచి వచ్చిన బొమ్మలతో భారతీయ బొమ్మలు మన మార్కెట్‌లో తమ స్థానాన్ని కోల్పోయాయి. దిగుమతి చేసుకునే బొమ్మలు కేవలం భారతీయ బొమ్మల పరిశ్రమను దెబ్బతీయడమే కాకుండా, పిల్లల ఆరోగ్యానికి హానికరంగా నిలుస్తున్నాయి. సుమారు 67 శాతం దిగుమతి చేసుకునే బొమ్మలు క్వాలిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా(క్యూసీఐ) పరీక్షలలో విఫలమయ్యాయి. అంతేకాక మన దేశ మార్కెట్‌లో ఉన్న 85 శాతం బొమ్మలు దిగుమతి చేసుకునేవే. అది కూడా ఎక్కువగా మన సరిహద్దులో ఉన్న దేశాల నుంచే దిగుమతి చేసుకుంటున్నాం. నివేదికల ప్రకారం, 45 శాతం మృదువైన బొమ్మలలో థాలేట్స్ ఆమోదయోగ్యమైన స్థాయిల కంటే అత్యధికంగా ఉండి, క్యాన్సర్‌కు కారణమవుతాయని తెలిసింది. అంతేకాక దిగుమతి చేసుకునే బొమ్మల్లో భారీ లోహాలు కూడా అధికంగా ఉంటున్నాయని, అవి పిల్లల ఆరోగ్యానికి ప్రమాదకరంగా మారుతున్నట్లు క్యూసీఐ నివేదికల్లో వెల్లడైంది. ఈ పరిస్థితుల్లో మన సాంప్రదాయ బొమ్మలు మరింత కీలకంగా మారాయి. ఇవి కేవలం మన దేశం సాంస్కృతిని, సమాజాన్ని కాపాడటమే కాకుండా.. పిల్లలకు, పర్యావరణానికి ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందిస్తున్నాయి.

ప్రపంచ మార్కెట్‌లో సంచలనానికి సిద్ధమవుతోన్న భారతీయ బొమ్మలు

ఇప్పటి వరకు ప్రపంచ బొమ్మల పరిశ్రమ రూ.7 లక్షల కోట్లకు పైగా ఉంది. దీనిలో భారత్ వాటా కేవలం 0.5 శాతానికే పరిమితమైంది. 2025 నాటికి, ప్రపంచ బొమ్మల మార్కెట్ రూ.9.50 లక్షల కోట్లకు పెరుగుతుందని అంచనాలున్నాయి. దేశీయంగా బొమ్మల మార్కెట్‌లో 85 శాతం దిగుమతి చేసుకునేవే. మన మార్కెట్‌లో కూడా భారతీయ బొమ్మల వాటా కేవలం 15

శాతంగానే ఉంది. స్థానిక బొమ్మలను పెంచడం ఇప్పుడు కీలకంగా మారింది. ప్రపంచవ్యాప్తంగా 14 ఏళ్ల కంటే తక్కువ వయసున్న జనాభాలో మూడింట ఒక వంతు భారత్‌లోనే ఉన్నారు. ఈ జనాభా స్థానిక తయారీదారులకు కేవలం సవాలుగా నిలవడమే కాకుండా, సరికొత్త అవకాశాలను వారి ముందు ఉంచుతోంది.అదేవిధంగా ప్రపంచ మార్కెట్‌లో భారతీయ వాటాను రూ.2,800 కోట్లకు పెంచేందుకు కూడా మన బొమ్మల తయారీదారులకు సత్తా ఉంది. స్వావలంబన బారత్, 'వోకల్ ఫర్ లోకల్'ను కలుపడంతో ప్రపంచ మార్కెట్‌లోకి భారతీయ బొమ్మలను తీసుకెళ్లేందుకు వీలవుతుంది.

దేశంలోనే తొలి టాయ్ ఫెయిర్, టాయ్‌కాథన్

భారత్‌లో బొమ్మల పరిశ్రమను మళ్లీ పునరుద్ధరించడానికి చాలా కారణాలున్నాయి. బొమ్మల ప్రాముఖ్యతను తెలియజేయడానికి మొట్టమొదటిసారి ప్రభుత్వం పునరుద్ధరణ దిశగా కార్యకలాపాలను చేపడుతోంది. బొమ్మలు తయారు చేసే కళాకారులకు సరియైన వేదికలు అందించడం, వాటిపై వారి ప్రతిభను, కళను ప్రదర్శించడం వంటి పలు నిర్మాణాత్మక చర్యలను చేపడుతోంది.

బొమ్మలకు భారత్‌ను ప్రపంచ కేంద్రంగా మార్చాలనే లక్ష్యంతో, టాయ్ ఫెయిర్‌ను ప్రభుత్వం నిర్వహించింది. ఈ ఫెయిర్ దేశవ్యాప్తంగా ఉన్న బొమ్మల తయారీదారులను, కొనుగోలుదారులను, డిజైనర్లను, టీచర్లను ఒకే వేదికపైకి చేర్చింది. మొత్తం పరిశ్రమ అభివృద్ధికి అవసరమైన వాతావరణాన్ని అందించింది. ప్రపంచ మార్కెట్‌కు మన బొమ్మలను తీసుకు వెళ్లేందుకు ప్రభుత్వం ఈ సన్నాహాలు చేస్తోంది. దేశంలో తొలి టాయ్ ఫెయిర్‌ను ఫిబ్రవరి 27 నుంచి మార్చి 4 మధ్య నిర్వహించారు. ఈ ఫెయిర్‌లో 1,200 మందికి పైగా ప్రదర్శకులు, కళాకారులు, బహుళ జాతీయ కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు. తొలుత మార్చి 2 వరకే ఈ ఫెయిర్‌ను నిర్వహించాలని ప్రభుత్వం అనుకుంది.

బొమ్మలు పిల్లలకి అనంతమైన ఆనంద ప్రపంచాన్ని అందజేస్తాయి. ఇదే భారతీయ ఆటలకున్న ప్రత్యేకత. బొమ్మలలో విజ్ఞానం ఉంటుంది. సైన్స్, వినోదం, మానసిక సంబంధమైన అంశాలూ కలిసి ఉంటాయి.

- ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ



కానీ ఈ ఫెయిర్‌కి వస్తోన్న డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకుని మరో రెండు రోజులు పాటు బొమ్మల ప్రదర్శనను పొడిగించింది. 2021లో టాయ్‌కాథన్‌ను కూడా ప్రభుత్వం నిర్వహించింది. జనవరి 5 నుంచి ఫిబ్రవరి 25 వరకు టాయ్‌కాథన్‌ను ప్రభుత్వం నిర్వహించింది. ఈ టాయ్‌కాథన్ లక్ష్యం భారతీయ విలువల ఆధారంగా వినూత్నమైన బొమ్మలను రూపొందించడం. అదేవిధంగా పిల్లలలో సానుకూల దృక్పథాన్ని, మంచి విలువలను తీసుకురావడం. 12 లక్షల మందికి పైగా యువత, టీచర్లు, నిపుణులు ఈ టాయ్‌కాథన్‌లో నమోదు చేసుకుని పాల్గొన్నారు. 7,000కు పైగా భిన్నమైన ఆలోచనలను, అభిప్రాయాలను టాయ్‌కాథన్ ద్వారా ప్రభుత్వం ముందుకు తెచ్చారు.

స్వావలంబన సాధించడం కోసం కీలక నిర్ణయం తీసుకునేందుకు.. టాయ్‌కాథన్–2021ని విద్యా మంత్రిత్వ శాఖ, మహిళా, పిల్లల అభివృద్ధి మంత్రిత్వ శాఖ, చేనేత మంత్రిత్వ శాఖ, వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ, కుటీర, చిన్న, మధ్య తరహా సంస్థల మంత్రిత్వ శాఖ, సమాచార, ప్రసారాల మంత్రిత్వ శాఖ, ఆల్ ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్‌లు కలిసి ఆవిష్కరించాయి.

అధ్యాపకులను, విద్యార్థులను, కాలేజీలను, డిజైన్ నిపుణులను, బొమ్మల నిపుణులను, అంకుర సంస్థలను ఒక వేదికపైకి తీసుకొచ్చేందుకు ఒక ప్రత్యేకమైన హ్యాకథాన్ ఇది. భారతీయ విలువలు, సాంప్రదాయాలు, సాంస్కృతిక, దేశ వీర యోధులను ప్రతిబింబిస్తూ బొమ్మలను, ఆటలను ఎలా తయారు చేయాలో ఈ టాయ్‌కాథన్‌లో తమ అభిప్రాయాలను పంచుకున్నారు.

అన్ని వయసుల వారు చాలా సంతోషంగా బొమ్మల ద్వారా నేర్చుకునేలా నిర్వహించిన తొలి ఫెయిర్ ఇదే కావడం విశేషం. ఈ ఫెయిర్ ఉల్లాసాన్ని,ఉత్సాహాన్ని, విజ్ఞానాన్ని, స్థానిక విద్యా పరమైన బొమ్మలను, ఎలక్ట్రానిక్ బొమ్మలను పిల్లలకు, పెద్దలకు అందించింది. ఈ బొమ్మలు కేవలం పలు రకాలుగా పిల్లల్ని అలరించడమే కాకుండా.. ప్రపంచ ఉత్పత్తులతో పోటీ పడేలా ఇవి ఉన్నాయి. బొమ్మల ద్వారా ఎంత సులభంగా నేర్చుకోవచ్చో, ఏ మేర పిల్లల్ని ఇవి అలరిస్తాయో నిపుణులు చెప్పారు. వినోదభరితమైన సెషన్లను నిర్వహించారు. ఈ టాయ్‌కాథన్‌లో పెట్టుబడిదారులు, దిగుమతిదారులు, స్థానిక పారిశ్రామిక వేత్తలు, కుటీర, చిన్న, మధ్య తరహా సంస్థలు పాలుపంచుకున్నాయి. 1000కి పైగా భారతీయ సంస్థలు దీనిలో భాగమయ్యాయి. బొమ్మల తయారీలో వారి

డిజిటల్ ఆటల్లో స్వావలంబనపై దృష్టి

తన కొడుకు ఆన్‌లైన్ ఆటలకు బాగా బానిసయ్యాడని, ఎలా మాన్పించాలని ఒకసారి 'పరీక్షా పే చర్చ' కార్యక్రమంలో ఒక తల్లి ప్రధాన మంత్రిని అడిగారు. "పబ్‌జీ గురించి కాదుగా? మీరు మాట్లాడేది అని ప్రధాన మంత్రి ఆమెను ఎదురు ప్రశ్నించారు. '' సమస్య, పరిష్కారం కూడా ఇదే. పిల్లల్ని మొబైల్ గేమ్స్ నుంచి బయట పడేయలేకపోతున్నాం. అందుకు పిల్లల్ని 'ప్లే స్టేషన్ నుంచి ప్లే ఫీల్డ్'కి మార్చాల్సి ఉంది." అని అన్నారు.

ఆన్‌లైన్ ఆటలకు పిల్లలు బానిసగా మారడానికి, ఆన్‌లైన్ ఆటలకు వున్న మార్కెట్టును అర్థం చేసుకోవడానికి ఇది ఒక మంచి ఉదాహరణ అని అన్నారు. సాధారణంగా 98 శాతం నుంచి 99 శాతం డిజిటల్, వర్చ్యువల్ రియాల్టీ ఆటలను విదేశీ దేశాల కంపెనీలే తయారు చేస్తున్నాయి. డిజిటల్ గేమింగ్ రంగంలో కూడా మన దేశాన్ని స్వావలంబన దిశగా మార్చేందుకు ప్రభుత్వం పనిచేస్తోంది. అదేవిధంగా ప్రపంచ మార్కెట్‌లో కూడా మన డిజిటల్ గేమింగ్ రంగాన్ని నిలబెట్టాలని ప్రయత్నిస్తోంది. ఈ మేరకు ఫిబ్రవరి 2020న ప్రధాన మంత్రి ఒక నిపుణుల కమిటీని ఏర్పాటు చేశారు. ఈ నిపుణుల కమిటీలో డాక్టర్ పరాగ్ మంకికర్, డాక్టర్ ఉన్నత్ శర్మ, పంకజ్ సక్సేల్, డాక్టర్ ఆర్తి ప్రకాశ్, అవి దాస్‌లు ఉన్నారు.

''ఈ కొత్త డిజిటల్ గేమ్స్ భారతీయ సాంస్కృతిని, సాంప్రదాయాలను పిల్లలకు నేర్పేందుకు సాయం చేస్తాయి. భారతీయ చరిత్రను వీటి ద్వారా పిల్లలకు తెలుపవచ్చు. క్యాండీ క్రష్ సాగా లాంటి గేమ్స్‌తో ప్రపంచ మార్కెట్‌లో పోటీ పడేందుకు మన దగ్గర సామర్థ్యాలున్నాయి."అని కమిటీ సభ్యుడైన డాక్టర్ పరాగ్ అన్నారు.

అదే విధంగా ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమం ఇప్పుడెంతో అవసరమని డాక్టర్ ఉన్నత్ పండిట్ అన్నారు. ఈ రంగంలో చాలా వేగంగా పనిచేయాల్సినవసరం ఉందని చెప్పారు. ''నూతనావిష్కరణల సాయంతో పలు రంగాల్లో ఎలా అయితే స్వావలంబన సాధించాలనుకుంటున్నామో, అలాగే డిజిటల్ గేమ్స్‌పైకి కూడా మన దృష్టిని మరలించాల్సి ఉంది." అని అన్నారు.■

ఎందుకంత అవసరం..?

భారత్‌లో ఉన్న డిజిటల్ గేమ్ మార్కెట్‌పై ఒక లుక్కేద్దాం

మొత్తం యూజర్లు	మొత్తం ఆదాయం
26.36 కోట్లు	**81.78** కోట్లు

మూడు రకాల అవకాశాలపై ప్రభుత్వం దృష్టిసారిస్తోంది... అవి

- **పౌరాణిక కథల ఆధారంగా ఆటలు:** డిజిటల్ గేమ్స్‌ను ప్రపంచవ్యాప్తంగా అందరూ ఆడతారు. ముఖ్యంగా హింసాత్మక, ఘర్షణాత్మక ఆటలను ఎక్కువగా ఇష్టపడతారు. ఈ ఆటల నుంచి ఏమీ నేర్చుకోనప్పటికీ పిల్లలు మాత్రం వీటికి బానిసలవుతున్నారు. పంచతంత్ర లాంటి పౌరాణిక కథలకు భారత్‌లో ఎంతో కాల సాంప్రదాయం ఉంది. ఒకవేళ ఈ గేమ్స్‌ను ఈ కథల ఆధారంగా రూపొందిస్తే, కనీసం పిల్లలు కొత్త అంశాలను నేర్చుకోవడానికి వీలవుతుంది.
- **నైతిక విద్య ఆధారంగా ఆటలు:** భారత్ లాంటి దేశాలకు ఎన్నో ఏళ్ల ప్రాచీన సాంప్రదాయం, నాగరికత ఉంది. డిజిటల్ గేమ్స్‌ను ఈ నాగరికత, సాంప్రదాయాలకు అనుగుణంగా తయారు చేస్తే, కనీసం పిల్లలు మన నైతిక విలువలను నేర్చుకుంటారు. ఇప్పటికే అమెరికా, యూరప్‌లో ఈ మేరకు అడుగులు కూడా పడ్డాయి. అక్కడ 500కి పైగా పాఠశాలలో వాస్తవిక జీవిత ఆధారంగా పిల్లలకు గేమ్స్‌ను అందిస్తున్నారు. దీని ద్వారా పిల్లలకి ఏదైనా కొత్తది, మంచిది నేర్పించేందుకు వీలవుతుంది.
- **వర్చ్యువల్ రియాల్టీ ఆటలు:** వర్చ్యువల్ రియాల్టీ ఆటలను వివేకానంద, వీర్ సావర్కర్, శివాజీ లాంటి పాత్రలతో రూపొందిస్తే, వారు చేసిన త్యాగాలు పిల్లలకి తెలుస్తాయి. వారి గురించి పిల్లలు మరింత తెలుసుకునేందుకు ప్రయత్నిస్తారు.

ఇది ఎలా సాధ్యమవుతుంది?

- భారత్‌లో గేమింగ్ పరిశ్రమ, సాఫ్ట్‌వేర్‌లతో భాగస్వామ్యమై పనిచేసే వారిలో నైపుణ్యాలను మెరుగుపర్చాలి.
- డిజిటల్, వర్చ్యువల్ రియాల్టీ గేమ్స్‌లో అంకుర సంస్థలను ప్రోత్సహించాలి. అంతేకాక వారికి అవసరమైన సాయాన్ని, తొలి రోజులలో ఈ సంస్థలు నిలదొక్కుకునేలా ఆసరా అందించాలి.
- డిజిటల్ గేమ్స్, విజ్యువల్ ఎఫెక్ట్స్, యానిమేషన్, కామిక్స్ వంటి వాటి కోసం ఐఐటీ బొంబై సాయంతో నేషనల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీని ఏర్పాటు చేస్తున్నారు.
- డిజిటల్ గేమింగ్ పరిశ్రమ కోసం అవసరమైన మౌలిక వసతులను కల్పించాలి.

ఏడు దశాబ్దాలుగా నిర్లక్ష్యమైన భారత్ బొమ్మల పరిశ్రమను స్వావలంబనగా మార్చే సమయం

ఫిబ్రవరి 27, 2021న భారత్‌లో తొలిసారి బొమ్మల ప్రదర్శనను ప్రారంభించిన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, భారతీయ సంస్కృతి, సమాజాన్ని తెలియజేయడంలో బొమ్మలకున్న ప్రాధాన్యతను వివరించారు. భారతీయ బొమ్మల పరిశ్రమను స్వావలంబనగా మార్చాలని పిలుపునిచ్చారు. ఆయన ప్రసంగంలోని ముఖ్యాంశాలు..

- భారత్‌లో జరుగుతోన్న ఈ తొలి బొమ్మల ప్రదర్శన, కేవలం వ్యాపార, ఆర్థిక కార్యక్రమం మాత్రమే కాదు. ఎన్నో ఏళ్ల క్రీడా సంస్కృతికి, ఆనందానికి మధ్యనున్న సంబంధాన్ని మరింత బలోపేతం చేసే కార్యక్రమం.
- బొమ్మలతో భారత్‌కున్న సృజనాత్మకత సంబంధం చరిత్రాత్మకమైనది. సింధు లోయ నాగరికత, మోహెంజో–దారో, హరప్ప కాలంలో ఉన్న బొమ్మలపై ప్రపంచవ్యాప్తంగా పరిశోధనలు కూడా జరిగాయి. ప్రాచీన కాలంలో, చాలా మంది పర్యాటకులు భారత్‌కు వచ్చారు. మన ఆటలను వారి దేశాలకు పట్టుకుని వెళ్లారు. దీనిలో చెస్ బాగా ప్రాచుర్యం సంపాదించుకున్న క్రీడ. అంతకుముందు దీన్ని భారత్‌లో 'చతురంగ లేదా చదురంగ' పేరుతో ఆడేవారు.
- జీవావరణ శాస్త్రానికి, మానసిక శాస్త్రానికి రెండింటికి మంచి చేసేలా బొమ్మలను తయారు చేయాలని నేను బొమ్మల తయారీదారులను కోరుతున్నాను. బొమ్మల తయారీలో తక్కువ ప్లాస్టిక్‌ను వాడండి. ఈ ఉత్పత్తులను మళ్లీ రీసైకిల్ చేసేలా రూపొందించండి.
- కొత్త జాతీయ విద్యా విధానం కూడా ఆటల ఆధారితంగా, కార్యాచరణ ఆధారిత విద్యా విధానంగా రూపొందింది. పిల్లల్లో సృజనాత్మకతను, తార్కిక ఆలోచనలను పెంపొందించేలా ఈ విద్యా విధానం ప్రత్యేక దృష్టి పెట్టింది.
- బొమ్మల విషయానికొస్తే, భారత్ సాంప్రదాయం, సాంకేతికతలతో మిళితమై ఉంది. ప్రపంచానికి మనం పర్యావరణ హితమైన బొమ్మలను మళ్లీ అందించాల్సి ఉంది.
- భారతీయ బొమ్మల కళాకారులు, సాంప్రదాయాలు ఏడు దశాబ్దాలుగా నిర్లక్ష్యానికి గురయ్యాయి. ఈ నిర్లక్ష్యంతో, విదేశీ బొమ్మలు మన మార్కెట్లను, ఇండ్లను ముంచెత్తాయి.
- భారత దేశంలో పిల్లలు మన హీరోల కంటే ఎక్కువగా విదేశీ నటులను గుర్తు పడుతున్నారు. దీని కోసం మన దేశం ఉద్యమించాలి. మన స్థానిక వాణిజ్యాన్ని విదేశీ బొమ్మలు నాశనం చేశాయి.
- భారతీయ బొమ్మలు కనీసం మన విలువలు, సాంప్రదాయాలు పిల్లలకు నేర్పేలా ఉండాలి. అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా భద్రతా ప్రమాణాలను పాటించాలి. ఈ దిశగా భారత్ పలు కీలక నిర్ణయాలను తీసుకుంటోంది. గతేడాది నుంచి బొమ్మల నాణ్యతను కచ్చితంగా పరీక్షిస్తూ ఉంది. దిగుమతి చేసుకునే ప్రతి బ్యాచ్ బొమ్మల నమూనాలను పరీక్షించాకే అనుమతిస్తోంది.
- 24 కీలక రంగాలలో బొమ్మల పరిశ్రమను కూడా భారత్ చేర్చింది. జాతీయ బొమ్మల కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసింది. దీనిలో బొమ్మల పరిశ్రమను మరింత పోటీకరంగా మార్చేందుకు, భారత్ బొమ్మల పరిశ్రమ స్వావలంబన సాధించేందుకు, భారతీయ బొమ్మలను ప్రపంచ మార్కెట్లకు పరిచయం చేసేందుకు 15 మంది మంత్రులు, వారి విభాగాలు కలిసి పనిచేస్తున్నాయి.

ప్రధాన మంత్రి పూర్తి ప్రసంగాన్ని వినాలంటే ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి

పాత తరానికి సంబంధించిన ప్రతిభను ప్రపంచానికి పరిచయం చేశాయి.

బొమ్మలతో మేధస్సుకు పదును

పిల్లల కళల ప్రపంచానికి బొమ్మలు రెక్కలు తొడుగుతాయి. వారిని అలరించడమే కాకుండా.. వారి మేధస్సుకు పదును పెడతాయి. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, గురుదేవ్ రవీంద్ర నాథ్ టాగూర్ బొమ్మల గురించి అన్న మాటలను గుర్తు చేసుకున్నారు. మంచి బొమ్మ అనేది అసంపూర్ణం, ఎప్పుడైతే పిల్లలతో కలిసి అది ఆట ఆడటం ప్రారంభిస్తుందో అప్పుడే అది సంపూర్ణమైనట్టు లెక్క అని టాగూర్ అన్న మాటలను గుర్తు చేశారు. తన చిన్నప్పుడు ఇంట్లో ఉన్న వాటితోనే బొమ్మలు తయారు చేసే వాడినని టాగూర్ చెప్పినట్టు మోడీ తెలిపారు. ఒకరోజు గురుదేవ్ స్నేహితుల్లో ఒకరు అతిపెద్దదైన, సుందరమైన విదేశీ బొమ్మను తెచ్చారు. అప్పుడు వారి దృష్టంతా ఆట కంటే బొమ్మను ప్రదర్శించడంపైనే ఉందని టాగూర్ అన్నట్టు తెలిపారు. గురుదేవ్ ఈ ఆలోచనే, మన భారతీయ బొమ్మలకు సహాయం చేసేందుకు కీలకంగా మారిందని పేర్కొన్నారు.

బాల్యం వికసించేందుకు, ఆనంద భరితంగా మారేందుకు బొమ్మలనేవి తప్పనిసరి అని ప్రధాన మంత్రి నొక్కి చెప్పారు. అంతేకాక బొమ్మలు

పచ్చీస్



భారత్ గొప్ప ప్రాచీన సాంప్రదాయ ఆటలకు పెట్టింది పేరు. ఆటలను కేవలం వినోదానికి మాత్రమే కాక, మానసిక సామర్థ్యాలను, ఆరోగ్యాన్ని మరింత ఉత్సాహపరచుకునేందుకు ఆడేవారు. మానసిక సామర్థ్యాన్ని పెంపొందే ఆటల్లో ఒకటి 'పచ్చీస్'. దీన్ని తమిళనాడులో 'పల్లంగులి' లాగా ఆడతారు. కర్నాటకలో 'అలి గులి మానే', ఆంధ్ర ప్రదేశ్‌లో 'మాన్ గుంట్లు'గా పిలుస్తారు. చాలా రకమైన చిట్కాలతో ఆడే ఇది ఒక రకమైన ఆట. దక్షిణ భారతదేశం నుంచి ఆగ్నేయాసియా, ప్రపంచవ్యాప్తంగా ఈ ఆట చాలా ప్రసిద్ధి చెందింది.

ఆంధ్రప్రదేశ్ ఏటికొప్పాక బొమ్మలు

లక్క పూతతో తయారు చేసిన ఈ చెక్క బొమ్మలు ఆంధ్ర ప్రదేశ్ విశాఖ పట్నం ఏటికొప్పాకలో బాగా ప్రాముఖ్యం పొందాయి. 400 ఏళ్లకు పైగా చరిత్ర ఈ బొమ్మలకు ఉంది. ఈ బొమ్మల కళను 'లక్కపిడతలు'గా పిలుస్తారు. ఈ చెక్క బొమ్మలు కేవలం ఆధునికమైనవిగా ఉండటమే కాకుండా.. రసాయన రహితంగా కూడా ఉంటాయి. పర్యావరణానికి అనుగుణంగా వీటిని తయారు చేస్తారు. ఈ బొమ్మలు భారతీయ మార్కెట్లతో పాటు విదేశీ మార్కెట్లలో కూడా మంచి పేరును సంపాదించుకున్నాయి. ఏటికొప్పాక బొమ్మలకు 2017లో జియోగ్రాఫికల్ ఇండికేషన్ రిజిస్ట్రీ(జీఐఆర్) నుంచి జియోగ్రాఫికల్ ఇండికేషన్(జీఐ) ట్యాగ్ కూడా వచ్చింది.

పర్యావరణ హితంగా ఉండాలన్నారు. కొత్త విద్యా విధానంలో, బొమ్మలు పిల్లల జీవితంపై చూపే ప్రభావం ప్రశంసనీయంగా ఉంటుందని పేర్కొన్నారు. ఆడేటప్పుడు నేర్చుకోవడం, బొమ్మలు తయారు చేసే విధానం నేర్చుకోవడం, పరిశ్రమలను సందర్శించడం, అన్నీ కూడా ఇప్పుడు వారి పాఠ్యాంశ ప్రణాళికలో భాగంగా చేర్చింది ప్రభుత్వం. భారతీయ గొప్ప సాంప్రదాయాన్ని బొమ్మల ద్వారా పిల్లలకు తెలియజేయడమే ఈ విద్యా విధానం లక్ష్యం.

సాంప్రదాయం, ఆధునికతల మిశ్రమం

సాంప్రదాయాన్ని, ఆధునికతలను కలిపి, యానిమేషన్ రూపంలో తన జానపద కథలను భారత్ యువతరానికి అందిస్తోంది. ఇవి కేవలం సంతోషాన్ని మాత్రమే కాక, భారతీయ సాంప్రదాయాన్ని, సాంస్కృతిని ప్రజలు నేర్చుకునేలా కూడా సాయం చేస్తున్నాయి. దిగుమతి చేసుకునే బొమ్మలు బాగానే ఉన్నప్పటికీ, వీటి ద్వారా నేర్చుకోవడం అనే అంశం చాలా వరకు అంతంతమాత్రమే. సాంప్రదాయ క్రీడలలో మన గొప్ప ప్రాచీన సంపద ఉంటుందని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అన్నారు. ''ఉదాహరణకు 'పచ్చీస్' అనే ఆట మీరు వినే ఉంటారు. దీన్ని తమిళనాడులో 'పల్లంగులి' లాగా ఆడతారు. కర్నాటకలో 'అలి గులి మానే', ఆంధ్ర ప్రదేశ్‌లో 'మాన్ గుంట్లు'గా పిలుస్తారు. చాలా రకమైన చిట్కాలతో ఆడే ఇది ఒక రకమైన ఆట. దక్షిణ భారతదేశం నుంచి ఆగ్నేయాసియా, ప్రపంచవ్యాప్తంగా ఈ ఆట చాలా ప్రసిద్ధి చెందింది. నేడు ప్రతి పిల్లవానికి పాములాట, దానిలోని నిచ్చెనల గురించి తెలిసే ఉంటుంది. కానీ ఇది ''మోక్ష పథం'', ''పరంపాదం" అని పిలుచే మరొక సాంప్రదాయ భారతీయ ఆట అని మీకు తెలుసా. ఈ ఆటలను తాతయ్యలు, నాన్నమ్మలు, అమ్మమ్మలు, పెద్దలు మీ పిల్లలకు తెలియజేయాలని నేను కోరుతున్నానని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ తన రేడియో కార్యక్రమం మన్ కీ బాత్‌లో జూన్ 2020న కోరారు. కొత్త తరానికి మీరు నేర్పించకపోతే ఇంకెవరు నేర్పుతారని అన్నారు. ఇప్పుడు ప్రతీది ఆన్‌లైన్ అయిందని, దీంతో పిల్లలు కూడా ఆన్‌లైన్ ఆటలనే ఆడుతున్నారని, మన పిల్లల కోసం మనం ఏదోకటి చేయాలన్నారు. ఆన్‌లైన్‌గా మారడం కూడా ఒకందుకు మంచిదేనని, మన అంకుర సంస్థలకు, మన యువతరానికి సరికొత్త అవకాశాలను తెచ్చి పెడుతుందని మన్ కీ బాత్‌లో చెప్పారు.

పురాతన కాల సాంప్రదాయాలను, ఆధునికతతో జత జేసేందుకు ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోంది. పిల్లలు మనస్సును

పశ్చిమ బెంగాల్ కృష్ణనగర్‌కు చెందిన బంకమట్టి బొమ్మలు

పశ్చిమ బెంగాల్‌లోని నాదియా జిల్లాకు చెందిన కృష్ణనగర్‌లో చేతితో తయారు చేసిన బంకమట్టి బొమ్మలు ఎక్కువ ప్రసిద్ధి. ఆకర్షణీయమైన రూపురేఖలతో ఉన్న ఈ మట్టిబొమ్మలు, ఇతర బొమ్మలు ప్రజలను బాగా ఆకట్టుకుంటాయి. ఈ బొమ్మలు చాలా ప్రత్యేకమైనవి. స్థానిక నదీతీరాల్లో ఉండే మట్టితో వీటిని తయారు చేస్తారు. బొమ్మల మ్యూజియాల్లో ప్రపంచవ్యాప్తంగా ఈ బొమ్మలను చూడొచ్చు.

వారణాసి చెక్క బొమ్మలు

ఉత్తరప్రదేశ్‌లోని వారణాసి చెక్క బొమ్మలకు పెట్టింది పేరు. కలపకు చెందిన సహజసిద్ధమైన సిరలతో ఈ డిజైన్లను తయారు చేస్తారు. ఈ బొమ్మలను ఎలాంటి సంధులు లేకుండానే రూపొందిస్తారు. ఇవి పిల్లలకు ఆకర్షణీయంగా ఉండటమే కాకుండా.. సురక్షితం కూడా. జీఐ ట్యాగ్ పొందిన తర్వాత, బొమ్మల పరిశ్రమ పలు రెట్లు పెరిగింది. భారత్‌లో వారణాసి అతిపెద్ద బొమ్మల తయారీ ప్రాంతంగా ఉంది.

గెలుచుకునేందుకు వాటికి సరికొత్త అవతారాన్ని తీసుకొస్తోంది. గుజరాత్, రాజస్తాన్‌లోని తోలుబొమ్మలను అక్కడి మతపరమైన కథలు చెప్పేందుకు వాడుతున్నారు. యానిమేషన్‌ను కూడా భారతీయ సాంస్కృతిని పిల్లలకు పరిచయం చేసేందుకు ఉపయోగిస్తున్నారు.

భద్రతకు, స్వయం ప్రతిపత్తికి తీసుకున్న కార్యక్రమం

భారత్ తన బొమ్మలను భారతీయ విలువలకు అనుగుణంగా తయారు చేస్తుంది. ఈ బొమ్మలు ఎంతో మందికి ఉద్యోగావకాశాలను కూడా అందిస్తున్నాయి. అదేవిధంగా భారతీయ సాంస్కృతిని కాపాడుతున్నాయి. పిల్లల నైపుణ్యాల అభివృద్ధికి బొమ్మలు కీలక పాత్ర పోషిస్తున్నాయి. మంచి బొమ్మలు పిల్లలకు చాలా రకాల నైపుణ్యాలను నేర్పిస్తాయి.

కరోనావైరస్ మహమ్మారి సమయంలో ఇండ్లకే పరిమితమైన పిల్లల జీవితాల్లో బొమ్మలు చాలా ముఖ్యమైన పాత్ర పోషించాయి. అదే సమయంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ గాంధీనగర్‌లోని పిల్లల యూనివర్సిటీ, మహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ, విద్యా మంత్రిత్వ శాఖ, ఎంఎస్ఎంఈ మంత్రిత్వ శాఖలతో చర్చలు జరిపారు. ఈ చర్చల్లో పిల్లలకు అందుబాటులో ఉంచే కొత్త బొమ్మల తయారీ గురించి చర్చించారు. బొమ్మల ఉత్పత్తిలో భారత్‌ను ఎలా కేంద్రంగా మార్చాలని మంత్రిత్వ శాఖల నుంచి అభిప్రాయాలు తీసుకున్నారు. భారతీయ భిన్నత్వ సాంప్రదాయాన్ని మరింత మందికి తెలియజేసేందుకు దేశంలో పలు ప్రాంతాల్లో క్లస్టర్లను అభివృద్ధి చేయాలని నిర్ణయించారు. భారత్‌లో పిల్లల జనాభా ఎక్కువగా ఉంది. వీరికి మన బొమ్మల సాంప్రదాయాన్ని పరిచయం చేస్తూ పలు రకాల బొమ్మలను అందివ్వొచ్చు. ఈ అంశాలన్ని భారత్ బొమ్మల పరిశ్రమకు అనుకూలంగా ఉన్నాయని, ప్రపంచ బొమ్మల మార్కెట్‌లో మన సహకారం పెరుగుతుందనడంలో ఎలాంటి సందేహం లేదని అన్నారు. మన నీతి శాస్త్రం 'వోకల్ ఫర్ లోకల్' అనే నినాదంతో, బొమ్మల పరిశ్రమను స్వావలంబన దిశగా మార్చాలని నిర్దేశించుకున్నారు. పాలసీ విధానాలతో ఈ దిశగా అడుగులు కూడా వేస్తున్నారు.

వందేళ్ల క్రితం మహాత్మాగాంధీ సహాయ నిరాకరణోద్యమాన్ని ప్రారంభిస్తూ.. మన దేశ ప్రజలు తమ ఆత్మ అభిమానం, సత్తా ఏంటో తెలుసుకోవాలని పిలుపునిచ్చారు. ఇప్పుడు బొమ్మల పరిశ్రమ వంతు వచ్చిందని, దాని బలాన్ని తెలుసుకుని, స్వావలంబన దిశగా మారాలని

చెన్నపట్న: కర్నాటకలో బొమ్మల సాంప్రదాయానికి 300 ఏళ్లు

కర్నాటకలోని చెన్నపట్నలో తయారు చేసే బొమ్మలు, అదే ఊరి పేరుతో పిలుస్తారు. ఈ బొమ్మలకు 300 ఏళ్ల చరిత్ర ఉంది. ఈ ప్రాంతంలో బొమ్మల తయారీ మూలాలు టిప్పు సుల్తాను కాలం నాటివి. ఈ బొమ్మలు ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యం పొందాయి. పిల్లలు వీటిని అమితంగా ఇష్టపడతారు.

తంజావూరు: డ్యాన్సింగ్ బొమ్మలు

గుండ్రటి తలతో చూడముచ్చటగా ఉండే ఈ బొమ్మలు మన భారతీయ సాంప్రదాయంలో భాగంగా ఉంటున్నాయి. మందమైన ఓ విధమైన ఎరుపు రంగుతో వీటిని తయారు చేస్తారు. తమిళ సంస్కృతిలో వీటి ప్రస్తావించారు. ఈ బొమ్మలు తమిళనాడులోని తంజావూర్‌లో పుట్టాయి. ఈ బొమ్మల తల, వాటి శరీర భాగం కంటే పెద్దదిగా ఉంటుంది. మనం ఈ బొమ్మలను ముట్టుకుంటే చాలు తల ఎగురుతూ ఉంటుంది. ఈ బొమ్మలు కేవలం చిన్న పిల్లలోనే కాదు, పెద్దలకు కూడా మస్తు ఇష్టం. ఈ బొమ్మలకు కూడా జీఐ గుర్తింపు కార్డు ఉంది.

ప్రధాని మోడీ పిలుపునిచ్చారు.

కరోనా వైరస్ కాలంలో, నిత్యావసరం కానీ అన్ని వస్తువులను రద్దు చేశారు. ఇదే భారతీయ బొమ్మలను మరింత ప్రోత్సహించడానికి సరికొత్త అవకాశంగా మారిందని రాంచికి చెందిన మనోజ్ కుమార్ చెప్పారు. మృదువైన బొమ్మలను తయారు చేయడం ప్రారంభించానని, పలువురికి ఉద్యోగావకాశాలను కూడా కల్పిస్తున్నట్టు తెలిపారు. దిగుమతులు రద్దు చేసిన ఆ సమయంలో బొమ్మల రంగంపై దృష్టిసారించడానికి సరియైన సమయం దొరికిందని అన్నారు. 'నేను మృదువైన బొమ్మలను తయారు చేయడం ప్రారంభించాను. పలువురు కళాకారులను కూడా నియమించుకున్నాను. యువతకు ఉద్యోగాల విషయంలో 'వోకల్ ఫర్ లోకల్' అనే ఆలోచన చాలా మంచి సందేశాన్ని ఇస్తుంది. ఈ రంగంలో యువత భాగస్వామ్యమైతే, మరిన్ని అవకాశాలను పొందవచ్చు. "అని కుమార్ అన్నారు. టాయ్ ఫెయిర్, టాయ్‌కాథన్‌ల ఫలితం ఇదేనన్నారు. స్మార్ట్‌ఫోన్లు, కంప్యూటర్లు పెద్ద మొత్తంలో వాడే ఈ రోజుల్లో, భారతీయ కంప్యూటర్ గేమ్ బాగా ప్రాచుర్యం సంపాదించుకుంటుందని పేర్కొన్నారు. అంకుర సంస్థల నుంచి పరిశ్రమల వరకు, విద్యార్థుల నుంచి అధ్యాపకులు, డిజైనర్ల వరకు బొమ్మల రంగాన్ని స్వావలంబన చేయాలని చూస్తున్నారు. ఈ చిన్న సహకారాలే భారతీయ

గేమింగ్, యానిమేషన్‌లో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీని ఏర్పాటు చేసేందుకు... సమాచార, ప్రసారాల మంత్రిత్వ శాఖ ఐఐటీ బొంబైతో జత కట్టింది.

బొమ్మల పరిశ్రమను స్వావలంబనగా మార్చనున్నాయి. ప్రభుత్వం కృషితో 'అందరం జతకట్టి, బొమ్మలను చేద్దాం' అనే నినాదంతో బొమ్మల పరిశ్రమను సరికొత్త స్థాయిలకు తీసుకెళ్లేందుకు పనిచేస్తున్నారు. భారత్ తన స్థానిక బొమ్మలతో ప్రపంచ బొమ్మల మార్కెట్‌లో తుఫాను సృష్టించడానికి సిద్ధమవుతోంది. నూతన భారతావని, సరికొత్త విశ్వాసంతో ముందుకు సాగుతోంది. ■

బలమైన సమాఖ్య నిర్మాణంతో సరికొత్త అభివృద్ధి అవకాశాలు

ప్రపంచ మహమ్మారి కోవిడ్-19కి వ్యతిరేకంగా పోరాడి విజయం సాధించిన తీరు మన దేశ బలమైన సమాఖ్య విధానాన్ని చాటి చెబుతోంది. ఈ మహమ్మారిని విజయవంతంగా అధిగమించిన భారత్, వెంటనే కోలుకుని అభివృద్ధి బాటలో పయనిస్తోంది. భారత్ వృద్ధి కథను సరికొత్త స్థాయికి తీసుకెళ్లేందుకు, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలో ఫిబ్రవరి 20,2021న నీతి ఆయోగ్ పాలక మండలి ఆరవ సమావేశం నిర్వహించింది. ఈ సమావేశంలో వ్యవసాయం, తయారీ, మానవ వనరులు, ఆరోగ్యం, ఆహారం వంటి పలు అంశాలపై చర్చించింది. అంతేకాక క్షేత్ర స్థాయిలో అందించే సర్వీసులపైనా దృష్టిపెట్టింది. భారత అభివృద్ధి పయనంపై ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ మాట్లాడారు. జన్-ధన్ అకౌంట్ల ద్వారా పేదలకు కల్పిస్తోన్న సాధికారికత, టీకాల కార్యక్రమం, ఉజ్వల పథకం, మరుగుదొడ్లు, చౌక గృహాలు వంటి వాటి గురించి చర్చించారు. జల్ జీవన్ పథకం కింద ప్రతి ఇంటికి పంపుల ద్వారా మంచినీటిని అందిస్తున్నట్టు పేర్కొన్నారు. పోషకాహార లోపాన్ని ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నామని, భారత్ నెట్ పథకం కింద దేశవ్యాప్తంగా ఇంటర్నెట్ సౌకర్యాన్ని అందుబాటులోకి తెచ్చినట్టు చెప్పారు.

పాలక మండలి ఏమిటి?

నీతి ఆయోగ్ పాలక మండలి అనేది అంతర్ ప్రాంతాల, విభాగ సంబంధమైన, సమాఖ్య సమస్యలకు సంబంధించిన విషయాలపై చర్చించే ఒక పరిపాలన వేదిక. ఈ పాలక మండలిలో ప్రధాన మంత్రి, రాష్ట్రాల ముఖ్యమంత్రులు, కేంద్ర పాలిత ప్రాంతాల లెఫ్టినెంట్ గవర్నర్లు ఉంటారు. ఈ పాలక మండలి ఆరవ సమావేశం చాలా ప్రత్యేకమైంది. తొలిసారి జమ్ము కశ్మీర్, లడఖ్‌లు కేంద్ర పాలిత ప్రాంతాలుగా ఈ సమావేశంలో పాల్గొన్నాయి. ■

"దేశ పురోగతి సారాంశం ఏమిటంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి కట్టుగా పనిచేస్తూ, ముందుకు సాగడం. సహకార సమాఖ్య విధానాన్ని మేము మరింత అర్థవంతంగా తయారు చేస్తున్నాం. రాష్ట్రాల, జిల్లాల స్థాయిలో పోటీకరమైన సహకార సమాఖ్య విధానాన్ని తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నాం. కరోనా కాలంలో రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్రం కలిసి పనిచేయడంతో ఎలా భారత్‌ను అభివృద్ధి పయనంలో నడిపించామో, ప్రపంచంలో సానుకూల దృక్పథాన్ని కలిగించామో చూడొచ్చు"

ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ

ప్రధాన మంత్రి ప్రసంగంలో ముఖ్యమైన అంశాలు:

- దేశ అభివృద్ధి పయనంలో ప్రైవేట్ రంగం మరింత ఉత్సాహంతో ముందుకు దూసుకెళ్తోంది. ప్రభుత్వ బాధ్యతగా తాము ఈ ఉత్సాహాన్ని గౌరవించి, ఆత్మనిర్భర్ భారత్ ప్రచారంలో ప్రైవేట్ రంగానికి అవకాశాలను అందజేస్తున్నాం.
- ఆత్మనిర్భర్ భారత్ కార్యక్రమం అనేది భారత్ ఎలా అభివృద్ధి చెందాలనే దానికి సంబంధించినది. కేవలం సొంత అవసరాలను మాత్రమే కాక, ప్రపంచ అవసరాలను కూడా తీర్చాలన్నది ఆత్మనిర్భర్ భారత్ ప్రధాన ఉద్దేశ్యం.
- కేంద్ర, రాష్ట్రాల మధ్య విధానాల రూపకల్పనలో మెరుగైన సహకారం అనేది అత్యంత ముఖ్యం. దీనికి తీర ప్రాంత రాష్ట్రాలే ఉదాహరణ. మత్స్య పరిశ్రమను, బ్లూ ఎకానమీని ప్రోత్సహించేందుకు అపరిమిత అవకాశాలు ఉన్నాయన్నారు.
- ప్రభుత్వం పలు రంగాల కోసం పీఎల్ఐ పథకాన్ని కూడా తీసుకొచ్చింది. పలు రంగాల్లో తయారీ సామర్థ్యాలను పెంచేందుకు ఈ పథకం ఉపయోగపడుతుంది.

ప్రపంచ టెలికాం-ఎలక్ట్రానిక్ కేంద్రంగా భారత్

ఐటీ హార్డ్‌వేర్, టెలికాం, ఔషధ రంగంలో భారత్‌ను తయారీ కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కేంద్ర ప్రభుత్వం పలు రకాల నిర్ణయాలను తీసుకుంది. అంతేకాక పిల్లలను సంరక్షించడం, వారి హక్కులను వారికి కల్పించడంపై కూడా నిర్ణయాలను అమల్లోకి తెస్తోంది.

నిర్ణయం: ఐటీ హార్డ్‌వేర్‌కి ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహక(పీఎల్ఐ) పథకం

ప్రయోజనాలు:

- ల్యాప్‌టాప్‌లు, టాబ్లెట్లు, ఆల్–ఇన్–వన్ పీసీలు, సర్వర్లను తయారు చేసే ఐటీ హార్డ్‌వేర్ రంగంలో ఉన్న 5 ప్రపంచ దిగ్గజాలు, 10 దేశీయ కంపెనీలకు ఈ పథకం లబ్ధి చేకూర్చనుంది.
- గ్లోబల్ వాల్యు చెయిన్లతో భాగస్వామ్యం కావడంతో భారత్ ఎలక్ట్రానిక్ సిస్టమ్ డిజైన్, తయారీ(ఈఎస్‌డీఎం)లో ప్రపంచ కేంద్రంగా మారనుంది.
- నాలుగేళ్ల కోసం రూపొందించిన ఈ ప్రతిపాదిత పథకం మొత్తం ఖర్చు సుమారు రూ.7,350 కోట్లుగా ఉంటుంది. ఈ పథకం కింద అర్హత సాధించిన కంపెనీలకు నాలుగేళ్ల పాటు తమకు పెరిగే అమ్మకాల్లో 4 శాతం నుంచి 1 శాతం మధ్యలో ప్రోత్సాహకాలు ఇస్తారు. అయితే ఉత్పత్తులను భారత్‌లోనే తయారు చేయాలి.

నిర్ణయం: టెలికాం, నెట్‌వర్కింగ్ ఉత్పత్తులకు పీఎల్ఐ పథకం ఆమోదం

ప్రయోజనాలు:

- వచ్చే ఐదేళ్లలో రూ.12,195 కోట్ల ఖర్చుతో టెలికాం తయారీకి మరింత ప్రోత్సాహం ఇవ్వాలని ప్రభుత్వం భావిస్తోంది. దీంతో ఉత్పత్తిని రూ.2 లక్షల కోట్లకు పైగా పెంచాలని ప్రయత్నిస్తోంది.
- ప్రపంచ స్థాయి సంస్థల నుంచి భారత్ పెద్ద మొత్తంలో పెట్టుబడులను కూడా ఆకర్షిస్తోంది.
- ఈ పథకం దేశీయ దిగ్గజాలుగా ఉన్న కంపెనీల పరిణామాలను పెంచి, మరిన్ని అవకాశాలను కల్పించి ఎగుమతుల మార్కెట్‌లో వారిని అతిపెద్ద సంస్థలుగా తీర్చిదిద్దనుంది.
- 'మేడిన్ ఇండియా' టెలికాం, నెట్‌వర్కింగ్ ఉత్పత్తుల ఎగుమతులను ఈ పథకం ప్రోత్సహించనుంది.
- రూ.50,000 కోట్ల విలువైన టెలికాం పరికరాల దిగుమతులను తగ్గించేందుకు ఈ పథకం ఉపయోగపడుతుంది.
- భారత్ ఈ పథకంతో తయారీ రంగంలో ఉన్న పోటీతత్వాన్ని మరింత పెంచాలని చూస్తోంది. అంతేకాక రాబోయే ఐదేళ్లలో రూ.2.44 లక్షల కోట్ల ఉత్పత్తితో, సుమారు రూ.2 లక్షల కోట్ల ఎగుమతులను చేరుకోవాలని ప్రయత్నిస్తోంది.
- ఈ పథకం రూ.3,000 కోట్లకు పైగా పెట్టుబడులను, 40 వేలకు పైగా ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగావకాశాలను కల్పించనుంది.

నిర్ణయం: ఔషధ రంగం కోసం ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహకం(పీఎల్ఐ) పథకం

ప్రయోజనాలు:

- ఈ పథకాన్ని 2020–21 ఆర్థిక సంవత్సరం నుంచి 2028–29 ఆర్థిక సంవత్సరం మధ్యకాలం కోసం తీసుకొచ్చారు. దేశంలో అత్యధిక విలువ ఉన్న ఉత్పత్తుల తయారీని పెంచేందుకు ఈ పథకం ఉపయోగపడుతుంది. అలాగే ఎగుమతుల విలువను మరింత పెంచుతోంది.
- వచ్చే ఆరేళ్లలో అంటే 2022–23 నుంచి 2027–28 వరకు మొత్తం అమ్మకాలు రూ.2,94,000 కోట్లకు, మొత్తం ఎగుమతులు రూ.1,96,000 కోట్లకు చేరుకుంటాయని అంచనాలున్నాయి.
- ఈ పథకం ద్వారా వృద్ధి సాధించే ఈ రంగం ప్రత్యక్షంగా 20,000 మందికి, పరోక్షంగా 80,000 మందికి ఉద్యోగాలను కల్పించనుందని అంచనా.

నిర్ణయం: బాల నేరస్తుల చట్టం(బాలల సంరక్షణ, భద్రత) చట్టం, 2015లో మార్పులకు ఆమోదం

ప్రయోజనాలు:

- బాలల సంరక్షణను మరింత బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకోవడం.
- కేసులను సత్వరంగా ముగించేందుకు, జవాబుదారీతనాన్ని తీసుకొచ్చేందుకు జిల్లా కలెక్టర్‌తో పాటు జిల్లా అదనపు మెజిస్ట్రేట్‌కు కూడా బాలలను దత్తత ఇచ్చే అధికారం ఉంటుంది.
- ఈ చట్టాన్ని ఎలాంటి అవాంతరాలు లేకుండా, సాఫీగా అమలు చేసే బాధ్యత కూడా జిల్లా కలెక్టర్లపైనే ఉంటుంది. అదేవిధంగా ఒత్తిడిలో, బాధలో ఉన్న పిల్లల కోసం కూడా పనిచేయాల్సినవసరం ఉంది.

లాక్‌డౌన్‌లో పేద ప్రజలను ఆదుకోవడం

కరోనావైరస్ మహమ్మారితో మూడు వారాల పాటు దేశవ్యాప్తంగా లాక్‌డౌన్ విధించిన సంగతి తెలిసిందే. లాక్‌డౌన్ విధించిన 48 గంటల్లోనే ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రధాన మంత్రి గరీబ్ కల్యాణ్ యోజన(పీఎంజీకేవై)ను ఆవిష్కరించారు. పేద ప్రజల సంరక్షణ, వారి జీవనోపాధికి ఆసరాగా నిలవడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశ్యం.

లాక్‌డౌన్ ప్రకటన వెలువడిన తర్వాత, పేద ప్రజల జీవనోపాధి ముఖ్యమైన సమస్యగా మారింది. బిహార్ సదార్‌కు చెందిన లాలో మంజి, మనోజ్ మంజి, సుందర్ మంజి ఉదాహరణగా తీసుకుంటే.. ఈ ముగ్గురు లాక్‌డౌన్‌తో తీవ్రంగా ప్రభావితమయ్యారు. ఇలా దేశవ్యాప్తంగా ఎందరో కూలీలు లాక్‌డౌన్ ప్రభావంలో పడ్డారు. వారిని ఆదుకోవడం కోసం ప్రభుత్వం చర్యలు తీసుకుంది. లాక్‌డౌన్ ప్రకటించిన కొన్ని గంటల్లోనే ప్రధాన మంత్రి గరీబ్ కల్యాణ్ యోజన(పీఎంజీకేవై)ను ఆవిష్కరించింది. సికందర్పూర్ గ్రామంలో ప్రజా మరుగుదొడ్లను నిర్మించడం ప్రారంభించారు. లాలో కూలీగా పనిచేయగా, మనోజ్ మేస్త్రిగా పనిచేశారు. అలాగే సుందర్ రంగుల వేసేవారు. ఈ ముగ్గురు కూడా పీఎంజీకేవై ద్వారా ఆదాయం సంపాదించుకునే మార్గాన్ని పొంది, వారి ఇంటికి దగ్గర్లోనే ఉపాధి పొందారు. జీవనోపాధి కోసం ఎక్కడికో ఎందుకు వెళ్లాలి అని ఇప్పుడు వారు ప్రశ్నిస్తున్నారు. ఉద్యోగాలు కావాలనుకున్న చాలా మందికి, ప్రభుత్వం పీఎంజీకేవై రూపంలో సాయం చేసింది. అదేవిధంగా ప్రతి కుటుంబానికి అవసరమైన ఆహార ధాన్యాలను సరఫరా చేసింది. లాక్‌డౌన్ కాలంలో ఉచితంగా ఆహార ధాన్యాలు పొందిన వారిలో 80 కోట్ల మంది ఉన్నారు. వారిలో జార్ఖండ్‌కు చెందిన రామ్‌శంకర్ ఠాకూర్ నుంచి, మధ్యప్రదేశ్ అనుప్పూర్‌కు చెందిన అనిత వరకున్నారు.

కోవిడ్ కారణంతో మార్చి 24,2020 నుంచి విధించిన మూడు వారాల లాక్‌డౌన్‌తో ఎక్కడ భారతం అక్కడే స్తంభించిపోయింది. కనీసం పనికి కూడా బయటికి వెళ్లడానికి లేకుండా అయింది. చాలా మంది రోజువారీ కూలీలు, పేదలు, పెద్దవారు, దివ్యాంగుల పరిస్థితి ఈ లాక్‌డౌన్ నిర్ణయంతో అధ్వానంగా మారింది.

మార్చి 26, 2020న ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రధాన మంత్రి గరీబ్ కల్యాణ్ యోజన కింద రూ.2.76 లక్షల కోట్లతో ఉద్దీపన ప్యాకేజీని ప్రకటించారు. ఈ ప్యాకేజీ వెనకున్న ఉద్దేశ్యం పేద ప్రజలను ఈ లాక్‌డౌన్ ఇబ్బందుల నుంచి కాపాడటం, కరోనా వైరస్‌తో పోరాడేందుకు వారికి సాయంగా నిలవడం.

ఈ పథకం కింద ప్రధాన మంత్రి గరీబ్ కల్యాణ్ అన్న

పీఎంజీకేవై మైలురాయిలు, సాధించిన విజయాలు:

- రూ.2.76 లక్షల కోట్ల విలువైన ప్యాకేజీ
- 80 కోట్ల మంది ప్రజలకు ఉచితంగా ఆహార ధాన్యాలు పంపిణీ
- 8 కోట్ల కుటుంబాలకు ఉచితంగా వంట గ్యాస్
- 42 కోట్ల మంది రైతులకు, మహిళలకు, పేద వారికి, పెద్దలకు, అవసరమైన వారికి నేరుగా నగదు బదిలీ

ప్రధాన మంత్రి గరీబ్ కల్యాణ్ ప్యాకేజీ కేవలం ఆహారం మాత్రమే కాక.. అంతకుమించిన సేవలను అందించింది.

ప్రభుత్వ ఆసుపత్రుల్లో, ఆరోగ్య సంరక్షణ కేంద్రాలలో పనిచేస్తోన్న 22 లక్షల మందికి పైగా వైద్య కార్మికులకు రూ.50 లక్షల వరకు బీమా సౌకర్యాన్ని ప్రభుత్వం అందించింది. వైద్య కార్మికులలో పారిశుద్ధ్య కార్మికులు, టెక్నిషియన్లు, పారామెడిక్స్ ఉన్నారు.

పీఎం గరీబ్ కల్యాణ్ అన్న యోజన ద్వారా పేద ప్రజలను ఆదుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది. లాక్‌డౌన్‌తో ఎక్కడికక్కడ నిలిచిపోయిన ఆహార ధాన్యాలను ప్రజలకు చేరవేసింది. ప్రభుత్వం ఈ పథకాన్ని తొలుత జూన్ 2020 వరకే ఆవిష్కరించింది. ఆ తర్వాత దీన్ని నవంబర్ 2020 వరకు పొడిగించింది. దీని కింద 80 కోట్ల మంది పేద ప్రజలకు సాయ పడింది. మొత్తం భారత జనాభాలో వీరు మూడింట రెండు వంతులుగా ఉన్నారు. ఉచితంగా వీరందరికీ ఆహార ధాన్యాలను సరఫరా చేసింది. ఏప్రిల్ నుంచి జూన్ 2020 మధ్య కాలంలో 18.8 కోట్ల మంది లబ్ధిదారులకు 5.43 లక్షల మెట్రిక్ టన్నుల పప్పు ధాన్యాలను అందించింది.

యోజన(పీఎం–జీకేఏవై)ను కూడా ప్రభుత్వం ఆవిష్కరించింది.

ప్రజా పంపిణీ వ్యవస్థ(టీపీడీఎస్) ద్వారా ప్రభుత్వం లబ్ధిదారులందరికీ, నెలకు ఉచితంగా ఒక్కో వ్యక్తికి 5 కేజీల ఆహార ధాన్యాలను అందించింది. ఈ ఆహార ధాన్యాలు ఎన్ఎఫ్ఎస్ఏ కింద తప్పనిసరిగా ఇవ్వాల్సిన వాటి కంటే అదనంగా ఉన్నాయి. ఈ పథకాన్ని కూడా నవంబర్ 2020 వరకు పొడిగించారు. 200 లక్షల మెట్రిక్ టన్నుల కంటే ఎక్కువ ఆహార ధాన్యాలను అందించడం కోసం ప్రభుత్వం రూ.75,000 కోట్లను ఖర్చు పెట్టింది. ■

రైతులకు ప్రయోజనం: పీఎం కిసాన్ యోజన కింద 2020 డిసెంబర్ వరకు మూడు వాయిదాల్లో రూ.2,000 చొప్పున 9 కోట్ల మంది రైతుల ఖాతాల్లోకి ప్రభుత్వం జమ చేసింది.

పేద ప్రజలకు సాయం: 20.60 కోట్ల మంది ప్రధాన మంత్రి జన్–ధన్ యోజన(పీఎంజేడీఐ) మహిళా ఖాతాదారులకు మూడు నెలల పాటు ప్రతి నెలా రూ.500 ఎక్స్‌గ్రేసియాను ప్రభుత్వం ఇచ్చింది. మొదటి వాయిదాలో రూ.10,325 కోట్లను, రెండో వాయిదాలో రూ.10,315 కోట్లను, మూడో వాయిదా కింద రూ.10,312 కోట్లను జమ చేసింది. అదనంగా 2.81 కోట్ల మంది పెద్ద వారికి, వితంతువులకు, దివ్యాంగులకు రెండు వాయిదాల్లో ప్రతి నెలా రూ.500 చొప్పున రూ.2,814.5 కోట్లను జమ చేసింది. 1.82 కోట్ల మంది నిర్మాణ, భవంతుల కార్మికులు ఆర్థిక సాయం కింద రూ.4,987.18 కోట్లను పొందారు.

పీఎం గరీబ్ కల్యాణ్ యోజన కింద 8.5 కోట్ల పేద కుటుంబాలకు ఉచితంగా గ్యాస్ సిలిండర్లు: ఏప్రిల్ నుంచి మే 2020 మధ్య కాలంలో 8.52 కోట్ల పేద కుటుంబాలకు ప్రధాన మంత్రి ఉజ్వల యోజన(పీఎంయూవై) కింద సిలిండర్లను ప్రభుత్వం పంపిణీ చేసింది. అదనంగా జూన్ నెలలో 3.27 కోట్ల పీఎంయూవై ఉచిత సిలిండర్లను లబ్ధిదారులకు అందజేశారు. జూలై 2020లో 1.05 కోట్ల సిలిండర్లను బుక్ చేసుకుంటే, పంపిణీ చేశారు.

అధికారిక రంగంలో ఉన్న తక్కువ వేతన ఉద్యోగులకు సాయం: నెలకు రూ.15,000 కంటే తక్కువగా జీతం సంపాదించే వారిని.. 100 కంటే తక్కువ మంది కార్మికులుండి వారి ఉద్యోగాలు ప్రమాదంలో ఉన్న వ్యాపారాలను ప్రభుత్వం ఆదుకుంది. ఉద్దీపన ప్యాకేజీ కింద జూన్ 2020 వరకు వారి పీఎఫ్ అకౌంట్లలోకి నెలవారీ జీతాల్లో 24 శాతం ఈపీఎఫ్ సహకారాన్ని జమ చేసింది. 0.43 కోట్ల మంది ఉద్యోగులకు రూ.2,476 కోట్ల వరకు ఈపీఎఫ్ సహకారాన్ని ప్రభుత్వమే నేరుగా వారి పీఎఫ్ ఖాతాల్లోకి క్రెడిట్ చేసింది. మార్చి 2020లో 34.19 లక్షల మంది ఉద్యోగులకు రూ.514.6 కోట్లను ఇచ్చింది. ఏప్రిల్‌లో 32.87 లక్షల మంది ఉద్యోగులకు రూ.500.8 కోట్లను జమ చేసింది. అదేవిధంగా మే నెలలో 32.68 లక్షల మంది ఉద్యోగులకు రూ.482.6 కోట్లను, జూన్ నెలలో 32.21 లక్షల మంది ఉద్యోగులకు రూ.491.5 కోట్లను, జూలైలో 30.01 లక్షల మంది ఉద్యోగులకు రూ.461.9 కోట్లను, ఆగస్ట్‌లో 1.77 లక్షల మంది ఉద్యోగులకు రూ.24.74 కోట్లను జమ చేసింది.

ఖాతాలో ఉన్న మొత్తం నుంచి తిరిగి చెల్లించని అడ్వాన్స్‌లో 75 శాతం లేదా 3 నెలల జీతం, ఏది తక్కువైతే దాన్ని ఈపీఎఫ్ఓ సభ్యులు విత్‌డ్రా చేసుకునే అవకాశం: ఈపీఎఫ్ఓ ఖాతా నుంచి తిరిగి చెల్లించని అడ్వాన్స్‌లో నుంచి 75 శాతం మొత్తాన్ని లేదా 3 నెలల మూల జీతాన్ని వెనక్కి తీసుకొనే వెసులుబాటు నుంచి మొత్తంగా 36.05 లక్షల మంది లబ్ధి పొందారు. వీరు రూ.9,543 కోట్లను తమ ఖాతాల నుంచి వెనక్కి తీసుకున్నారు.

బడ్జెట్ 2021-22:

దేశ బాధ్యతలు తీసుకోవడం

కరోనావైరస్ తర్వాత తీసుకొచ్చిన తొలి సాధారణ బడ్జెట్‌లో ప్రభుత్వం ప్రాధాన్యతల ప్రకారం కేటాయింపులు చేసింది. ఈ బడ్జెట్‌పై ప్రజల నుంచి సానుకూల స్పందన వస్తోంది. దేశంలో ఉన్న టాప్ నాయకత్వమంతా ప్రస్తుతం బడ్జెట్ అమలులో తలామునకలై ఉంది. బడ్జెట్ అనేది కేవలం సాంప్రదాయం కోసం తెచ్చింది కాదని, చివరి వ్యక్తి వరకు ఈ ప్రయోజనాలను చేకూర్చలనేదే ప్రభుత్వ లక్ష్యమనే దిశగా పనిచేస్తోంది.

బడ్జెట్‌ను సమర్థవంతంగా అమలు చేయడంలో టాప్ నాయకత్వానికి ప్రాధాన్యం ఇవ్వడం పార్లమెంటరీ ప్రజాస్వామ్య చరిత్రలోనే మొదటిసారి. ఈ బడ్జెట్‌ను కేవలం సంప్రదాయబద్ధంగా చూడకుండా.. చివరి వ్యక్తి వరకు ఈ ప్రయోజనాలు చేకూర్చేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రతి రంగాన్ని బడ్జెట్‌లో ప్రాధాన్యంగా తీసుకున్నారు. క్షేత్ర స్థాయిలోకి బడ్జెట్‌ను తీసుకెళ్లాలన్నది ప్రభుత్వ లక్ష్యం. ప్రభుత్వం ఈ విషయంలో ఎంత కచ్చితంగా ఉందో కూడా ఈ కార్యక్రమాలు వివరిస్తున్నాయి. దేశ అభివృద్ధిలో ప్రతి రంగం కీలక పాత్ర పోషించేలా ప్రభుత్వం చూస్తోంది. బడ్జెట్‌ను సమర్థవంతంగా అమలు చేసేందుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పలు సెమినార్లను నిర్వహిస్తున్నారు. అదేవిధంగా పెట్టుబడుల ఉపసంహరణ, ఆస్తులను నగదుగా మార్చడం వంటి ప్రాధాన్యతలను వివరిస్తున్నారు. ఆరోగ్యం, మౌలిక వసతులు, రక్షణ రంగాల్లో బడ్జెట్‌ను సమర్థవంతంగా అమలు చేయడం వంటి వాటిపై నరేంద్ర మోడీ చర్చిస్తున్నారు. పీఎస్‌యూల ప్రైవేటీకరణను ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ సమర్థించారు. వ్యాపారంలో ఉండటానికి ప్రభుత్వానికి వ్యాపారం లేదని అన్నారు. నగదీకరణ, ఆధునీకత ద్వారా మొత్తం ఆర్థిక వ్యవస్థ సమర్థతను పెంచడంపైనే ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు.

నష్టాల్లో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థల గురించి మాట్లాడిన మోడీ, పన్ను చెల్లింపుదారుల నగదు ద్వారా ఈ సంస్థలకు తాము అండగా నిలుస్తున్నామని తెలిపారు. ఇది ఆర్థిక వ్యవస్థపై పెను భారాన్ని కలుగజేస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఎప్పుడైతే ప్రభుత్వం ఒక ఆస్తిని నగదీకరణ చేయాలనుకుంటుందో, అప్పుడు దాన్ని ప్రైవేట్ రంగంతో భర్తీ చేస్తున్నామని తెలిపారు. ప్రైవేట్ రంగ భాగస్వామ్యాన్ని పెంచి, ప్రభుత్వ రంగ సంస్థలను బలోపేతం చేసేందుకు ఒక ప్రణాళికను కూడా సిద్ధం చేసినట్టు చెప్పారు.

ప్రభుత్వం నిధులను ఎలా సమకూర్చుకుంటుంది?

'కనిష్ట ప్రభుత్వం, గరిష్ట పాలన' ఆలోచనను మరింత ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం పనిచేస్తోంది. ప్రభుత్వ నియంత్రణ కింద అసలు వాడని ఆస్తులు, నిరుపయోగంగా ఉన్న ఆస్తులు దేశంలో చాలా ఉన్నాయని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ చెప్పారు. దీనిని దృష్టిలో పెట్టుకునే ప్రభుత్వం జాతీయ ఆస్తుల నగదీకరణ పైప్‌లైన్‌ను ప్రారంభించినట్టు పేర్కొన్నారు. దీని కింద, ఆయిల్, గ్యాస్, పోర్టులు, విమానాశ్రయాలు, విద్యుత్ రంగాలలో ఉన్న 100 శాతం ఆస్తులను నగదీకరణ చేపట్టాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ఆస్తుల పెట్టుబడుల విలువ రూ.2.5 లక్షల కోట్లుగా ఉంటుందని ప్రభుత్వం అంచనావేస్తోంది.

ఆర్థిక సేవల రంగంలో బడ్జెట్ అమలును సమర్థవంతంగా చేపట్టడంపై ప్రధాన మంత్రి ప్రసంగం

- మా ముఖ్యమైన ప్రాధాన్యత ఏమిటంటే డిపాజిటుదారునికి, పెట్టుబడిదారునికి నమ్మకమైన, పారదర్శకమైన అనుభవాన్ని కల్పించడం.
- దేశంలో ఆర్థిక సేవల రంగంపై ఉన్న ప్రభుత్వ దృష్టి చాలా స్పష్టమైనదిగా ఉంది. ఈ లక్ష్యాన్నే బడ్జెట్ మరింత ముందుకు తీసుకెళ్తోంది.
- సాధారణ వ్యక్తులు కూడా మెరుగైన ఆదాయలు పొందేలా, ప్రభుత్వ ప్రయోజనాలను పేద ప్రజలకు ఉచితంగా పంపిణీ చేసేలా, మౌలిక వసతుల పెట్టుబడులను ప్రోత్సహించేలా మా ప్రాధాన్యతలున్నాయి.
- రైతులు, ఎంఎస్ఎంఈలు, అంకుర సంస్థల ద్వారానే ఆత్మనిర్భర్ భారత్ కల సాకారమవుతుందని మేము గుర్తించాం.

వ్యవసాయ రంగ పరిశోధన, అభివృద్ధిలో ప్రైవేట్ రంగాలు భాగస్వామ్యం కావాలని ప్రధాని పిలుపు:

- 21వ శతాబ్దపు భారత్‌లో వ్యవసాయ ఉత్పత్తిని పెంచేందుకు, పంట పండించిన తర్వాత అవసరమైన చర్యలు అవసరం. అంతేకాక పంటలకు అదనపు విలువను అందించడంతో పాటు ఆహార ప్రక్రియలో విప్లవాన్ని తీసుకురావాల్సి ఉంది.
- ప్రాసెస్ చేసిన ఆహారం కోసం ప్రపంచ మార్కెట్‌లో మన వ్యవసాయ రంగాన్ని విస్తరించాల్సి ఉంది.
- జంతు, పశుసంవర్ధక, డెయిరీ, మత్స్య పరిశ్రమకు ప్రాధాన్యత ఇస్తూ వ్యవసాయ రుణ లక్ష్యాన్ని ప్రభుత్వం రూ.16.50 లక్షల కోట్లకు పెంచింది.

ప్రపంచ నమ్మకాన్ని గెలుచుకున్న భారతీయ వైద్య రంగం

కరోనావైరస్ మహమ్మారి సమయంలో భారత్ తన అనుభవాన్ని, సామర్థ్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పింది. దేశంలో ఉన్న బలమైన వైద్య రంగాన్ని కరోనా కాలంలో ప్రపంచం గుర్తించింది. మన ప్రతిష్టాత్మక వైద్య రంగం, దాని నమ్మకం ప్రపంచవ్యాప్తంగా సరికొత్త స్థాయిలకు చేరుకున్నాయి. కేవలం భారతీయ వైద్యులే కాక, ఔషధాలు, టీకాలు కూడా ప్రపంచంలో సరికొత్త నమ్మకాన్ని చూరగొన్నాయి.

వైద్య రంగంలో సమర్థవంతమైన బడ్జెట్ అమలుపై ప్రధాని ప్రసంగం

- 2021-22లో వైద్య రంగానికి బడ్జెట్ అనూహ్య రీతిలో కేటాయింపులు చేసింది. ప్రతి పౌరునికి ప్రభుత్వం మెరుగైన వైద్య సదుపాయాలను అందిస్తుందనే దానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని నిరూపించింది.
- వైద్య పరికరాల నుంచి ఔషధాల వరకు, వెంటిలేటర్ల నుంచి వ్యాక్సిన్ల వరకు, శాస్త్రీయ పరిశోధన నుంచి నిఘా మౌలిక వసతుల వరకు, డాక్టర్ల నుంచి ఎపిడెమియాలజిస్ట్‌ల వరకు ప్రతి ఒక్కరిపై, ప్రతి దానిపై ప్రభుత్వం దృష్టి పెట్టింది.
- ప్రజారోగ్య ల్యాబోరేటరీల నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేయడానికి ప్రైవేట్ రంగం కూడా పీపీపీ విధానానికి మద్దతు ఇస్తోంది. పీఎం-జేఏవై, జాతీయ డిజిటల్ వైద్య మిషన్, ప్రజల డిజిటల్ వైద్య రికార్డులలో ప్రైవేట్ రంగం భాగస్వామ్యం కలిగి ఉండనుంది.

భారత్‌ను ఆరోగ్యకరంగా ఉంచేందుకు నలువైపుల నుంచి ప్రభుత్వం కృషి: రోగాలను నివారించి, ప్రజల శ్రేయస్సును పెంచేందుకు, పేద ప్రజలకు చౌకైన, సమర్థవంతమైన చికిత్సను అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. వైద్య మౌలిక సదుపాయలలో నైపుణ్యాలను, నాణ్యతను పెంచేందుకు, ఆరోగ్య సంరక్షణ నిపుణులను పెంచేందుకు కూడా ప్రభుత్వం దృష్టి సారించింది. సమయానుగుణంగా అన్ని రకాల అవసరాలను తీర్చేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోంది.

రక్షణ తయారీలో వృద్ధి

ఆయుధాలు, మిలటరీ పరికరాల తయారీలో భారత్‌కు ఎన్నో శతాబ్దాల అనుభవం ఉంది. ప్రస్తుతం భారత్ తన సామర్థ్యాలను, సౌకర్యాలను మరింత పెంచుకోవాలనుకుంటోంది. రక్షణ రంగానికి చెందిన 100 ముఖ్యమైన ఉత్పత్తుల జాబితాను భారత్ సిద్ధం చేసింది. వీటిని నెగెటివ్ జాబితాలో పెట్టింది. అంటే ఈ ఉత్పత్తులను కేవలం స్థానిక పరిశ్రమల సాయంతోనే తయారు చేయాల్సి ఉంటుంది. ఫైళ్లకే పరిమితమైన భారత ఫైటర్ విమానం తేజస్‌ను ప్రభుత్వం ఇంజనీర్లు, శాస్త్రవేత్తల సాయంతో అభివృద్ధి చేసినట్టు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ తెలిపారు. ప్రస్తుతం తేజస్‌లు ఆకాశంలో చక్కర్లు కొడుతున్నట్టు చెప్పారు. గత కొన్ని వారాల క్రితం రూ.48,000 కోట్ల తేజస్‌కు ఆర్డర్లు కూడా దక్కాయని అన్నారు.

రక్షణ రంగంలో బడ్జెట్ అమలు గురించి ప్రధాని ప్రసంగం:

- 2014 నుంచి పారదర్శకత, వ్యాపారాలు తేలికగా నిర్వహించుకోగలగడం(ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్) వంటి వాటితో రక్షణ రంగాన్ని మరింత ముందుకు తీసుకెళ్తున్నాం.
- లైసెన్సింగ్ రద్దు, నియంత్రణలను తీసేయడం, ఎగుమతుల ప్రోత్సాహకాలు, విదేశీ పెట్టుబడులలో సరళీకరణ వంటి చర్యలతో మేము చాలా కీలకమైన నిర్ణయాలు తీసుకున్నాం.
- రక్షణ రంగంలో స్వతహా సంపత్తితో సైనికులకు, యువతకు సాధికారికత కల్పిస్తున్నాం.
- తయారీ, డిజైనింగ్, అభివృద్ధి వాటిల్లో ప్రైవేట్ రంగం మరింత ముందుకు రావాల్సి ఉంది.
- మొత్తం తయారీ రంగానికి ఎంఎస్ఎంఈలు వెన్నముకగా ఉంటున్నాయి. నేడు తీసుకున్న సంస్కరణలు ఎంఎస్ఎంఈలకు మరింత స్వేచ్ఛను ఇచ్చి, మరింత విస్తరించేందుకు ప్రోత్సాహం కల్పించనున్నాయి. ■

ప్రధాన మంత్రి పూర్తి ప్రసంగాన్ని వినాలంటే ఇక్కడ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి



పర్యావరణ పరిరక్షణకు కట్టుబడిన భారత్

భూమిపై వాతావరణంలో ఏమైనా మార్పులు సంభవిస్తే.. మొత్తం భూగోళంపై ఉష్ణోగ్రతలు పెరగడం, కరువులు సంభవించడం, వరదలు ముంచెత్తడం, అడవుల కాల్చివేత, వర్షాపాతం, మంచుపాతాలు సంభవిస్తుంటాయి. 2015 పారిస్ ఒప్పందం ప్రకారం ప్రపంచ తాపాన్ని 2 డిగ్రీల సెల్సియస్ వరకు ఉంచడానికి కట్టుబడిన ఒకే ఒక్క దేశంగా భారత్ ఉంది. మార్చి 21న అంతర్జాతీయ అటవీ దినోత్సవంగా, మార్చి 22ను అంతర్జాతీయ నీటి దినోత్సవంగా మనం జరుపుకుంటున్నాం. పర్యావరణాన్ని పరిరక్షించడంలో ప్రభుత్వం చేస్తోన్న ప్రయత్నాలకు మనం ఏ మేర సహకారం అందించగలమో ఒకసారి ఆలోచించాల్సి ఉంది.

భారతీయ సాంప్రదాయం ఏమిటంటే.. ప్రకృతిని కూడా దేవతగా కొలవడం. దైనందిన జీవితాల్లో ప్రకృతే భాగంగా ఉంటోంది. నదులను పూజించడం కేవలం ఒక్క భారత్‌లోనే ఉంది. అశోకా రాజు నుంచి మహాత్మ గాంధీ వరకు అందరూ కూడా తమ తమ భావాజలంలో నీటి పరిరక్షణకు ఎంతో ప్రాముఖ్యత ఇచ్చారు. ఫిబ్రవరి 23, 2021న జరిగిన ఐక్యరాజ్య సమితి భద్రతా మండలిలో ప్రతినిధిగా పాల్గొన్న భారత్, 'అంతర్జాతీయ శాంతి, భద్రతకు పర్యావరణ పరంగా ఉన్న ప్రమాదాలు' అనే అంశంపై చర్చించింది. ఈ మండలి సమావేశంలో కేంద్ర పర్యావరణ శాఖా మంత్రి ప్రకాశ్ జవదేకర్ పాల్గొన్నారు. పర్యావరణానికి దేశం కట్టుబడి ఉంటుందని తెలియజేస్తూ ఈ సమావేశంలో శుక్లా యజుర్వేద నుంచి ఒక శ్లోకాన్ని వినిపించారు.

ఆయన ఏం చెప్పారంటే: **ॐ द्यौः शान्तिरन्तरिक्षँ शान्तिः,**
पृथ्वी शान्तिरापः शान्तिरोषधयः शान्तिः।
वनस्पतयः शान्तिर्विश्वे देवाः शान्तिर्ब्रह्म शान्तिः,
सर्वँ शान्तिः, शान्तिरेव शान्तिः, सा मा शान्तिरेधि॥

ఆకాశాన్నీ, అంతరిక్షాన్నీ శాంతి ఆవరించు గాక, భూమ్యాకాశాలనూ, నీటినీ, ఔషధులనూ, వృక్షాలనూ, మొక్కలనూ శాంతి పాలించుగాక. విశ్వమంతా శాంతి ప్రవహించుగాక, సృష్టి ప్రారంభం శాంతి మయం అంతటా శాంతి, శాంతి మాత్రమే ఉండు గాక. ఓం శాంతి, శాంతిశ్శాంతి, సమస్త ప్రాణులకూ...

ప్రపంచ ఆరోగ్య సంస్థ(డబ్ల్యూహెచ్ఓ) నివేదిక ప్రకారం, ప్రతేడాది గాలి కాలుష్యంతో సుమారు 38 లక్షల మంది చనిపోతున్నారు. మరికొన్ని ఇతర నివేదికలు, అధ్యయనాల ప్రకారం భూభాగంపై విస్తరించి ఉన్న అడవులు, నీటి స్థాయిలు తగ్గిపోతున్నట్టు తేలింది. అదేవిధంగా నదులు కూడా తమ ప్రవాహాలను మార్చుకుంటున్నాయి. ప్రకృతి వైపరీత్యాలు చోటు చేసుకుంటున్నాయి. ఈ ప్రకృతి

పర్యావరణ పరిరక్షణకు అనుగుణంగా నడుస్తోన్న భారత్

పారిస్ ఒప్పందం కుదుర్చుకుని ఐదేళ్లు అయిన సందర్భంగా విడుదల చేసిన ప్రపంచ వాతావరణ మార్పుల పనితీరు సూచిక 2021లో, టాప్ 10 దేశాల్లో భారత్ చోటు సంపాదించుకుంది. 2021లో భారత్ టాప్ 10వ స్థానాన్ని దక్కించుకుంది. 2014లో ఈ నివేదికలో భారత్ 31వ స్థానంలో ఉండేది. కానీ పక్కా ప్రణాళిక, కృషితోనే భారత్‌కు ఇది సాధ్యమైంది. గత నాలుగేళ్లలో భారత్ అటవీ ప్రాంతాలను కూడా 13 వేల కి.మీల మేర పెంచింది.

ప్రతి రెండేళ్లకు విడుదల చేసే భారత అటవీ అధ్యయన నివేదిక, 2019 ప్రకారం భారత్‌లో అటవీ, చెట్లు విస్తరించిన ప్రాంతం

8,07,276 కి.మీ

భారత్‌లో ఉన్న మొత్తం భౌగోళిక ప్రాంతంలో ఇది 24.56 శాతం

- 2017తో పోలిస్తే దేశంలో అటవీ, చెట్ల విస్తీర్ణం 5,188 చదరపు కి.మీ(0.65శాతం) పెరిగింది.
- మొత్తం దేశంలో విస్తరించి ఉన్న అటవీ ప్రాంతం 7,12,249 చదరపు కి.మీ. మొత్తం భౌగోళిక ప్రాంతంలో ఇది 21.67 శాతంగా ఉంది.
- కర్నాటకలో అడవుల విస్తీర్ణం బాగా పెరిగింది. అక్కడ 1,025 చదరపు కి.మీలకు అడవుల విస్తీర్ణం చేరుకుంది. ఆ తర్వాత ఆంధ్రప్రదేశ్‌లో 990 కి.మీ, కేరళలో 823 కి.మీ, జమ్ము అండ్ కశ్మీర్లో 371 కి.మీ, హిమాచల్ ప్రదేశ్‌లో 334 కి.మీల మేర అడవుల విస్తీర్ణం పెరిగింది.
- వంటపొయ్యిల ద్వారా వచ్చే కాలుష్యాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం ఉజ్వల పథకాన్ని ప్రవేశపెట్టి ఇండ్లలో ఎల్‌పీజీ వాడకాన్ని పెంచింది. ఈ పథకం కింద ఇప్పటి వరకు 8 కోట్ల వరకు కనెక్షన్లు ఇచ్చింది. స్వచ్ఛమైన వాతావరణం సాధించడం కోసం 2019లో భారత్ జాతీయ స్వచ్ఛమైన గాలి కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఇది పీఎం 2.5ను తగ్గించాలని లక్ష్యంగా పెట్టుకుంది. పీఎం 10 ప్రమాదకరమైన కణాలు 2024 నాటికి గాలిలో 30 శాతం వరకు ఉండనున్నాయని ప్రభుత్వం తన నివేదికలో చెప్పింది.
- గాలి కాలుష్యాన్ని నియంత్రించేందుకు బీఎస్-4 తర్వాత వెంటనే బీఎస్-6 ప్రమాణాలను కూడా ప్రభుత్వం అమల్లోకి తెచ్చింది. ఈ కొత్త విధానం విద్యుత్ వాహనాలను ప్రోత్సహిస్తోంది.
- ఉజ్వల, స్వచ్ఛ్ భారత్, నమామి గంగే వంటి పథకాల ద్వారా పర్యావరణంతో పాటు నీటి సంరక్షణను కూడా చేపడుతోంది. నమామి గంగే పథకం కింద సుమారు 305 ప్రాజెక్టులను ఆమోదించింది. గంగా నదిలోకి డ్రైనేజీ నీటి రాకను రద్దు చేసింది.
- అటవీ పర్యావరణ వ్యవస్థను కాపాడేందుకు, వన్యప్రాణుల రక్షణ ప్రణాళికలకు ప్రభుత్వం ప్రత్యేకమైన ప్రాధాన్యతను ఇచ్చింది. సముద్రాలను కాపాడేందుకు ప్లాస్టిక్‌ను నిర్మూలించే కార్యక్రమం చేపట్టింది. తాబేళ్ల కార్యాచరణ విధానం, ప్రాజెక్ట్ డాల్ఫిన్ వంటి వాటిని ప్రవేశపెట్టింది.

- అడవులను కాపాడేందుకు భారత్ పునరుత్పాదకత విద్యుత్‌లో పలు కట్టుదిట్టమైన చర్యలను చేపట్టింది. అంతర్జాతీయ సోలార్ అలయెన్స్‌ను ఏర్పాటు చేయడం ద్వారా 2022 నాటికి 175 గిగావాట్ల పునరుత్పాదకత విద్యుత్‌ను ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. నిర్దేశించుకున్న సమయం కంటే ముందుగానే దీన్ని చేరుకోవాలని భావిస్తోంది.
- దేశంలో ఉన్న 31 నదులను అనుసంధానించే దానిపై వివరణాత్మకంగా కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసింది.
- ఈ కార్యక్రమాలన్నింటిన్నీ అడవులను, నీటిని సంరక్షించేందుకు ప్రభుత్వం గత ఆరేళ్లలో చేపట్టింది. మామల్లపురం బీచ్‌ను సందర్శించిన తర్వాత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ప్రకృతిని పరిరక్షించాలని ప్రజలందరికీ పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణ కార్యక్రమానికి సహకరించడం ప్రతి ఒక్కరి బాధ్యతని గుర్తు చేశారు.

సంక్షోభాలకు పరిష్కారంగా, సుమారు 195 దేశాలు ఒకే వేదికపైకి వచ్చి 2015లో పారిస్‌లో ఒప్పందం కుదుర్చుకున్నాయి. వాతావరణంలో వస్తోన్న మార్పులను తగ్గించేందుకు అభివృద్ధి చెందిన, అభివృద్ధి చెందుతోన్న దేశాలన్ని కలిసి కట్టుగా లక్ష్యాలను నిర్దేశించుకున్నాయి. పర్యావరణ మార్పులతో ప్రపంచానికి పొంచి ఉన్న ప్రమాదాన్ని తప్పించేందుకు జతకట్టాయి. కానీ ఈ ఒప్పందం కుదుర్చుకున్న ఐదేళ్ల తర్వాత వచ్చిన నివేదికలో కేవలం భారత్ మాత్రమే లక్ష్యాలను చేరుకున్నట్టు వెల్లడైంది. పర్యావరణాన్ని కాపాడేందుకు ప్రభుత్వం పలు రకాల చర్యలు తీసుకుంటోంది. సామాన్య ప్రజలు కూడా దీనిలో భాగస్వామ్యం కావాలని ప్రభుత్వం పిలుపునిచ్చింది. ■

బడులు ప్రారంభం కావడంతో సంతోషంతో మెరిసిన చిన్నారులు

కరోనావైరస్ మహమ్మారి 21వ శతాబ్దంలో సరికొత్త, ప్రత్యేకమైన అనుభవాన్ని విద్యార్థులకు అందించింది. ఈ అనుభవాన్ని వారు తమ జీవితంలో ఎప్పటికీ మార్చిపోలేరు. దాదాపు 11 నెలల పాటు బలవంతంగా ఇంట్లో ఉన్న చిన్నారులు.. ఆ తర్వాత ఆన్‌లైన్ బడుల బాటలోకి వచ్చారు. ఇప్పుడు కరోనా తగ్గడంతో పాఠశాలలు తిరిగి ప్రారంభమయ్యాయి. కోవిడ్–19 నిబంధనలను పాటిస్తూ బడుల తలుపులు తెరుచుకున్నాయి. మళ్లీ పిల్లల చదువులు పట్టాలెక్కాయి. ఇప్పుడిక పిల్లలందరూ ఇతర స్నేహితులతో కలిసి చదువుకోవడం, ఆడుకోవడం వంటివన్నీ చేయొచ్చు.

డెహ్రాడూన్‌లోని భారతీయ పబ్లిక్ స్కూల్ రెసిడెన్షియల్ క్యాంపస్‌కు చెందిన జ్యోతి, కరోనా వైరస్, లాక్‌డౌన్ కారణంతో చాలా రోజుల పాటు బిహార్ పట్నాలోనే గడిపి ఫిబ్రవరి 2021నే పాఠశాలకు వచ్చింది. పాఠశాలకు వచ్చిన తర్వాత జ్యోతి తన అనుభవాలను పంచుకుంది. ''అత్యధిక సమయం పాటు ఇంట్లోనే గడిపాను. ఆ సమయంలో పాఠశాలలు, స్నేహితుల విలువేంటో నాకు బాగా అర్థమైంది. కరోనావైరస్ కాలంలో, ప్రతీది పరిమితమే. చదువులన్ని ఆన్‌లైనే. ప్రస్తుతం మళ్లీ పాత రోజులొచ్చిన అనుభూతి కలుగుతుంది'' అని చెప్పింది.

విద్యార్థులను సురక్షితంగా ఉంచేందుకు తగిన జాగ్రత్తలు తీసుకుంటూ పాఠశాలలను దేశవ్యాప్తంగా ప్రారంభించారు. ఫిబ్రవరిలో పాఠశాలలు తెరిచిన యాజమాన్యాలు కోవిడ్–19 నెగిటివ్ రిపోర్ట్ తీసుకుని బడులకు రావాలని ఆదేశిస్తున్నట్టు విద్యార్థిని జ్యోతి చెప్పింది. నెగిటివ్ రిపోర్ట్ ఉన్నప్పటికీ, కొన్ని పాఠశాలలు మళ్లీ కోవిడ్–19 పరీక్షలను అడుగుతున్నాయని పేర్కొంది. అంతేకాక విద్యార్థులను వారం రోజులు పాటు క్వారంటైన్‌లో ఉంచుతున్నారు. వారి గదుల్లోకే అన్ని రకాల సౌకర్యాలను సమకూర్చుతున్నారు. తొలుత ఈ నిబంధనలన్ని విద్యార్థులకు కష్టమయ్యాయని, కానీ మెల్లగా కోవిడ్–19 నిబంధనలను వారు పాటిస్తున్నారని పేర్కొంది. నాగాలాండ్‌కు చెందిన వజ్రదీపన్‌ది కూడా ఇదే కథ. 11 నెలల తర్వాత ఇంట్లో నుంచి బయటికి రావడం చాలా మంచి అనుభూతిని కల్పిస్తుందని చెప్పాడు. చాలా గంటల పాటు పెద్ద పెద్ద స్క్రీన్లపై పాఠాలు విన్న తర్వాత ఇప్పుడు పాఠశాలలకు వస్తుంటే, ఏదో తెలియని అనుభూతి కలుగుతుందని హిమాచల్ ప్రదేశ్‌కు చెందిన శార్దూల్ అన్నాడు. ప్రస్తుతం ఇతను పాఠశాలలో ఫుట్‌బాల్ క్రీడాకారుడిగా ఉన్నాడు.

పాఠశాలలకు తిరిగి రావడం చాలా సంతోషంగా ఉందని ఘజియాబాద్‌కు చెందిన ఆయుష్ కేడియా చెప్పాడు. బ్రిజ్ విహార్లోని బాల భారతి పబ్లిక్ స్కూల్ లో ఆయుష్ చదువుతున్నాడు. రోజువారీ క్లాస్‌లే తనకు సంతోషాన్ని కలిగిస్తున్నాయని చెప్పాడు. ''11 నెలల తర్వాత పాఠశాలలు తెరుచుకోవడం చాలా సంతోషంగా ఉంది. ఆన్‌లైన్ క్లాస్‌ల సమయంలో మేము పాఠశాల వాతావరణాన్ని చాలా వరకు కోల్పోయాము. ఇప్పుడు మా స్నేహితులను, అధ్యాపకులను అందర్ని కలుసుకుంటున్నాం. ఇది కేవలం చదువుల్లో మాత్రమే కాదు, ఇతర కార్యకలాపాల్లో మమ్మల్ని భాగస్వామ్యం చేయడంలో సహాయ

కోవిడ్-19 నేపథ్యంలో పాఠశాలలకు తెచ్చిన కొత్త నిబంధనలు

- విద్యా మంత్రిత్వ శాఖ ఆన్‌లైన్ కెపాసిటీ బిల్డింగ్ ప్రోగ్రామ్ 'నిస్తా' ను అమలు చేసింది. దేశంలో ఉన్న 42,00,000 ప్రాథమిక పాఠశాల అధ్యాపకులు, ప్రధానోపాధ్యాయుల కోసం ఈ కార్యక్రమాన్ని తెచ్చింది.
- లాక్‌డౌన్ విధించిన వెంటనే సీబీఎస్‌ఈ, కేంద్రీయ విద్యాలయ(కేవీలు), జవహర్ నవోదయ విద్యాలయాలు(జేఎన్‌వీలు) తమ ఉపాధ్యాయులకు ఆన్‌లైన్ బోధనా సామర్థ్యాలను పెంచేందుకు ప్రయత్నించాయి. ఆన్‌లైన్ ద్వారా పాఠాలు నేర్పించేలా శిక్షణ ఇచ్చాయి. ఈ ప్రక్రియలో భాగంగా సీబీఎస్‌ఈ 4,80,000 మంది అధ్యాపకులకు, కేవీ 15,855 మంది అధ్యాపకులకు, జేఎన్‌వీ 9,085 మంది అధ్యాపకులకు శిక్షణ ఇచ్చాయి.
- పలు ఆన్‌లైన్ లైవ్ సెషన్ల ద్వారా విద్యార్థుల శారీరక సాధనను పెంచడానికి సీబీఎస్‌ఈ ఫిట్ ఇండియా మూవ్‌మెంట్‌తో జతకట్టింది. పిల్లల శారీరక శ్రేయస్సు కూడా ముఖ్యమని భావించిన సీబీఎస్‌ఈ ఈ కార్యకలాపాలను అందించింది.
- ప్రస్తుత విద్యా సంవత్సరం నుంచి క్లాస్ 11లో సెకండరీ లెవెల్‌లో పిల్లల శారీరక ధృడత్వాలను పెంపుకు కొత్త పాఠాన్ని సీబీఎస్‌ఈ ప్రవేశపెట్టింది. శారీరక ధృడత్వ శిక్షకుడిని నియమించింది. అలాగే కేవీఐసీ కూడా విద్యార్థులకు శారీరక ధృడత్వం కోసం యోగా, శారీరక శిక్షణ వంటి వాటికోసం ఆన్‌లైన్ సెషన్లను ప్రవేశపెట్టింది.
- విద్యార్థుల మానసిక వికాసం కోసం, విద్యా మంత్రిత్వ శాఖ 'మనోదర్పణ్' అనే కార్యక్రమాన్ని ప్రారంభించింది. కరోనా మహమ్మారి నేపథ్యంలో పిల్లల మానసిక ఆరోగ్యంపై, వారి భావోద్వేగాలపై ఎలాంటి ప్రభావం పడకుండా ఉండేందుకు విద్యార్థులకు, అధ్యాపకులకు, వారి కుటుంబాలకు మానసిక ఆరోగ్య పెంపుగా 'మనోదర్పణ్' ఉంది.
- కొందరు విద్యార్థులకు, కొన్ని ప్రాంతాల్లో అవసరమైన గాడ్జెట్లు, నెట్‌వర్క్ లేకపోవడంతో, వాటి కోసం విద్యా మంత్రిత్వ శాఖ ''పీఎం ఈ–విద్య''ను తెచ్చింది. దీని కింద ప్రత్యేకంగా ఒక్కో తరగతి కోసం విద్యా టీవీ ఛానళ్లను అందించింది.
- స్వయం ప్రభా టీవీ ఛానల్ ద్వారా దీక్షపై కంటెంట్‌ను ఆన్‌లైన్‌గా అందుబాటులో ఉంచింది. అదేవిధంగా రేడియో ద్వారా కూడా ఈ కంటెంట్‌ను అందించింది.
- మొత్తంగా 34 ఛానళ్లు కేవలం అత్యున్నత ప్రమాణాలతో విద్యా కార్యక్రమాలను అందించాయి.
- దీక్ష, స్వయం ప్రభా, కమ్యూనిటీ రేడియో, శిక్ష వాణి వంటి వాటిని పీఎం ఈ–విద్య కింద అభివృద్ధి చేసింది.
- హిందీ, ఇంగ్లీష్, ఉర్దూ, సాంస్కృతం భాషలలో సీఐఈటీ–ఎన్‌సీఈఆర్టీ 2,000 ఆడియో–రేడియో ప్రోగ్రామ్‌లను ప్రవేశపెట్టింది.

పడుతుంది. కరోనా సమయంలో వీటన్నింటినీ మేము కోల్పోయాము.'' అని ఆయుష్ అన్నాడు. కరోనావైరస్ మహమ్మారి పిల్లలపై బాగా ప్రభావం చూపింది. ప్రభుత్వాలు అనుమతించడంతో, కోవిడ్–19 నిబంధనలు పాటిస్తూ పాఠశాలలు పున:ప్రారంభమయ్యాయి. పరిస్థితులు తిరిగి సాధారణ స్థితికి రావడమే కాకుండా.. ఇన్ని రోజులు ఇంట్లోనే బందీలుగా మిగిలిపోయిన పిల్లలు సరికొత్త ఉత్సాహం, సంతోషాన్ని పొందుతున్నారు. 11 నెలల పాటు పాఠశాలలు లేకపోయినా, విద్య ప్రక్రియపై ఎలాంటి ప్రభావం చూపలేదు. విద్యా సంవత్సరం ప్రభావితం కాకుండా.. అవసరమైన అన్ని రకాల ఏర్పాట్లు చేసి పిల్లలకు చదువులు చెప్పారు. తరగతులను ఆన్‌లైన్ వేదికగా నిర్వహించారు. బయటికి వెళ్లకుండా పిల్లలు పాఠాలను నేర్చుకున్నారు. డిజిటల్ విద్యా విధానాన్ని ప్రోత్సహించడానికి, విద్యార్థులకు, అధ్యాపకులకు ఈ–లెర్నింగ్‌ను సులభతరం చేయడానికి ప్రభుత్వం పీఎం ఈ–విద్యా కార్యక్రమాన్ని ఆవిష్కరించింది. ఎవరైతే విద్యార్థులు డిజిటల్ కనెక్షన్లు పొందడంలో వెనుకబడి ఉన్నారో, వారి కోసం ప్రభుత్వం డీటీహెచ్ ద్వారా విద్యను అందించింది. ■

వ్యాధులతో పోరాటం

ఒక్కసారి ఒక్క టీకానే

ప్రతి ఏడాది భారత్ మార్చి 16న జాతీయ టీకా దినోత్సవాన్ని జరుపుతోంది. దేశంలో తొలిసారి పోలియో వ్యాధి నివారణకు పోలియో టీకా వేసింది ఈ రోజే. ప్రాణాంతక వ్యాధుల నుంచి ప్రజలను కాపాడాలనే ఉద్దేశ్యంతో భారత్ పలు వ్యాధి నిరోధకత కార్యక్రమాలను చేపడుతోంది. మన దేశం చేపట్టిన పలు టీకా కార్యక్రమాల గురించి ఒకసారి ఇక్కడ తెలుసుకుందాం..

రోగ నిరోధకత అనేది అత్యధిక ఖర్చుతో కూడుకున్నది. భారత్ లాంటి అభివృద్ధి చెందుతోన్న దేశాలలో పిల్లల మనుగడను మెరుగుపర్చుకోవడం కోసం రోగ నిరోధకత కార్యక్రమాలను చేపడుతున్నారు. కానీ నిరక్షరాస్యత, సమాచారం సరిగ్గా లేకపోవడం, సామాజిక కళంకం, భౌగోళిక ప్రాంతాలు వంటి వాటి వల్ల పిల్లలకు రోగనిరోధకత అందించడం గురించి చాలా మందికి పెద్దగా తెలియడం లేదు. దీని కోసం కేంద్ర ప్రభుత్వం ఒక అడుగు ముందుకు వేసి ఇంద్ర ధనుస్సు మిషన్‌ను చేపట్టింది. అస్సాం ధుబ్రిలో ఇసుక బట్టీల వద్ద పనిచేసే రోజువారీ కూలీలు రోగ నిరోధకత గురించి తెలియక వారి పిల్లలకు టీకాలు వేయించడం లేదు. ఎన్ని ప్రయత్నాలు చేసినప్పటికీ వారి పిల్లలకు రోగనిరోధకత టీకాలు వేయించడానికి ముందుకు రావడం లేదు. దీంతో ఆరోగ్య కేంద్ర అధికారులే నేరుగా వారి వద్దకి వెళ్లి రోగ నిరోధకత టీకాల కార్యక్రమాన్ని చేపడుతున్నారు. ఇప్పటి వరకు 30 మంది పిల్లలకు రోగనిరోధకత టీకాలు ఇచ్చారు. అస్సాం చిరాంగ్, మోరిగాన్, లఖింపూర్ వంటి ప్రాంతాలది ఇదే కథ. ఇక్కడ కూడా ఇంద్ర ధనుస్సు మిషన్ ద్వారా ప్రభుత్వం రోగనిరోధకతను కార్యక్రమాన్ని చేపట్టింది. లఖింపూర్లో ఈ ప్రత్యేక కార్యక్రమాల ద్వారా 99 శాతం రోగనిరోధకతను సాధించారు.

టీకాల విషయంలో ప్రజలలో ఉన్న భయాలను తొలగించడానికి ప్రభుత్వం అవిరామంగా పనిచేస్తోంది. రోగనిరోధకత ప్రాముఖ్యత గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తోంది. మార్చి 16న జాతీయ టీకా దినోత్సవం కూడా ఇందులో భాగమే. దేశంలో తొలిసారి పోలియో టీకా వేసిన సందర్భంగా ఈ రోజును టీకా దినోత్సవంగా ప్రభుత్వం నిర్వహిస్తోంది. పల్స్ పోలియో కార్యక్రమం కింద, పోలియో వ్యాధిని పారదోలి, ఐదేళ్ల కంటే తక్కువ వయసున పిల్లల్ని ప్రభుత్వం కాపాడుతోంది. ఈ టీకాను రెండు చుక్కలుగా పిల్లలకి ఇస్తారు.

మూడు దశాబ్దాలుగా ప్రభుత్వం సార్వత్రిక రోగనిరోధకత కార్యక్రమాన్ని(యూఐపీ) చేపడుతున్నప్పటికీ, 2014 వరకు కేవలం 65 శాతం మంది పిల్లలు మాత్రమే పూర్తిగా రోగనిరోధకత శక్తిని కలిగి ఉన్నారు. అంటే సుమారు 89 లక్షల మంది పిల్లలు ఇంకా టీకాను వేయించుకోలేదు. టీకా వేయించుకోని, లేదా పాక్షికంగా టీకా వేయించుకున్న పిల్లలు వారి చిన్నతనంలోనే పలు వ్యాధులను ఎదుర్కొంటున్నారు. అంతేకాక ఇతర పిల్లలతో పోలిస్తే బలహీనులుగా ఉంటున్నారు. దీని కోసమే ప్రభుత్వం రోగనిరోధకత పెంచే పలు కార్యక్రమాలను చేపడుతోంది. మిషన్ ఇంద్ర ధనుస్సు కూడా ఇందులో ఒక భాగమే.

డిసెంబర్ 2014లో మిషన్ ఇంద్ర ధనుస్సును ఆవిష్కరించారు. ప్రత్యేక కార్యక్రమాల ద్వారా రోగనిరోధకత వ్యాప్తిని ప్రభుత్వం పెంచుతోంది. రెండు సంవత్సరాల లోపు చిన్న పిల్లలకు, గర్భిణీ స్త్రీలకు ఇచ్చే అన్ని టీకాలను సార్వత్రిక రోగనిరోధకత కార్యక్రమం కింద అందిస్తోంది. మిషన్ ఇంద్ర ధనుస్సును రెండు దశలలో ప్రభుత్వం చేపట్టింది. తొలి రెండు దశలలో 6.7 శాతం రోగనిరోధకత కవరేజ్‌ను పెంచింది. మిషన్ ఇంద్ర ధనుస్సు కింద ఫిబ్రవరి 23, 2021 నాటికి 3,76,00,000 పిల్లలకు టీకాలు ఇచ్చింది.

సార్వత్రిక రోగనిరోధకత కార్యక్రమం(యూఐపీ)

- డిఫ్తీరియా, బాల్యంలోనే తీవ్రమైన క్షయ వంటి వ్యాధులను పారదోలేందుకు ప్రభుత్వం యూఐపీ ప్రోగ్రామ్‌ను మరింత విస్తరించింది.
- జాతీయ గ్రామీణ ఆరోగ్య మిషన్‌లో భాగంగా చేపట్టిన యూఐపీ ఎక్కువ ఖర్చుతో కూడుకున్న ప్రజారోగ్య కార్యక్రమం. ఐదేళ్ల కంటే తక్కువ వయసున వారి మరణాల రేటు తగ్గించేందుకు ఈ టీకాల కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపడుతోంది.

దేశంలో రోగనిరోధకత కవరేజ్‌ను భారీగా పెంచడం మూలానా 2.67 కోట్ల మంది అప్పుడే పుట్టిన శిశువులు, 2.9 కోట్ల మంది గర్భిణీలకు యూఐపీ కింద వార్షికంగా టీకాలు ఇవ్వడం జరిగింది.

- టీకాలతో నశించే 12 రకాల వ్యాధులకు ఉచితంగానే దేశవ్యాప్తంగా టీకాలను ఇస్తున్నారు.
- **దేశవ్యాప్తంగా టీకాలు ఇచ్చే 12 రకాల వ్యాధులు:** డిఫ్తీరియా, పోలియో, రుబెలా, కోరింత దగ్గు, ధనుర్వాతం, తట్టు, బాల్యంలో వచ్చే తీవ్రమైన క్షయ, హెపటైటిస్ బీ, నాడీ మండలాల్లో వచ్చే జబ్బు, హిమోఫిలస్ ఇన్‌ఫ్లుయెంజా టైప్ బీ ద్వారా వచ్చే న్యూమోనియా ఉన్నాయి.

యూఐపీ కింద ప్రవేశపెట్టిన కొత్త టీకాలు

న్యూమోకాకల్ న్యూమోనియా వల్ల ఏర్పడే శిశు మరణాలను, అనారోగ్యాలను నిర్మూలించేందుకు 2017లో న్యూమోకాకల్ కంజుగేట్ వ్యాక్సిన్(పీసీవీ)ని ఆవిష్కరించింది. 'మేడిన్ ఇండియా' టీకాగా ఉన్న ఈ టీకాను ప్రస్తుతం దేశవ్యాప్తంగా ఐదు రాష్ట్రాల్లోనే ఇస్తున్నారు. బడ్జెట్ 2021-22 ప్రకారం ఈ టీకాను దేశవ్యాప్తంగా ప్రవేశపెడుతున్నట్టు కేంద్రం చెప్పింది.

50,000

వార్షిక శిశు మరణాలు

- ప్రపంచవ్యాప్తంగా పోలియోను పారదోలే క్రమంలో భాగంగా, యూఐపీలో నవంబర్ 2015లో ఇన్‌యాక్టివేటెడ్ పోలియో వ్యాక్సిన్(ఐపీవీ)ని ప్రవేశపెట్టారు. టీవోపీవీ నుంచి బీఓపీవీ వరకు పొంచి ఉన్న ప్రమాదాలను తగ్గించేందుకు ఈ టీకాను వేస్తున్నారు.
- రోటావైరస్ టీకా(ఆర్‌వీవీ)ని మార్చి 2016లో ప్రవేశపెట్టారు. రోటావైరస్ అతిసారం నుంచి కాపాడేందుకు, మరణాల రేటును తగ్గించేందుకు ఈ టీకా కార్యక్రమాన్ని చేపడుతున్నారు.
- తట్టు రుబెల్లా(ఎంఆర్) టీకాను 2017లో ఆవిష్కరించారు. రుబెల్లాను నిరోధించడానికి, తట్టును నిర్మూలించడానికి ఈ టీకానే పనిచేయనుంది.
- ధనుర్వాతం, పెద్దలలో డిఫ్తీరియా కోసం టీడీ అనే టీకాను యూఐపీలో భాగంగా ప్రవేశపెట్టారు. టీటీ టీకా స్థానంలో దీన్ని తెచ్చారు. డిఫ్తీరియాకు వ్యతిరేకంగా అన్ని వయసుల వారిని కాపాడేందుకు ఈ టీకా ఉపయోగపడుతుంది. ■

> **ప్రపంచవ్యాప్తంగా 60 శాతం పిల్లల జీవితాలను కాపాడే టీకాలు భారత్‌లోనే ఉత్పత్తి అవుతున్నాయని ప్రతి భారతీయుడు గర్వంగా చెప్పుకోవచ్చు.**
>
> **ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ**

కోవిడ్ వ్యాక్సిన్ : ఇప్పుడు ప్రజల వంతు

కరోనావైరస్ మహమ్మారికి వ్యతిరేకంగా పోరాడటంలో భారత్ అతి ముఖ్యమైన పాత్ర పోషించిందని ప్రపంచ ఆరోగ్య సంస్థ(డబ్ల్యూహెచ్ఓ) కొనియాడింది. తొలి దశలో కరోనా యోధులకు టీకాలు ఇచ్చిన తర్వాత, మార్చి 1, 2021 నుంచి సామాన్య ప్రజలకు కరోనా టీకాలను ఇస్తున్నారు. కరోనా టీకాను తీసుకున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దేశ ప్రజలకు తన సందేశాన్ని ఇచ్చారు..

నమ్మకానికి టీకా

దేశంలో రెండు రకాల టీకాలు-భారత్‌లోని సిరమ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా కోవిషీల్డ్, భారత్ బయోటెక్ కోవ్యాక్సిన్లు రూపొందాయి. ఈ టీకాల గురించి ప్రజలలో పలు రకాల అనుమానాలు ఉన్నాయి. ప్రజల్లో ఉన్న ఆందోళనలను తగ్గించేందుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీనే కరోనా టీకాను తీసుకుని టీకా వల్ల ఎలాంటి ప్రమాదం లేదని తెలియజెప్పారు. మార్చి 1న ఉదయం ఎయిమ్స్‌కు వెళ్లిన మోడీ, పుదుచ్చేరికి చెందిన నర్సు పి.నివేదా చేత కరోనా టీకా తొలి డోసును వేయించుకున్నారు. టీకా తీసుకునే సమయంలో అసోంలో తయారు చేసిన గమ్చా(కండువా)ను మోడీ ధరించారు.

"నేడు కోవిడ్–19కు సంబంధించిన తొలి డోసును ఎయిమ్స్‌లో వేయించుకున్నాను. ప్రపంచ మహమ్మారి కోవిడ్‌కి వ్యతిరేకంగా మన దేశ వైద్యులు, శాస్త్రవేత్తలు చేసిన కృషి అమోఘం. అర్హులైనందరూ కోవిడ్ టీకాను తీసుకోవాలి. భారత్‌ను కోవిడ్ రహిత దేశంగా తీర్చిదిద్దుదాం."

ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ

కరోనావైరస్‌కు వ్యతిరేకంగా భారత్ పోరాడిన తీరును ప్రపంచవ్యాప్తంగా కొనియాడుతున్నారు. ప్రస్తుతం ఈ యుద్ధం నిర్ణయాత్మక దశకు చేరుకుంది. కరోనావైరస్ వ్యాక్సినేషన్ డ్రైవ్ తొలి దశ జనవరి 16, 2021లో ప్రారంభమైంది. 1.43 కోట్ల మంది కరోనాయోధులు ఈ కరోనా టీకాను వేయించుకున్నారు. మార్చి 1, 2021 నుంచి తర్వాతి దశలో 60 ఏళ్లు పైబడిన వారికి, 45 నుంచి 59 సంవత్సరాల లోపు ఉన్న దీర్ఘకాల వ్యాధిగ్రస్తులు టీకా ఇస్తున్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ టీకాను వేయించుకుని రెండో దశను ప్రారంభించారు. దేశవ్యాప్తంగా సుమారు 12,000 ప్రభుత్వ ఆసుపత్రులలో ఉచితంగా ప్రజలకు కరోనా టీకాను వేస్తున్నారు. ఇంతే సంఖ్యలో ప్రైవేట్ ఆసుపత్రులు కూడా టీకా కార్యక్రమాన్ని చేపట్టాయి. కానీ ప్రైవేట్ ఆసుపత్రులలో టీకా ధర రూ.250గా ఉంది. అదేవిధంగా అరుణాచల్ ప్రదేశ్ కరోనావైరస్ రహితంగా మారింది. ఫిబ్రవరి 28 వరకు రాష్ట్రంలో 16,836 కరోనావైరస్ కేసులే నమోదయ్యాయి. మార్చి 1 నాటికి అన్ని కేసులు రికవరీ అయ్యాయి. కరోనావైరస్ బారిన పడి ఆ రాష్ట్రంలో కనీసం 56 మంది వ్యక్తులు చనిపోయారు.

కోవిడ్-19 ఇంకా పోలేదు, అజాగ్రత్తగా ఉండకండి

1,80,05,503	మొత్తం టీకా వేయించుకున్నవారు
21,99,40,742	పరీక్షలు నిర్వహించింది
1,76,319	మొత్తం క్రియాశీలక కేసులు
1,08,39,894	మొత్తం కోలుకున్న కేసులు
97.01%	శాతం

మరణాల రేటు: 1.41%

మార్చి 4, 2021 వరకున్న డేటా

వ్యాక్సిన్ మైత్రి

48 దేశాలకు భారత్ 4.61 కోట్లకు పైగా కరోనావైరస్ డోసులను సరఫరా చేసింది. ఇతర దేశాలు భారత్‌ను చూసి నేర్చుకోవాలని డబ్ల్యూహెచ్ఓ చెప్పింది.

- మార్చి 3, 2021 వరకు 'వ్యాక్సిన్ మైత్రి' కింద 48 దేశాలకు 4 కోట్ల 61 లక్షల 66 వేల వ్యాక్సిన్ డోసులను అందించింది. వీటిలో 71.25 లక్షల డోసులను బహుమతిగా ఇచ్చింది.
- ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఇతర దేశాలకు కోవిడ్–19 వ్యాక్సిన్ సరఫరాలో భారత్ కట్టుబడి ఉన్న విధానాన్ని డబ్ల్యూహెచ్ఓ చీఫ్ టెడ్రోస్ అధనామ్ ఘెబ్రేయేసస్ కొనియాడారు. ఇతర దేశాలకు భారత్ ఒక ఉదాహరణగా, ప్రేరణగా నిలుస్తుందన్నారు.

స్వయంగా అలవరుచుకునే మూడు మంత్రాలను చెప్పిన ప్రధాని

స్వయం అవగాహన, ఆత్మవిశ్వాసం, నిస్వార్థం

విశ్వ – భారతీ యూనివర్సిటీ, ఐఐటీ ఖరగ్‌పూర్ స్నాతకోత్సవంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ మాట్లాడారు. విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో, స్వయం అవగాహన, నిస్వార్థత కలిగి ఉండాలన్నారు. దేశమే మొదటిదిగా విద్యార్థుల ఆలోచనలు ఉండాలన్నారు. ఏదైనా నిర్ణయం తీసుకోవడానికి విద్యార్థులు అసలు వెనుకంజ వేయొద్దని, ఆ నిర్ణయాలే కొన్ని సమస్యలకు పరిష్కారాలు చూపుతాయని చెప్పారు. స్వావలంబన భారత్ దిశగా పయనించడంలో జాతీయ విద్యా విధానం ఒక మైలురాయిని అభివర్ణించారు. ఈ స్నాతకోత్సవంలో విశ్వ–భారతిలోని సుమారు 2,535 మంది విద్యార్థులకు డిగ్రీలను అందజేశారు. ■

విశ్వ-భారతి స్నాతకోత్సవంలో ప్రధాన మంత్రి ప్రసంగంలో ముఖ్యమైన అంశాలు.

ఏక్ భారత్–శ్రేష్ఠ భారత్‌కు బెంగాల్ స్ఫూర్తిదాయకం. భారత్ 2047లో వందేళ్ల స్వాతంత్ర్యాన్ని జరుపుకునే సమయంలో, విశ్వ–భారతికి అతిముఖ్యమైన 25 లక్ష్యాలు ఏమిటి..? అవే విశ్వ–భారతి విజన్ డాక్యుమెంట్ ఎందుకు కాకూడదు?.

ఈ ఏడాది బడ్జెట్‌లో వచ్చే ఐదేళ్ల పరిశోధనల కోసం రూ. 50,000 కోట్లను ఖర్చు చేయనున్నట్లు ప్రతిపాదించాం. జాతీయ పరిశోధన ఫౌండేషన్ ద్వారా ఈ మొత్తాన్ని ఖర్చు చేయనున్నాం.

- 21వ శతాబ్దంలో, భారత్ విజ్ఞాన ఆర్థిక వ్యవస్థగా పయనిస్తోంది. భారత్ విజ్ఞాన సంపదను ఇతరులకు అందించడంలో విశ్వ–భారతీ పాత్ర చాలా కీలకం. ప్రపంచంలో ప్రతి మూలనా విశ్వ–భారతి విజ్ఞానం ప్రసరించి, గుర్తింపబడుతుంది.
- జాతీయ విద్యా విధానంలో జెండర్ ఇంక్లూజన్ ఫండ్‌ను ఏర్పాటు చేశారు.
- విద్యార్థులు గ్రామస్తులను, కళాకారులను, రైతులను స్వావలంబన దిశగా మార్చాలి. వారి ఉత్పత్తులను పెద్ద పెద్ద మార్కెట్లకు తీసుకెళ్లేందుకు ఒక విధానాన్ని అందిస్తాం.

ఐఐటీ ఖరగ్‌పూర్‌లో ప్రధాన మంత్రి ప్రసంగంలో ముఖ్యాంశాలు

ప్రభుత్వం మ్యాప్, జియోస్పేషియల్ డేటాపై ఉన్న నియంత్రణలను తొలగించింది. ఈ నిర్ణయం దేశంలోని యువ అంకురాలకు, నూతన కల్పనలు చేసేవారికి సరికొత్త ఉత్సాహాన్ని, స్వేచ్ఛను ఇస్తుంది.

ఈ ఏడాది భారత్ 75 ఏళ్ల స్వాతంత్ర్యాన్ని జరుపుకుంటోంది. ఈ సందర్భంగా ఐఐటీ ఖరగ్‌పూర్ అభివృద్ధి చేసిన 75 గొప్ప నూతనావిష్కరణలను మీరు సేకరించాలని నేను సూచిస్తున్నా.

- గ్రాడ్యుయేట్ అయిన తర్వాత మీరు కొత్త జీవితాన్ని ప్రారంభిస్తారు. కానీ మీకు మీరే అంకుర సంస్థను ఏర్పాటు చేస్తే, దేశంలో లక్షల మంది జీవితాలను మార్చవచ్చు.
- ఇంజనీర్‌గా, మీకు మీరే కొత్త వాటిని అభివృద్ధి చేసే సామర్థ్యాలు మీ దగ్గరున్నాయి.
- ఐటీ, అధునాతన నిర్మాణ సాంకేతికతతో కోవిడ్–19 సమయంలో ఐఐటీ ఖరగ్‌పూర్ ప్రశంసనీయమైన కర్తవ్యాలను నిర్వహించింది.
- పీఎం రీసెర్చ్ ఫెలోస్ పథకం ద్వారా పరిశోధనకు సరికొత్తదనాన్ని అందిస్తోంది.

ప్రధాన మంత్రి పూర్తి ప్రసంగాన్ని వినాలంటే ఇక్కడ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి

బొమ్మలతో ఒత్తిడి మటుమాయం

బొమ్మలు చిన్న పిల్లల మృదువైన మనస్సులు వికసించడానికి సహకరిస్తాయి. ఒత్తిడిని మటుమాయం చేయడంలో వీటి పాత్ర అమోఘం. విద్యార్థులను కూడా బొమ్మల రూపకల్పనలో భాగస్వామ్యం చేయడం ద్వారా వీటికి సరికొత్త రూపాన్ని ఇవ్వాలనుకుంటోంది ప్రభుత్వం. ఈ పరిశ్రమను ప్రపంచంతో పోటీపడేలా తీర్చిదిద్దాలని ప్రభుత్వం ప్రయత్నిస్తోంది.

కేంద్రీయ విద్యాలయ విద్యార్థులు తయారు చేసిన ప్రత్యేకమైన బొమ్మలు

ప్రతి విద్యార్థికి వారి కోణంలో ఒక ప్రత్యేకత ఉంటుంది. పాత జేఎన్‌యూ క్యాంపస్, న్యూఢిల్లీకి చెందిన కేంద్రీయ విద్యాలయ విద్యార్థులకు తమ ప్రతిభను నిరూపించుకునేందుకు దేశంలో తొలి టాయ్ ఫెయిర్‌లో పాల్గొనే అవకాశం దక్కింది. ఈ ఫెయిర్‌లో, విద్యార్థులు వివిధ పాఠ్యాంశాలను అర్థం చేసుకునేలా పలు రీతిల్లో బొమ్మలను తయారు చేసి ప్రదర్శించారు. ఈ బొమ్మల తయారు చేసిన విద్యార్థుల్లో ఒకరు, తమ పాఠ్యాంశాలను తేలికగా అర్థం చేసుకునేందుకు ఈ బొమ్మలను తయారు చేసినట్టు చెప్పారు. ‘ బొమ్మల ద్వారా నేర్చుకుంటే, మన భారతీయ సాంస్కృతి, సాంప్రదాయాల గురించి మాకు అవగాహన వస్తుంది. ఇది కేవలం మమ్మల్ని అలరించడమే కాకుండా, చాలా సమాచారం అందించడానికి ఉపయోగపడుతుంది”అని ఒక విద్యార్థి చెప్పారు. మరికొంత విద్యార్థులు రిమోట్‌తో నడిచే బొమ్మలను తయారు చేశారు. ‘‘భౌతిక శాస్త్రంలో ఉన్న సిద్ధాంతాలను ఆధారంగా చూసుకుని మేము నాలుగు చక్రాలతో రిమోట్‌తో నడిచే బొమ్మలను తయారు చేశాం”అని సుదీప్ బాజ్‌పేయి అనే విద్యార్థి చెప్పాడు. ఆనందం అంటే కేవలం విద్యార్థుల సంతోషం మాత్రమే కాదని, పాఠశాల మొత్తం వాతావారణం ఆనందంగా ఉండటమే మా సంతోషమని అన్నాడు. “కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన జాతీయ విద్యా విధానంలో ఇది తొలి అధ్యాయం. విద్యార్థులం చాలా వేగంగా, వినూత్న మార్గాలలో నేర్చుకుంటాం”అని చెప్పాడు. టాయ్ ఫెయిర్ సరికొత్త ఆశను, నేర్చుకునే విధానంలో సరికొత్త శకాన్ని లిఖించింది.

కరోనావైరస్‌పై అవగాహన కల్పించేందుకు ప్రత్యేకమైన వైకుంఠపాళీ

వినూత్నమైన ఆలోచనలు కలిగిన వారు, సాధారణ అంశాలను కూడా భిన్న కోణాల్లో చూస్తారు. మధ్యప్రదేశ్ ఇండోర్‌కు చెందిన సమీర్ కుమార్ కూడా అలాంటి వ్యక్తే. కరోనావైరస్ నుంచి బయట పడిన అతను ప్రజల్లో అవగాహన కల్పించడానికి సరికొత్త మార్గాన్ని ఎంచుకున్నాడు. ఈ సృజనాత్మకతతో, వైకుంఠపాళి ఆటను ఆసక్తికరంగా తయారు చేశాడు. పాములు, నిచ్చెనలు ఎక్కడం కాకుండా.. పాములు, ఆటగాళ్లు కరోనావైరస్ నుంచి తమల్ని తాము రక్షించుకునే విధంగా ఈ ఆటను తయారు చేశారు. కరోనావైరస్ నుంచి తమను తాము రక్షించుకునేందుకు చేయాల్సినవి, చేయకూడనవి ఈ ఆట ద్వారా ఆటగాళ్లకు తెలుసుకోవచ్చు. ఈ గేమ్‌తో సమీర్‌కు టాయ్ ఫెయిర్‌లో పాల్గొనే అవకాశం దక్కింది. ఆయన తయారు చేసిన గేమ్ ప్రతి రోజూ మరింత ప్రాచుర్యం సంపాదిస్తోంది. ‘ఈ ఆటలో ఫేస్ మాస్కులు, శానిటైజర్ల వాడకం గురించి చెప్పా. అలాగే సామాజిక దూర ప్రాధాన్యతను తెలియజేశా. కరోనావైరస్ గురించి ప్రజలలో అవగాహన కల్పించేలా ఈ ఆటను తయారు చేశా” అని సమీర్ చెప్పారు. అలాగే సమీర్ ఇంజనీరింగ్ విద్యార్థులకు ఉపయోగపడేలా టచ్‌లెస్ ఫ్రెషనర్‌ను, న్యూమాటిక్ ట్రైనింగ్ కిట్‌ను అభివృద్ధి చేశారు.

Narendra Modi @narendramodi ·
Congratulations to NSIL and @isro on the success of the 1st dedicated commercial launch of PSLV-C51/Amazonia-1 Mission. This ushers in a new era of Space reforms in the country. 18 co-passengers included four small satellites that showcase dynamism and innovation of our youth.

Rajnath Singh @rajnathsingh ·
On the anniversary of Balakot Air Strikes, I salute the exceptional courage and diligence of the Indian Air Force.

The success of Balakot strikes has shown India's strong will to act against terrorism. We are proud of our Armed Forces who keep India safe and secure. @IAF_MCC

Amit Shah @AmitShah ·
All social media platforms have to abide by Indian laws. The new rules, announced today, will further empower social media users by institutionalising redressal mechanism and ensuring resolution of their grievances. I applaud @narendramodi ji and @rsprasad ji. #ResponsibleFreedom

Nitin Gadkari @nitin_gadkari ·
On the occasion of #WorldCivilDefenceDay, let us raise awareness among citizens for prevention in the situations of accidents or disasters and attract public attention for prevention and self-protection measures.

Dr. Ramesh Pokhriyal Nishank @DrRPNishank
With over 1,000 exhibitors coming to the Fair to showcase their products from across the country, join in to explore the world of Indian Toys by visiting theindiatoyfair.in! Let's come together to make India #AatmaNirbhar! #TheIndiaToyFair #Vocal4LocalToys



Smriti Z Irani @smritiirani
11 Partner States
60 Clusters
100+ Speakers & Experts
1000+ Companies
30000+ Toy Manufacturing Units
21 lakh+ Registrations
Children, Teachers, Parents & other stakeholders

PM: Govt to move forward in defence sector with transparency

EXPRESS NEWS SERVICE
NEW DELHI, FEBRUARY 22

PUSHING FOR self-reliance in the defence sector, Prime Minister Narendra Modi on Monday said the government had taken steps to move forward in the sector with "transparency, predictability and ease of doing business".

The Prime Minister was delivering the keynote address at a 'Webinar on Budget Announcements 2021-22: Galvanising Efforts for Atmanirbhar Bharat'. The webinar was also addressed by Defence Minister Rajnath Singh, who said the government was actively promoting not only domestic manu-

PM Narendra Modi

ented defence industry. Singh also made some key announcements about defence procurement from the domestic industry.

"It has been the endeavour of the government to move forward in the defence sector with transparency, predictability and ease of doing business. There used to be hundreds of ordnance factories before independence. In both the World Wars, weapons on a large scale were exported from India.

has not been strengthened as much as it should have been after Independence," Modi said.

Ruling that the country is among the biggest defence importers in the world, he said "an India that has the capacity to reach Mars could have made modern weapons also, but it became an easy way to import weapons from abroad".

Modi said India has made a list of 101 important items related to defence, which can be manufactured indigenously with the help of industries. He said a timeline has been set so that the domestic industry can plan to meet these requirements.

Singh said another list of items that will not be imported will be notified in March 2021.

PM Modi makes strong pitch for privatisation, asset monetisation

Government has identified 100 assets whose sale could garner ₹2.5-lakh crore

PM Modi calls for 100-day drive to clean water bodies

Farmers should get more avenues to sell crops, says PM

PRESS TRUST OF INDIA
NEW DELHI, MARCH 1

Trust in country's health sector increased during pandemic: PM

Rhythma Kaul
letters@hindustantimes.com

NEW DELHI: Like several other sectors, India is now preparing to be aatmanirbhar, or self-reliant, in the health sector with focus on the public private partnership model to deal with health emergencies in a better way and improve access to health care for all, Prime Minister Narendra Modi said Tuesday.

The prestige of India's health sector and trust in it has increased manifold across the globe after it successfully overcame the "trial by fire" during the Covid-19 pandemic, he added, addressing a webinar on effective implementation of the Union Budget's provisions in the health sector.



Narendra Modi

between the government and the private sector.

"Covid-19 has taught us that we don't have to just fight this pandemic, but also have to be prepared to handle such epidemics in future too. We have to keep India ready for any eventuality, which is why it is equally important to strengthen the health sector," he said.

"From medical equipment to medicines, from ventilators to vaccines...from doctors to epidemiologists, we have to pay attention to all so that the country is better prepared for any health disaster in future," he added.

This is the inspiration behind the PM Aatmanirbhar Swasth Bharat Scheme, under which it has been decided that a modern ecosystem would be developed from research to testing and treatment in the country itself, Modi said.

The government has proposed a budget outlay of ₹223,846 crore for health and well-being in 2021-2022.

Narendra Modi

We have to be Aatmanirbhar in toy sector: Modi

NEW DELHI: Prime Minister Narendra Modi on Saturday exhorted toy manufacturers to use less plastic and more eco-friendly and recyclable material in a bid to increase the share of the domestic industry in the global market. Inaugurating the first India Toy Fair, the PM said, "We have to become Aatmanirbhar in the toy sector and also cater to the global market".

Committed to doubling farmers' income: Modi

TIMES NEWS NETWORK

A farmer checks mustard flowers at a farm near Amritsar

On 2nd anniv of PM-Kisan, K'taka, Maha & UP awarded for efficient implementation

Maldives to get $100 mn for defence: India

EXPRESS NEWS SERVICE @ New Delhi

INDIA on Monday offered a $100 million line of credit to Mauritius to procure defence assets while the two countries signed a comprehensive economic cooperation partnership agreement.

RNI No. :
DELTEL/2020/78829
March: 16-31, 2021

న్యూ ఇండియా సమాచార్

పక్ష పత్రిక

RNI Registered No DELTEL/2020/78829, Delhi Postal License No DL(S)-1/3546/2020-22, WPP NO U (S)-94/2020-22, posting at BPC, Meghdoot Bhawan, New Delhi - 110 001 on 13-17 advance Fortnightly (Publishing Date March 5, 2021, Pages - 44)

"వైకుంఠపాళి ఆట గురించి ప్రతి ఒక్క పిల్లానికి తెలుసు. కానీ మీకు తెలుసా ఇది కూడా ఒక సాంప్రదాయ భారతీయ ఆట అని. దీన్ని "మోక్ష పథం", లేదా "పరంపదం" అని కూడా పిలుస్తారు"

ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ

Editor:
Jaideep Bhatnagar,
Principal Director General,
PIB, New Delhi

Published & Printed by:
Satyendra Prakash,
Principal Director General,
BOC on behalf of Bureau of Outreach and Communication

Published from Bureau of Outreach and Communication,
2nd Floor, Soochna Bhawan, New Delhi - 110003

Printed at Infinity Advertising services Pvt. Ltd.
FBD-One Corporate Park, 10th Floor,
New Delhi-Faridabad border,
NH-1, Faridabad-121003 (Haryana)